b) if so, what is the expenditure involved

b) Estimate amount Stage. I — Rs. 545 Crores
Stage. II — Rs. 305 Crores

Expenditure incurred to end of Dec. 1983 on the revised Stage. I Works is — Rs. 9.68 Crores

Expenditure incurred on revised Stage. II Works. — Rs. Nil

c) the district-wise number of acres of land will come under irrigation under the Project and ;

| c) Name of the District | Ayacut in acres |
|---|---|
| Warangal | 5,68,000 |
| Nalgonda | 2,47,500 |
| Khammam | 74,500 |
| Adilabad | 1,45,000 |
| Nizamabad | 26,500 |
| Karimnagar | 5,50,000 |
| Total ayacut under the Prject. | 16,11,500 Acres |

d) by what time this Project is intended to be completed ?

d) The Works under item (a) above will be completed by 6/88. The balance works i e. Kakathitya canal from K. M. 284 to K. M. 349 for an ayacut of 4,90,000 acres and Saraswathi canal tail reach for an ayacut of 1,03,000 acres will be completed after Stage. II is cleared by Central Water Commission, during VIIth Plan.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

120-A

### NARASAMPET DRINKIOG WATER SCHEME

S. N. Q. No. 4321-C :- Sri M, Omkar : Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether the drinking water scheme at Narasampet town in warangal District has not been grounded as yet though it was sanctioned long back ;

(b) whether it is a fact that the size of the scheme is being reduced disregarding the fact the population of the town is growing at an abnormal speed ; and

(c) if so, the reasons therefor?

పంచాయితీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ కె. రామచంద్రరావు) :-

(ఎ) 1983 ఏప్రిల్ నెలలో ఆ పథకం మంజూరు అయింది. ఇప్పటి వరకు పని ఇంకా ప్రారంభం కాలేదు.

(బి) కాదండీ.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎమ్. ఓంకార్ :— నేను ఈ ప్రశ్నకు సంబంధించిన శాసన సభ్యుడిని. సి. ఐ. తో మాట్లాడినాను. కేంద్ర ప్రభుత్వం దీనికి ఏదో ఒక యార్డ్‌స్టిక్ ఇచ్చింది. సంవత్సరానికి ఎంత పాపులేషన్ ఎదగాలి ? వారు చెప్పిన పరిధిలోనే పెరగాలట. ఆ దృష్ట్యానే స్కీము సైజ్ వుండాలని కేంద్రప్రభుత్వం ప్రతిపాదన. ముఖ్యంగా నర్సంపేటలో వారి యార్డ్‌స్టిక్‌కు 10 రెట్లు జనాభా పెరుగుతున్నది. దానిని కనిపెట్టి స్థానికంగా వుండే ఇంజనీర్లు శాశ్వతంగా వుండడానికి వీలుగా ఒకపెద్ద స్కీమును తయారు చేసారు. దానికి కేంద్ర ప్రభుత్వం అడ్డువస్తున్నది. ఆ సైజ్ ఎక్కువ చేస్తున్నారు. అక్కడ అవసరాన్ని బట్టి క్రిందిస్థాయిలోని ఇంజనీర్లుచేసిన ప్రపోజలను మంజూరు చేస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు :— లేటెస్ట్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పాకాల లేన్ స్కీమ్ రివైజ్ చేసి శాంక్షన్ చేయడం జరిగింది. 2—4—1983 న రూ. 29-50 లక్షలతో క్రొత్త స్కీము మంజూరు చేయడం జరిగింది. టెక్నికల్‌గా ఎస్. ఇ. ని క్లారిఫికేషన్ అడగడం జరిగింది. అది రాగానే చూస్తారు.

శ్రీ ఎమ్. ఓంకార్ :- టెక్నికల్ పాయింట్ దగ్గరనే 10 సంవత్సరముల నుండి నానుతూ వుంది. దాని సైజ్ తగ్గించి ఓవర్‌హెడ్ ట్యాంక్ కడతారు. అది చాలదని యింకో ఓవర్ హెడ్ ట్యాంక్ వదిలారు. కంట్రాక్టర్లు బ్రతకడానికి అవసరాలను దృష్టిలో పెట్టుకుని, జనాభా విపరీతంగా పెరుగుతున్నది కాబట్టి పాకాల నీరు తీసుకొని సైజ్ తగ్గించకుండా చేస్తానని మంత్రిగారు హామీ ఇస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు :- అక్కడ సైజు దృష్టిలో పెట్టుకుని పాకాల స్కీమ్ మంజూరు చేసాము. అవసరాన్ని బట్టి సైజ్ తగ్గించకుండా చూస్తాము.

ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకొని పాకాల చెరువునుంచి తీసుకొనడానికి స్కీమును రివైజ్ చేసి శాంక్షన్ చేయడం జరిగింది. దానికి 2-4-83 న 29—50 లక్షలు ఈ కొత్త స్కీమును శాంక్షన్ చేయడం జరిగింది. ఎస్. ఇ. గారిని కొన్ని క్లారిఫికేషన్స్ అడగడం జరిగింది.

శ్రీ ఎం. ఓంకార్ :- దాదాపు 10 సంవత్సరాలుగా నానుతోంది. రాజకీయంగా వీరి విజ్‌డమ్‌ని ఉపయోగించి తీసుకొనవలసిన చర్య యిది. సైజ్ తగ్గించకుండా ఓవర్ హెడ్ ట్యాంక్ కట్టే ఏర్పాటు చేస్తారా ? లేక మరల, మరల కడతారా ? కంట్రాక్టర్స్ బ్రతకడం తప్ప యింకేమీ కాదు. పాకాల నుంచి తీసుకొనడంవల్ల నీరు ఎక్కువగానే వుంది. జనాభా పెరుగుతోంది. మరల, మరల కాకుండా ఒక్కసారే కడితే బాగుంటుంది. అందువల్ల సైజ్ తగ్గించకుండా కట్టే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. రామచంద్రరావు :- గౌరవ సభ్యుల సూచనను దృష్టిలో పెట్టుకొనే పాకాల నుంచి తీసుకొనడానికి ఈ స్కీమును శాంక్షన్ చేశాం. సైజ్ తగ్గకుండా వుండే దానికి ప్రయత్నం చేస్తాం.

## SHORT NOTICE QUESTION POSTPONED FROM 27-2-1984

50-A

### MURDER OF SMT. VIJAYALAXMI A NATIVE OF RAJAHMUNDRY By HER HUSBAND

S. N. Q. No. 4319-Y : Sarvasri M. Narayana Rao, K. Venkateswara Rao, P. Rajam (Narella) K. Nagarjuna Reddy : Will the Chief Minister be pleased to state :

a) whether it is a fact that Smt. Vijayalaxmi a native of Rajahmundry was murdered by her husband on 25-11-1983.

b) whether any complaint has been lodged by the father of the deceased in No. 1 Town Police Station, Rajahmundry : and

c) if so, the action taken thereon ?

శ్రీ ఎన్. టి. రామారావు

ఎ) లేదండి.

బి) 1-12-83 తేదీన శ్రీ ముమ్మిడివరపు సూర్యనారాయణ కుమారుడు వీర వెంకట సత్యసుబ్రహ్మణ్యం గుప్త అనే వ్యక్తి తన చెల్లెలు. మధుసూదనరావు భార్య అయిన శ్రీమతి వెత్సా విజయలక్ష్మి 25-11-1983 తేదీనుండి కనపడడంలేదని రాజమండ్రి వన్ టౌన్ పోలీసు స్టేషనులో ఒక ఫిర్యాదు ఇచ్చాడు.

సి) మహిళ కనిపించడం లేదనే సెక్షను క్రింద నెం. 253/83 నేరంగా ఒక కేసును రిజిష్టరుచేసి, సంబంధించిన వారందరికి కనిపించకుండాపోయిన వ్యక్తిని గురించిన సమాచారం వెంటనే తెలియజేయడం జరిగింది. ఎక్కడైనా గుర్తుతెలియని శవం కనబడితే ఆవిషయాన్ని రాజమండ్రి వన్ టౌన్ పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరుకు తెలియజేయవలసిందిగా కోరడమయింది. కనిపించకుండా పోయిన మహిళ విషయం ఆచూకీ తీయడానికి దర్యాప్తు కొనసాగించడం జరుగుతున్నది.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :- ఆడపడుచులకు రక్షణ కలుగచేస్తామని మన ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. విజయలక్ష్మి అనే ఆడకూతురు కన్పించడం లేదని రాజమండ్రి వన్ టౌన్ పోలీసు స్టేషనులో కంప్లెయింట్ యిచ్చారు. 25 వ తేది 11 గంటల ప్రాంతములో రోడ్ కమ్ రైలు బ్రిడ్జి దగ్గర ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకొన్నట్లు బాడీ దొరికినది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి ప్రతిభా

భారతిగారు అక్కడకు వెళ్ళినపుడు విజయలక్ష్మి తల్లి ఆమెకు ఒక అర్జీ పెట్టుకొన్నది. ముఖ్యమంత్రిగారు అక్కడకు వెళ్ళినపుడు వారికి కూడ అర్జీ యిచ్చారు. ఆమెను చంపారనేది వాస్తవం. పురుష పశుత్వానికి బలి అయిన ఆడపడుచు అని 12 వ తేది విశాలాంధ్రలో పడింది. పేపరులో పడినా, టెలిఫోన్ చేసినా గంటలో చర్య తీసు కొంటామని చెబుతున్నారు. ఈ సంఘటన గురించి పేపరులో పడించి. ముఖ్యమంత్రి గారికి అర్జీ యివ్వబడింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో పడింది. అనేక రిజిష్టర్డ్ లెటర్స్ వ్రాశారు. శవం కన్పించడంలేదు అనడం ఆశ్చర్యంగా వుంది. ఒక స్థానిక దినపత్రిక "మంచిరోజు" ఒక స్త్రీ కన్పించడం లేదు. పిల్లవాడు చనిపోయాడు అని మతి భ్రమించింది? అని ఎవరు యిచ్చారో తెలియకుండా ఒక వార్తను యిచ్చారు. ఇది అనుమానాలకు అవకాశం యిస్తున్నది. ఇది తప్పక హత్య అనే తెలుస్తున్నది? ఎవరి అదృశ్యహస్తం దీనిలో వున్నదో తెలియదు. ఇంత కాలము చర్య ఎందుకు తీసుకొనలేదు?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఆమె శవం కన్పించలేదు. అనేక విజ్ఞప్తులు అందినమీదట వెంటనే విచారణ చేయాలని చెప్పడం జరిగింది. అక్కడనుంచి వచ్చిన వివరాలు సభకు తెలియచేస్తాను. ఆమె శవం కన్పించడం లేదు. ఇంకా దర్యాప్తులో వుంది. ఈ విషయంలో విచారణ జరిపించి యదార్ధము తెలుసుకొంటాను.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :— దీనికి సంబంధించిన పేపర్లను ముఖ్యమంత్రిగారికి అందచేయవలసినదిగా నేను తమకు పంపిస్తున్నాను. పంపిరి

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :- ఈ పిల్ల అన్న రాజమండ్రిలో నా దగ్గరకు వచ్చారు. వెంటనే చర్య తీసుకోవాలని సర్కిల్ ఇనస్పెక్టరును, ఎసిపి ని కోరడం జరిగింది. వారు చెప్పినట్లు మంచిరోజు సంపాదకులు గోదావరి గట్టుమీద వెడుతున్నపుడు ఎవరో ఒక ఆడకూతురు దూరముగా నదిలోకి దూకినట్లు పోలీసువారికి తెలియచేయగా పోలీసువారు అక్కడకు వెళ్ళడం జరిగింది. శవం ఆచూకి తెలియలేదని చెప్పడం జరిగింది. మంత్రిణి శ్రీమతి ప్రతిభాభారతిగారికి, ముఖ్యమంత్రిగారికి రిప్రజెంట్ చేసుకొన్న మీద విచారణ చేయిస్తున్నారు. ఆమె భర్తను ఇంటరాగేట్ చేస్తున్నారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : గౌరవ సభ్యులు మంత్రిగారి తరపున సమాధానం చెబుతున్నారా ? సంచలనాన్ని సృష్టించిన ఈ సంఘటన చాల విపరంగా పేపర్సులో వచ్చిన తరువాత, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టులు వచ్చినతరువాత ఆరోపించబడిన మధు సూదనరావును ఏమైనా ఇంటరాగేట్ చేశారా ?

శ్రీ ఎన్. టి. రామారావు : దీని విషయంలో విచారణ జరిపించడం జరుగు తుంది. ఆయనను ఇంటరాగేట్ చేశారు. విచారణ పూర్తికాలేదు. గౌరవ సభ్యులు చెప్పినదానిమీద ప్రత్యేకముగా క్రైమ్స్ బ్రాంచికి పంపి విచారణ చేయిస్తాను.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### RAPE OF A GIRL IN MADHAVARAM VILLAGE. KHAMMAM DISTRICT

101—

139 Q— Sarvasri B. Bhupati Rao, G. Mallesh, V. Abbaiah and Gangineni Venkateswara Rao : Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that a girl aged about 15 years named P. Bhadramma has been raped by Shaik Dastagiri in Madhavaram village of Yellandu taluk in Khammam district.

(b) whether the District Collector has received any representation on 22nd of January, 1983 by the parents of Bhadramma ; and

(c) if so, the action taken in this regard?

A—(a) Yes, Sir,

(b) Yes, Sir.

[c] The accused was arrested on 22nd January, 1983 and remanded to judicial custody and a case was booked under section 376 IPC and 324 IPC Cr. No. 3/83 at Karepally Police Station. The case was charge sheeted on 5th May, 1983 and it is pending trial. The Collector. Khammam has sanctioned Rs. 500 for the treatment of the girl who was hospitalised for examination and treatment as her parents are poor and unable to give medical treatment to their daughter. The Collector, Khammam has also instructed Tahsildar, Yellandu to allot Government land to victim Smt. P, Bhadramma as she is a land less poor lady.

### RAPE OF A WOMAN AT NALGONDA

102—

432 Q—Sarvasri M. Kasiram and S. Santhosh Reddy : Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that on the 5th of February, 1983 young married woman who came out of the Campus of the local college at Nalgonda was follcwed and raped by two miscreants ; and

[b] if so, the action taken by the Government ?

A—[a] Yes, Sir. Smt. Ramulamma was raped by Mohd. Zahiruddin and Mohd. Ali on 3rd February, 1983 and not on 5th February, 1983.

[b] On the oral complaint of Smt. Ramulamma, a case in Cr. No. 16/83 u/s 366, 376 r/w 34 IPC has been registered and investigated into, The two accused Mohd. Zahiruddin and Mohd. Ali were arrested on 14th February. 1983 The case was charge-sheeted on 19th March, 1983 in P. R. C. No. 15/83 in Judicial First Class Magistrate Court, Nalgonda and the case is pending trial.

## MEASURES TO STOP THE COMMUNAL RIOTS IN THE STATE

103—

2580—E Q—Sarvasri Sultan salahuddin Owaisi, Mohd. Amanullah Khan, Syed Baqar Agha and Abu Sayeed : Will the Chief Minister be pleased to state :

[a] the number of persons belonging to minority community who were killed and injured in communal riots at Mangalhat. Hydera bad in the last week of May, 1983 :

[b] whether such of the persons who involved in the said killing and injury, the innocentpersons had been arrested and prosecuted;

[c] the action taken by Government against the concerned Police Officers whose negligene caused heinous offences ; and

[d] the precautionary measures taken by the Government to stop the communal riots in future in the State ?

A—[a] Eight persons were killed and 34 persons sustained injuries.

[b] No, Sir, Persons responsible for killing and causing injuries are only prosecuted.

[c] Rumours by communal fanatics were responsible for the communal riots that took place in May, 1983 and there was no negligence on the part of any Police Officer.

[d] Communal fanatics have been identified and they are being prosecuted in specific cases and they are being taken into preventive custoday whenever trouble is anticipated. Peace Councils are formed to promote better understanding among different communities. Pickets are posted in communally sensitive areas at the time of festivals. Marriage and religious processions are provided adequate Police bandobust to ensure that communal riots do not recur. Effective Police patrolling is arranged for the festivals of all religions.

## ERECTING A 132 KV SUB-STATION AT KANIGIRI

104--

1519 Q—Sri M. Kasi Reddy : Will the Minister for Finance and Power be pleased to state :

[a] whether it is a fact that due to low voltage the motors of the people of Kanigiri are getting burnt and they are put to hardship; and

[b] if so, whether there is any proposal to erect a 132 KV sub. station at Kanigiri and when?

A—[a] No, Sir. There are no specific cases of burning of motors in Kanigiri area due to low voltage.

(b) Does not arise.

## COMPLFTION OF THE BRIDGE ON SARADA RIVER AND THE BYE-PASS ROAD AT ANKAPALLI

105—

2640 Q— Sarvasri S. Santhosh Reddy, M. Jagannadham, M. Ramachandra Reddy and K. Nagarjuna Reddy ; Will the Minister for Works be Pleased to state :

(a) whether it is a fact that the Central Government has sanctioned an amount of Rupees twenty lakhs in1978for the construction of a byepass road at Anakapalli and for the construction of a bridge on Sarada river ;

(b) whether the Government are aware of the inconvenience being caused to the local people on account of the heavy traffic for want of a byepass road ; and

[c] if so, whether the Government propose to complete the bridge on Sarada river before the on set of the rainy season and also to complete the bye-pass road?

A—[a] The Government of India has sanctioned an amount of Rs. 31,602 lakhs in 10/78 for the estimate for L. A, for construction of bye-pass on National Highway-5 at Anakapalli town and Rs. 41.150 lakhs in 9/80 for the work of formation of bye-pass road and Rs. 39,128 lakhs for Sarada bridge in 2/81.

[b] Yes, Sir.

[c] The work is expected to be completed by 6/85.

## DELAY IN COMMENCING THE ROAD WORK IN PRAKASAM AND NELLORE

106—

2587.I Q.—Sri M. Kasi Reddy. Will the Minister for Works be pleased to state :

(a) whether it is a fact, a road was sanctioned from Konapalli to Seetharampuram in Prakasam and Nellore ;

(b) the reasons for the delay in commencing the work ; and

(c) the reasons for postponing the tenders ?

106—

.I A.—(a) Yes, Sir,

The work "Formation of a road from Seetharampuram to Konapalli from KM. 0/0 to 48/0 including construction of culverts in Prakasam district was sanctioned by the Government of India under Central Road Fund (Allocation) for Rs. 50.00 lakhs.

(b) The administrative sanction was accorded in G.O. Ms. No. 210, dated 26th June 1981 for Rs. 50.00 lakhs. As thc length of the reach is considerable it contains Ghat portion, considerable time has been taken for doing the investigation and preparation of detailed estimates.

The estimate was technically sanctioned in 2/83 and tenders were received in 2/83. As the tender premium is 24.66% excess, the tenders were cancelled and the work was split into 4 reaches to attract better competition and speedy execution. The tenders for the 4 reaches are received and for one reach the tenders are accepted and for remaining three reaches, contractors are invited for negotiations.

(c) During the Ist call, two tenders were received with a tenders were received with a tender premium of 24.66% excess. So the work is proposed to be split into 4 reaches to attract better competition. Accordingly the work was split into 4 reaches and tenders were invited and tenders were also received. For the Ist reach tenders are finalised and agreement is being concluded. For the remaining three reaches the contractors have been invited for negotiations.

## ERECTING LOCK GATES IN CHALLAPALLI AND GOPAYALANKA

107—

2196 Q.—Sarvasri A. J. V B. Maheswara Rao, Ch. Joga Rao and M. Malakondaiah : Will the Minister for Works be pleased to state ;

(a) whether it is a fact that Rs. 9 lakhs and Rs. 22 lakhs were sanctioned respectively for the construction of tidal locks in Challapalli and Gopayalanka in Amalapuram taluck, East Godavari district and that the work also has been completed by the contractor two years back without providing gates for the locks :

(b) when the gates will be provided ; and

(c) the reason for not providing them so far ?

A.—(a) Yes, Sir. The construction of tidal lock at Challapalli on Amalapuram canal and Gopayalanka lock on Bendamurulanka canal were completed at cost of Rs. 9.05 lakas and Rs. 21.85 lakhs respectively. The civil works were completed in 6/82 and 12/81 respectively.

(b) and (c) There was some delay in manufacturing the gates in P. W. D. Workshops, Dowlaiswaram. However the lock gates have been erected in 5/83,

## DELAY IN CONSTRUCTING THE BRIDGE ON THE NALLAMADA DRAIN

108—

420-B Q.—Sarvasi Dhoolipalla Veeraiah Chowdary and C. Vijaya Ramaraju : Will the Minister for Works be pleased to state ;

(a) whether it is a fact that the single lane bridge on the Nallamadadrain near Garlapadu village collapsed in 1969 due to floods ;

(b) the reasons for the delay in constructingt his bridge, which is the communication facility to several villages of Kakumanu firka ;

(c) whether the construction of the bridge will be taken up atleast now, in view of the provision made in the Drainage Act to reconstruct a bridge without any contribution ;

(d) whether it is fact that estimates for the construction of this bridge were prepared during the regime of the previous Government and are pending with the Chief Engineer (Design) for a long time ; and

(e) if so, the reasons for so much delay ?

A.—[a] Yes, Sir.

[b] The Krishna & Godavari Delta Drainage Board in its 40th Meeting held on 14th April, 1980 at Chirala approved the proposal

to construct a new bridge on Nallamada Drain near Garlapadu village Guntur district under Category I, subject to the certification of the Chief Engineer [Drainage) whether the bridge would come under Category-I. The site survey and the field data are obtained and the Superintending Engineer, [Irrigation Circe] Guntur has been requested to finalise the designs for the bridge. The construction of this bridge could not be taken up for want of adequate funds.

[c] Due to meagre allotment of funds during 1983-84 for drainge works, it is not possible to take up this work during 1983-84. If additional funds under drainage are available it will be considered to take up this work this year. However, the work will be taken up during next year, subject to availability of funds.

[d] No, Sir.

[e] Does not arise.

## ESTABLISHING REGIONAL WORKSHOP [IRRIGATION WING] AT WARANGAL

109—

2598-H Q.—Sarvasri M. Jagannadham, G. Narasimlu Naidu, D. Sripada Rao, K. Narasimha Reddy, K. R. Krishnaswamy and K. Lakshma Reddy ; Will the Minister for Works be pleased to state:

(a) whether it is a fact that the Government have decided to establish "Regional Workshops (Irrigation Wing) in the three areas and established them in (1) Visakha and (2) Cuddapah only : and

(b) if so, the reason for not establishing the 3rd Workshop which was proposed to be established at Warangal in Telangana Area?

-H A.—(a) and (b) ; Yes, Sir. The existing Gates Erection Division, Rajahmundry, Penstock & Fabrication Division, Cuddapah and Central Mechanical Unit, Hyderabad were converted into Regional Workshops & Machinery Divisions and established at Visakhapatnam, Cuddapah and Hyderabad respectively to cater to the neede of Coastal Andhra, Rayalaseema and Telangana areas. There is no proposal before the Government to establish a Regional Work shop and Machinery Division at Waranagl.

## REPAIRS TO THE NATIONAL HIGHWAYS IN THE SURROUNDING AREAS OF VIJAYAWADA

110—

2585-I Q.—Sarvari M. Ratnc Bose, D. Rajasekhar, K. Kalavenkata Rao, B. S. Jai Raju and M. Purnananda : Will the Minister for Works be pleased to state ;

(a) whether itis a fact that theNationalHighways in theKrishna district particularly in the surrounding areas of Vijayawada are in a very bad condition ;

(b) if so, the reasons therefor ; and

. . . . (c) the steps proposed to be taken to repair the 'said roads in the neighbouring areas of Vijayawada ?

A—(a) (b) & (c) : National Highway bits viz., Hyderabad—Vijayawada road and Vijayawada— Visakhapatnam road pass through Krishna district. These roads are generally fair. Damages occurred to these roads during recent rains in 8/83 are being attended to Extensive repairs could not be taken up due to paucity of funds. The condition of another bit of Natio· al Highway from Vijayawada to Guntur, is not satisfactory. It deve oped pot holes due to heavy traffic and rains. An estimate for strengthening the road between Mangalagiri and Vijayawada has been sanctioned for Rs. 88,64,200 by the Government of India and tenders are called for. Another estimate for strengthening the road between Mangalagiri and Guntur for Rs. 67,43,900 has been sent to the Government of India for sanction. As soon as this amount is sanction, this work also will be taken up for execution.

## CONSTRUCTING A RESERVOIR AT A. MALLAVARAM VILLAGE, E. G. DIST.

111—

1945 Q—Sri M. Padmanabham : Will the Minister for Works be pleased to state :

(a) whether the Government have decided to construct a reservoir for the water flowing wastefully from A. Mallavaram village, Pratipadu taluk, East Godavari district which has been estimated at a cost of 15 lakhs rupees and to include the same in drought works ; and

(b) if so, when the said work will be completed ?

A—(a) Proposals from the Chief Enginer (Minor Irrigation) are awaited.

(b) Does not arise,

## SUB-STANDARD WORKS AT POCHAMPAD PROJECT

112—

2530 Q—Sri M. Omkar, Smt. Mallu Swaraiyam and Sri N. Raghava Reddy : Will the Minister for Works, be pleased to state:

(a) whether it is a fact that one Executive Engineer, Sri Md. Akbar Khureshi at Pochampad Project complained to the Superintending Engineer, Pochampad through his letter No. T. S./54/1330, dated 30th June, 1982 that the construction of Lakshmi Canal is s '-standard and no quality to control rules are being followed and similarly in another letter dated 31st May, 1982 he pointed out many irregularities prejudical to the interests and safety of the constructions being done by the Contractors and the supervising staff ;

(b) if so, the action taken thereon ; and

(c) the number of such complaints still pending regarding the substandard works and misappropriation?

A—(a) Yes sir, the Executive Engineer made certain complaints.

(b) The defects pointed out were rectified by the Construction staff in consultaion with the designs organisation where design aspects are involved. The Superintending Engineers in-charge of construction and Quality Control and the Director of Andhra Pradesh Engineering Research Laboratory who inspected the works did not make any adverse remarks about the quality of work. However, as a measure of abundant caution Chief Engineer, Sriramasagar Project being requested to make a personal inspection of the works and to report to Government.

[c] Certain complaints regarding misappropriation have be brought to the notice of the Government and enquiry is bein ordered.

## PAYMENT OF COMPENSATION TO SMALL FARMERS AT KOVVALI VILLAGE, W. G. DIST.

113—

1723 Q—Sarvasri D. L. Ravindra Reddy. Y. S. Rajasekhar Reddy and K. Nagarjuna Reddy : Will the Minister for Works b pleased to state :

[a] whether it is a fact that the wet land belonging to thirty small farmers at Kovvali village, Bheemadolu taluk, West Godavar district was acquired in connection with the widening of the Mondicodu drain ;

[b] whether the Government are aware of the fact that compensation has not been Paid so far to the above small farmers Since the year 1957 ; and

[c] if so, the action taken by the Government ?

A—[a] Yes, Sir.

(b) The land acquired for improvement of the Drain was taken over during the years 1975-77. Hence the question of payment of compensation from 1957 does not arise. Compensation in respect of 0.92 acre of land in Kovvali village acquired for improvements to Mondicodu Drain from KM 0/0 to KM 4.83 was paid in the year 1977 itself. Compensation for the extent of 48.17 acres is yet to be paid for the land occupied for the improvements of the drains from KM 4.8 to KM 10.70.

(c) The lands under acquisition for improvements to Mondicodu Drain were inspected by the Joint Collector, Eluru on 27th January, 1983 and orders approving the land value were issued. The Revenue Divisional Officer, Eluru was also instructed for passing awards after obtaining required funds from the Executive Engineer, Drainge Division, Bhimavaram who is incharge of the work.

## DISCHARGE OF WATER INTO RIGHT CANAL OF NAGARJUNASAGAR PROJECT

114—

2752 Q.—Sri V. V. Narayana Reddy : Will the Minister for Works be pleased to state :

[a] the year-wise discharge of water into Right Canal of Nagarjunasagar Project since 1967 to 1982 ;

[b] what is the allocation fixed by the award of Justice Bachawat for Right Canal ;

[c] whether there is any eondition imposed by the World Bank for discharge of water to Bank area in Right Canal :

[d] if so, has it been implemented by the Government ; and

[e] if not, the reasons for nonimplementation ?

A.—(a) :

| Year | Water released in TMC. |
|---|---|
| 1967 | 50.05 |
| 1968 | 98.33 |
| 1969 | 114.09 |
| 1970 | 138.59 |
| 1971 | 144.34 |
| 1972 | 123.81 |
| 1973 | 133.68 |
| 1974 | 164.95 |

| | |
|---|---|
| 1975 | 178.29 |
| 1976 | 150.75 |
| 1977 | 178,46 |
| 1978 | 201.86 |
| 1979 | 176.07 |
| 1980 | 201.64 |
| 1981 | 201.09 |
| 1982 | 197.68. |

[b] 132 Tm. Cft

(c) A commitment was made to the World Bank that 32% of the water will be made available to Bank area for Blocks 15 to 22 at Mile 85/3 of N. S. Right Canals.

[d] and [e] As the full ayacut has yet to be developed in the Bank area, this commitment would be fulfilled with reference to the Bank area after the ayacut is developed fully. Till that time water will be discharged to the Bank area so far developed in sufficient quantities.

## SUPPLY OF WATER TO SUBHRAVEEDU AREA THROUGH POCHAMPAD PROJECT

115—

1834 Q.—Sri B. Bhupathi Rao ; Will the Minister for Works be pleased to state :

[a] whether there are any schemes to supply water to the ryots of the villages of Subhraveedu area of Khammam district through the Pochampad Project : and

[b] if so, what are they and when the water will be supplied to the said area ?

A.—[a] Yes, Sir.

[b] The proposal is to supply water by the extension of Kakatiya canal beyond Akkeru river under Stage-II of the Sriramasagar Project and through the Thallanapadu Branch canal taking off at KM. 305.51 of Kakatiya Canal.

## ALLOY COINS IN EXCAVATION OF FIELDS AT PALAYANGADDA VILLAGE, RAYACHOTI TQ.

116—

1031 Q.—Smt. K. Prabhavathamma : Will the Minister for Revenue be pleased to state :

[a] whether it is a fact that 48 silver coins were found in Palayangadda village of Rayachoti taluk during March, 1983 while excavating earth in fileds ; and

[b[ if so, will the Government take up further excavation to study the same ?

A.—[a] No silver coins were found. However 48 " Alloy" coins were found.

[b] The Collector, Cuddapah has taken up the matter with the Director of Archaeology and Museums regarding the need for further excavation.

## PAYMENT OF COMPENSATION TO HOUSES ETC., DESTROYED IN FIRE ACCIDENTS

117—

2238 Q.—Sarvasri K. Nagarjuna Reddy, M. Narayana Rao and D. L. Ravindra Reddy; Will the Minister for Revenue be pleased to state :

[a] the amount being paid by the Government towards compenasation to the houses burnt down in the fire accident :

[b] the year in which the method of paying the compensation has been decided ;

[c] whether there is any proposal to increase the compensation;

[d] whether compensation is paid when cattle sheds, hay stack and paddy heaps caught fire ; and

[e[ if not, whether the Government will consider this ?

A.—[a] An amount of Rs. 150 is benig paid towards exgratia to the houses burnt down in fire accidents.

[b] The rate of Rs. 150 is in force since 1977.

[c] Yes, Sir.

[d] No, Sir.

[e] No such proposal is under consideration of the Government.

## DISTRIBUTION OF EXCESS LAND IN AINAVOLU VILLAGE

118—

418-A Q.—Sarvasri P. Jagan Naik and Macherla Jagannadham : Will the Minister for Revenue be pleased to state :

(a) the extent of excess land taken over by the Government from the landlords of Ainavolu village, Wardhannapet taluk, Warangal district : and

(b) whether the excess land has been distributed to the poor ; and if so, the particulars thereof ?

A.—(a) Possession of an extent 68.12 acres of surplus land was taken over from the landlords.

(b) An extent of 67.12 acres was distributed among 46 persons of Scheduled Castes, 32 person of Backward Classes and 2 other persons. The remaining one acre left over is reported to be unfit for cultivation.

## STRENGTHENING OF TRANSPORT DEPARTMENT

119—

3388 Q.—Sri R. Saayanarayana : Will the Minister for Transport be pleased to state :

whether there are proposals to increase staff sufficiently. to bring into force the Andhra Pradesh Motor Act in toto, properly ?

A —Yes, Sir. The proposal for strengthening Transport De-1 partment was considered orders were issued sanctioning the following additional staff :—

| | |
|---|---|
| Regional Transport Officer | 1 |
| Motor Vehicle Inspectors | 6 |
| Asst. Motor Vchcile Inspectors | 87 |
| Police Constables | 35 |

## MORE R. T. C. BUSES FOR CHITTOOR DISTRICT

120—

789 Q—Sri G. Mudhu Krishnama Naidu : Will the Minister for Transport be pleased to state :

[a] whether it is a fact that the private buses in Chittoor district are overloaded particularly in Tirupathi-Arkonam, Tirupathi-Kanchi. Chittoor-Tiruttani, Kalahasti-Kanchi and Chittoor-Vellore bus routes.

[b] whether it is also a fact that passengers are facing great difficulty to catch the buses in the said routes and to travel standing for miles together :

[c] if so, the steps taken by the Government ; and

[d[ whether there is any proposal to introduce more R. T. C. buses in that routes ?

A.—[a] Sir, it is a fact that the private buses on the routes referred to are over-loaded occasionally and action was taken by the Department against such over-loads under Section 60 of the Motor Vehicles Act.

[b], [c] and [d] No particular difficulty has been reported as additional services are introduced in 1982. In the route Chittoor to Tirupathi the services of Andhra Pradesh State Road Transport Corporation are adequate. Regarding the routes Tirupathi to Arkonam, Chittoor-Vellore, Tirupathi-Kanchi and Kalahasti-Kanchipuram, Road Transport Corporation published the schemes under Section 68-C of the Motor Vehicles Act and temporary permits were also given on Tirupathi-Kanchi and Kalahasti-Kanchi routes. But Road Transport Corporation could not introduce buses due to Writ Petitions of private operators, and stay from the High Court of Madras.

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, జగిత్యాల మర్డర్ విషయం 329 క్రింద నోటీసు యిచ్చాను. ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత రిప్లయి యిప్పిస్తామన్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు :- ఈరోజున పోస్ట్‌చేయలేదు కాబట్టి తీసుకురాలేదు రిప్లయి. అధ్యక్షులవారు పోస్ట్ చేసిన తేదీన సమాధానం చెబుతాను.

## MATTERS UNDERS RULE 329 :

re : Murder of the resident of Sanathnagar, Hyderabad.

శ్రీ ఎ. నరేంద్ర :- 24వ తేదీన ఫస్ట్ నోటీసు నేను యిచ్చాను. ముందు నా పేరు రాకుండా ఎట్లా మిస్ అయింది ?

మిస్టర్ స్పీకర్ :- మీకంటె ముందు యిచ్చినవారిపేర్లు ముందు వస్తాయి. మీ పేరు కూడ వుంది కదా.

శ్రీ ఎం. నరేంద్ర :- నోటీసు నేను మొదట యిచ్చాను. ఈ పోస్టింగ్‌లో జరిగిన పొరపాటు యికముందైనా జరగకుండా చూడాలని కోరుతున్నాను.

SRI M. VENKAIAH NAIDU : The order of priority is only according to time. Now the hon'ble Member says that he has given

notice on 24th itself and the other Member gave on 25th and the Member who has given netice on 24th is put in the last. You kindly verify.

MR. SPEAKER : I will verify.

కుమారి కె. ప్రసూన (సనత్‌నగర్):- అధ్యక్షా, సనత్‌నగర్‌లో మా ప్రక్కగా వుండే ఇద్దరు బాలురను కిడ్‌నాప్‌చేసి, చంపివేసి మూడు రోజుల తరువాత వారిశవాలను పోలీసులు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఏరోజు పోట్లాట జరిగిందో, ఏ రోజు కిడ్‌నాప్ చేయబడ్డారో అదే రోజు ఆ పిల్లల తల్లిదండ్రులు, సనత్‌నగర్ పోలీసు స్టేషన్‌కు వెళ్ళి పిర్యాదు చేశారు. వారు చదువుకోని వారు అయినందున, విజ్ఞానవంతులు కానందున వ్రాత పూర్వకంగా ఇవ్వలేక ఓరల్‌గా పోలీసు వారికి తెల్పి తరువాత నా దగ్గరకు వచ్చారు. నేను వెంటనే పోలీసుస్టేషనుకు ఫోను చేస్తే వారు మాకు వ్రాత పూర్వకంగా ఫిర్యాదు చేయలేదని సమాధానం ఇచ్చారు. వీరిద్దరిని తీసుకువెడుతుండగా చూసిన వ్యక్తి ఫలానావారు తీసుకువెళ్ళారని చెప్పినప్పుడు, ఆ విధంగా ఫిర్యాదు చేసినప్పుడు ఏ పోలీసు అధికారి చర్య తీసుకోకుండా ఆ ఫిర్యాదును ఆషామాషీగా తీసుకోవడం జరిగింది. నాంపల్లి పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేస్తే ఇది మా పరిధిలోకి రాదు, అబిడ్స్ వెళ్ళండి అన్నారు. అక్కడికి వెడితే ఇది మా పరిధిలోకి రారు అని వారు అన్నారు. ఇలాంటి అమానుష కృత్యం జరిగిందని పోలీసు స్టేషనులో చెప్పినప్పుడు వైర్‌లెస్ ద్వారా దీనిని ఇతరపోలీసు స్టేషనులకు తెలిపి ఎందుకు సత్వరచర్య తీసుకోలేదు ? నా ఇంటి దగ్గరేవుండే జబ్బార్ అనే అతను ఆడపిల్లలను ఏడిపిస్తూ, వాళ్ళ మీదకు మోటార్ సైకిలు నడిపిస్తుంటే ఎందుకు ఇలా చేస్తావు అని అడిగినందుకు ఇలా ఘోరంగా చంపివేస్తే అతనిని ఇంత వరకూ ఎందుకు అరెస్ట్ చేయలేదు ? పదిహేను నిమిషాల్లోగా తల్లి దండ్రులు పిర్యాదు చేస్తే ఆ పోలీసు స్టేషన్‌లోని వారు ఏమీ చర్యలు తీసుకోకపోతే వారిని ఎందుకు సస్పెండ్ చేయలేదు ? సనత్‌నగర్ రెవెన్యూ డివిజన్, ఎడ్మినిస్ట్రేషన్ సిటి క్రింద వచ్చి పోలీసు స్టేషన్ మాత్రం రంగారెడ్డి జిల్లా పరిధి క్రింద వుంచడంవల్ల చాలా ఇబ్బందికలుగుతున్నది. సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతం కనుక దానిని కూడా సిటి ఏరియా క్రింద ట్రీట్ చేసి ఈ హత్యకు కారకులైన వారిని తక్షణమే అరెస్టుచేసి ఈ ఈ కేసులో నిర్లక్ష్యవైఖరి చూపిన పోలీసు అధికారులపై కూడా చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. డి. కృష్ణ :- అధ్యక్షా, సనత్‌నగర్‌లో జబ్బార్ అనే వ్యక్తి నార్టన్ మోటర్‌సైకిలు మీద వెడుతూ అమ్మాయిలు వేడుతున్నప్పుడు వారికిఅడ్డంగా నడుపుతూ గందరగోళం చేస్తూవుండేవాడు. మొన్న 18వ తేది కబీర్‌దాస్ అనే అతను జబ్బార్‌ను

అడ్డగించి నువ్వు ఇలాంటి పనులు చేయకూడదు అని మందలిస్తే జబ్బార్ కబీర్‌దాస్‌ను అనరాని మాటలు అని, తిట్టరాని తిట్లు తిట్టి నేను బార్‌ఖాన్‌లో వుండేవాడ్ని, నా సంగతి నీకు తెలియదా అంటూ జబ్బార్ ఎదురు తిరిగాడు........

కుమారి కె. ప్రసూన :- అధ్యక్షా, ఇది సున్నితమైన సమస్య కనుక ప్రాంతాలనూ, మతాలనూ ప్రస్థావించకుండా వుంటే బాగుంటుంది.

శ్రీ ఎ. జి. కృష్ణ :- నేను మత విషయాల జోలికి పోవడం లేదు. 21వ తేది సత్యనారాయణ అనే పదవ తరగతి చదివే పిల్లవాడు స్కూలుకు వెడుతుంటే కబీర్ దాస్ అతన్ని పిలిచ్చి ? మార్నింగ్ షోకి వెడదాం అని తీసుకువేళ్ళాడు. వారిద్దరు మార్నింగ్ షో నుండి తిరిగివస్తుంటే నాంపల్లి దగ్గర వున్న డన్‌లప్ కంపెనీ వద్ద ఆటోలో బలవంతంగా తీసుకువెడుతుంటే అలెగ్జాండర్ అనే వ్యక్తి చూసి వారి తల్లి దండ్రులకు చెప్పారు. కబీర్‌దాస్ హరిజన కులానికి చెందినవాడు. అతనికి చిన్న తనంలోనే తల్లి దండ్రులు చనిపోయారు. అతని బావ బజ్వేల్‌సింగ్ గాంధి హాస్పిటల్‌లో పని చేస్తున్నాడు. అతనికి ఈ విషయం తెలిస్తే అతను నాంపల్లి పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ చేస్తే వారు తీసుకోలేదు. యాబిడ్స్‌లో తీసుకోలేదు. సత్యనారాయణ తండ్రి ఎక్స్. ఎమ్. ఎల్. ఎ. రామదాసుగారి వద్దకు వెళ్ళి చెప్పుకుంటే రామదాసుగారు వచ్చి కంప్లయింట్ ఇస్తే యాబిడ్స్ పోలీసుస్టేషనులో కేసు రిజిష్టరు చేసుకోవడం జరిగింది. కౌన్సిల్‌లో ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు ఇస్తూ ఎస్. ఐ.ను సస్పెండ్ చేసినట్లు చెప్పారు. అక్కడ ఆ రోజు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బాబర్‌మిర్జా కూడా వున్నారు. ఆయన మీద కూడా చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

ఇకపో తేవారు బీదవారు అని వినడం జరిగింది. నేను వెళ్ళి వారి యిల్లు వీరి యిల్లు చూశాను. నాకు తెలిసినంతవరకు బ్యాక్‌గ్రౌండు ఏమంటే, వారు మామూలు వ్యక్తులు గాబట్టి ఎవరు పట్టించుకోరు అని పోలీసులు బాధ్యత తీసుకోకుండా ప్రవర్తించారు. 21 నాడు మర్డరు చేసిన తరువాత 22 నాడు పోలీసులకు శవాలు దొరికాయి. 22 నాడు పోస్ట్‌మార్టం చేసిన తరువాత యీ శవాలను తీసుకువెళ్ళి అంబర్‌పేట పి. పి. ఎల్. గ్రౌండ్సులో పెట్టడం జరిగింది. పోలీసుల వుద్దేశము ఏమనేది ఆలోచిస్తే ఎవరు పట్టించుకోక పోతే తీసుకువెళ్ళి దహనం చేయవచ్చని బినామి శవాల క్రింద. కాని కబీర్‌దాసు బావ గాంధి ఆసుపత్రిలో పని చేస్తున్నాడు, ఆయన ఎక్కువగా తిరగడముతో, ఉస్మానియా ఆసుపత్రిలో లీక్ అయిన తరువాత పోలీసు స్టేషనుకు వెళ్ళి ఎక్కువ ఫోర్స్ చేయడం, దానితోపాటు సత్యనారాయణ తండ్రి కూడ వుండడంతో సనత్‌నగర్ పోలీసులు తీసుకువెళ్ళి గుడ్డలు చూపించడం జరిగింది. సత్యనారాయణ ఖాకీ ప్యాయింట్లు, ఖాకీ షర్టు వేసుకున్నట్లు ఆయన తండ్రి గుర్తుపట్టాడు, కబీర్‌దాసు

బావ కూడ మా పిల్లవాడివి గుడ్డలు, ఆయన సెట్విన్‌లో డ్రైవరుగా పని చేసేవాడని చెప్పాడు. 24వ తేదీ ఉదయం 4 గంటలకు ఆ శవాలను యివ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. అలగ్జాండరు అనే విద్యార్థి స్టేటుమెంట్ యిచ్చాడని తెలిసిన తరువాత మజీద్ హిమాం అతని యింటికి వెళ్ళి అతని తల్లిదండ్రులను అతనిని దబాయించడం జరుగుతున్నది. కోర్టులో సాక్ష్యం యిస్తే మిమ్ములను మీ పిల్లవాడిని బ్రతుకనివ్వం అనే దబావ్ జరుగుతున్నది. జం జం టెంట్ హౌస్‌వద్ద పోలీసు బంధోబస్తు పెట్టారు, యీ పిల్లవాడిని ఎంతో హరాస్ చేస్తున్నారు, సెక్యూరిటీ లేదు, అందుకని అతనికి ఆరు ఏడు నెలలు సెక్యూరిటీ యివ్వాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ సంఘటనకు గురైన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని మనవి చేస్తున్నాను. సత్యనారాయణ, పద్మశాలి కులానికి చెందినవారు, చాలా బీదవారు. పోతే ఒక విషయం, డి. ఐ. జి, మిగతా పెద్ద పెద్ద ఆఫీసర్సును, చిన్న పని చేసినప్పటికీ బ్రహ్మాండంగా పని చేశారని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరుగుతుంది. ఇంత దారుణంగా హత్యజరిగి తలకాయ, మొండెం వేరుచేయబడిన పరిస్థితులలో యింతవరకు హంతకులను పట్టుకోలేదంటే ఆలోచించండి, తలకాయ తీసిన తరువాత తాడుకట్టి యిక్కడి నుండి మన అసెంబ్లీ గేటువరకు లాక్కుపోయినట్లుగా వుంది, ఆ గ్రామములో చూస్తే ఎవరికైనా తెలుస్తుంది. నేను అక్కడివెళ్ళాను దాని ప్రక్కనే నా నియోజక వర్గము, ఎంతో దూరం రక్తం పడింది, యీ విషయం చాలా సీరియస్‌గా తీసుకొని చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, విషయం చాలా గంభీరమైనటువంటిది. మిత్రులు చెప్పిన విషయాల్లోకి పోకుండా, వచ్చిన వార్తల ఆధారంగా ముఖ్యమంత్రిగారు కౌన్సిల్‌లో చేసిన స్టేటుమెంటు ఆధారంగా చూస్తే ఏదీ జరుగనట్లు మసి పూసి మారేడు కాయ చేసే విధంగా కన్పిస్తున్నది. వారికి వున్నటువంటి పాత కక్షలే కారణమని పోలీసులు స్టేటుమెంటు యిచ్చారు. వారికివున్న పాత కక్షలు ఏమిటీ ? 21వ తేదీనాడు వారిని కిడ్నాప్ చేశారు - సూపర్ హోటల్ డన్‌లాప్ కంపెనీకి ఎదురుగా, నాంపల్లిలో - కాపలా కాసి. ఎత్తుకుపోయిన 15, 20 నిమిషాల్లోవారింట్లో తెలిసి, వారందరు పరుగెత్తి వెళ్ళి అబిడ్స్ పోలీసు స్టేషనుకు వెళ్ళారు. బాబరు మిర్జా, సర్కిల్ యినస్పెక్టరు, ఆయనతోపాటు ఎస్. ఐ. యిద్దరు వున్నప్పటికీ, కంప్లైంటు అబిడ్స్‌క్రింధ వస్తుందనే వుద్దేశముతో తీసుకోండా నాంపల్లకి పంపించారు, నాంపల్లికి వెళ్ళి అడిగితే కాదని సనత్‌నగర్ వెళ్ళుమన్నారు. ఇట్లా తిరగడములో గంట గంటన్నర అయిపోయింది జబ్బార్ అనే అతను జం జం టెంట్ హౌస్‌కు సంబంధించిన వ్యక్తి, ఓనర్, అతను ప్రత్యక్షంగా వున్నాడని తెలిసినా కూడ 6 రోజులు దాటి

పోతున్నది. యింతవరకు పట్టుకోలేదు. జలపల్లి గ్రామములో పహాడీ షరీఫ్ పోలీసు స్టేషను క్రింద మర్డరు జరిగిందని యిన్ఫర్మేషను వస్తే పోలీసులు వెళ్ళి శవాలను కనుగొన్నారు. శవాలు ఎటువంటి దారుణ పరిస్థితులలో వున్నవి? మొండెం వేరు, తలకాయ వేరు, ఈ విధమైనటువంటి సంఘటన పాత బస్తీలో గోశాల వద్ద జహను మాలోయిదే జబ్బార్ అనే వ్యక్తి కమ్యూనల్ రైట్స్ జరిగినప్పుడు తండ్రిని కొడుకును తెగ నర్తికి వేసి గోశాలలో బంధించి పారిపోయిన సంగతిని పోలీసులు వెలుగులోకి తెచ్చారు. అలాంటి వ్యక్తి విచ్చలవిడిగా తిరుగడానికి అవకాశం యిస్తే యిది జరిగింది. బ్యాంకు వ్యాన్ రాబరీ జరిగితే దొంగలు దొరికారని పోలీసులు ప్రకటన చేయగానే ముఖ్యమంత్రిగారు చాలా ఎప్రిషియేట్ చేశారు. ఆ పోలీసులకు ఏమి చేస్తున్నారు? పోలీసులకు ఎవరో యిన్ఫర్మేషను యిస్తే పట్టుకోవడాన్ని గొప్పగా ప్రకటించుకున్నారు. ఇంత పెద్ద ధారుణం జరిగితే, రక్తపాతం జరిగితే పట్టపగలు నడిరోడ్ నుండి ఎత్తుకుపోతే దిక్కులేని పరిస్థితి యీ ప్రభుత్వములో వుంది అంటే లా అండ్ ఆర్డరు ఎక్కడ వుంది? పిర్యాదు చేసిన వెంటనే పోలీసులు వారిని పట్టుకోడానికి పరుగెత్తి వుంటే యీ హత్యలు జరిగి వుండేవికావు, కాని వారు కిడ్నాప్ చేసిన వ్యక్తులను ఫాలో కాలేదు, నా పరిధికాదు, నీ పరిధి అనే మీమాంసలో పడి కంప్లేటు బుక్ చేసుకోలేదు. అన్నింటికంటే ఆశ్చర్యం ఏమంటే 21 నాడు మూడు గంటలకు యిది జరిగింది. రాత్రి పది గంటలకు కంప్లేంటు బుక్ చేశామని పోలీసులు చెబుతున్నారు. కాని 22 వ తేదీనాడు కంప్లేంటు బుక్ చేయడం జరిగిందని చెబుతున్నాను. అబద్ధం ప్రచారం చేస్తున్నారు పోలీసులు 21 నాడు రాత్రి బుక్ చేశామని, ఏమి అయిపోయింది? చిన్న దొంగతనం జరిగితే, బస్తీలో చిన్న యిన్సిడెంటు జరిగితే, పౌర పాటుగా తగువులాడి చాకులతో కొట్టుకుంటే యింటిల్లి పాదు హస్ చేసి బంధించి వారి కొడుకు ఎక్కడికి పారిపోయాడో చెప్పుమని చేసిన సంఘటనలు ఎన్నో చూశాము. ఇంత పెద్ద దారుణ హత్యలు జరిగితే జబ్బార్ అనే వ్యక్తిని బార్కస్‌లోకి పోయి పట్టుకోలేనటువంటి అసమర్థత పరిస్థితులలో ప్రభుత్వం వుంది. పైగా పట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నదని చెప్పడం సిగ్గుచేటుగా వుంది. దీని మీద వెంటనే చర్య తీసుకోవాలి. జబ్బార్ దొరకకపోతే జబ్బార్ తల్లి దండ్రులను పట్టుకురండి. ఆ ప్రక్కన వున్న అతని అనుయాయులన స్నేహితులను తీసుకురండి అన్ని విషయాలు బయటకు తీసుకురండి. జబ్బార్ స్నేహితులు చేశారని స్పష్టంగా కనబడుతున్నది గాబట్టి ఈ కేసును ప్రక్కకు పెట్టి దొరుకుతాడు దొరుకుతాడు అని ప్రజలను యీ సభను తప్పుదోవ పట్టించడానికి పోలీసుల ద్వారా ప్రభుత్వం ప్రయత్నం చేస్తే మంచిదికాదు. అందుచేత ముఖ్యమంత్రిగారు వెంటనే సర్కిల్ యినస్పెక్టరు, ఆబిడ్స్, సంబధించిన

వ్యక్తి గాబట్టి అతని మీద చర్య తీసుకోవాలి. అంతేగాకుండా కమీషనరు ఆఫ్ పోలీసు మీద చర్య తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని భావిస్తున్నాను. పోలీసు కమీషనరు చెప్పిందే వేదమని సమర్థించడం న్యాయమైనటువంటి విషయం కాదు. దీనికి పూర్తిగా కమీషనరు బాధ్యత వహించవలసిన అవసరం వుంది. బ్యాంకు రాబరీ సందర్భంలో దొంగలను పట్టుకుంటే కమీషనరును ఎప్రిషియేట్ చేశారు. క్రింద ఎవరు సహకరించారు. అనేది చూడకుండా, జవాన్‌ను ఎస్. ఐ. ని ఎప్రిషియేట్ చేయకుండా కమీషనరును ఎప్రిషియేట్ చేశారు. ఇప్పుడు ఆబిడ్స్ ఎస్. ఐ. ని సస్పెండు చేశామంటున్నారు. ఎందుచేత పోలీసు కమీషనరును సస్పెండు చేయలేక పోయారు అని అడుగుతున్నాను. పోలీసు కమీషనరు బాధ్యత వహించవలసిన అవసరం వుంది. పోలీసు కమీషనరును సస్పెండు చేయవలసిన కనీస కర్తవ్యం ప్రభుత్వం మీద వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, ఇది చాలా అత్యవసరమైన విషయం. వారం రోజుల తరువాత ఇదిచర్చకు వచ్చింది. దొంగలుపడిన ఆరునెలలకు కుక్కలు మొరిగి నట్లుంది. చాలా ఆక్టివ్‌గా సిటీలో రెండు హత్యలు జరిగాయి. ఇద్దరు పిల్లలను ఎత్తు కొనిపోయి, దారుణంగా హత్యచేశారు. ఈ విషయం గురించి రిపోర్టు చేసిన వెంటనే పోలీసులు చర్య తీసుకొని వుంటే ఇంత దారుణం జరిగివుండేది కాదు. ఏ స్టేషన్‌కు పోయి ఫిర్యాదుచేసినా, వెంటనే సంబంధించిన పోలీసుస్టేషన్‌కుఆయినా పంపి, ఏర్పాటు చేయాలి. ఆది నాకు సంబంధము లేదు. ఇది నాకు సంబంధము లేదని పోలీసు అధికారులు చెప్పడంతో ఇంత ఘోరం జరిగింది. అందువల్ల ఎక్కడ కంప్లయింటుచేసినా, అదివారికి సంబంధములేకపోయినా, వెంటనే సంబంధించిన పోలీసుస్టేషన్‌కు తెలియజేసే, ఏర్పాటు చేయడంచాలా అవసరంగా కనబడుతున్నది. చంపిన వారు ఎవరయినా సరే, దుర్మార్గుడే, అటువంటి వారెవరయినా కఠినమైన చర్యతీసుకోవలెనని కోరుతున్నాను. ప్రస్తుతం బస్తీ అంతనూ, గూండాల రాజ్యంగా వుంది. ప్రసూనగారు చెప్పినట్లు, ఎవరినో అమ్మాయిలను ఏడిపించేటప్పుడు, ఈ పిల్లలిద్దరు వారించబోతే, అది కక్షగా పెట్టుకొని, ఆ పిల్లల నిద్దరిని ఎత్తుకొనిపోయి చంపడంజరిగింది. ఇలాంటి సంఘటనలవల్ల, ఈనాడు ప్రజలలో ఎక్కడ, ఎపుడు ఏమి జరుగుతుందోననే భయం ఏర్పడింది. లా అండ్ ఆర్డర్ సిచ్యుయేషన్ దిగజారి పోతున్నది. గూండాల వ్యవహారము పోలీసులకు బాగా తెలుసు. ఇంతవరకు హత్య చేసిన వారిని పట్టుకోలేదు. గూండాల రాజ్యాన్ని అదుపులో పెట్టే అవసరము ఎంతయినా కనబడుతున్నది. బందిపోట్ల వ్యవహారము గూండాల వ్యవహారము పోలీసులకు బాగా తెలిసినట్లు కనబడుతున్నది. అందువల్ల పోలీసు యంత్రాంగాన్ని మొత్తము మార్చవలెనని కోరుతున్నాను. విషయం తెలిసికూడా

పోలీసులు మభ్యపెడుతున్నారు. పాతవారిని మార్చి, క్రొత్తవారిని వేసినట్లయితే జాగ్రత్తగా వుంటారు. ఆ విధంగా చర్యలు తీసుకుంటారాయని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ :- అధ్యక్షా, సనత్‌నగరు ప్రాంతములో జరిగిన మర్డర్ చాలా ధారుణమైంది, పైశాచికమైన చర్యగా నేను భావిస్తున్నాను. హైదరాబాద్ ట్విన్ సిటీస్‌లోనేకాదు. రాష్ట్రములోనే శాంతి భద్రతలు ప్రభుత్వము చేతుల్లోంచి తప్పుకొంటున్నవి. రెండు మూడు నెలలు కాలేదు. వంద మంది ప్రాణాలు పోయాయి. లా అండ్ ఆర్డరు థర్డ్ పర్సన్ చేతుల్లోకి పోతూవుంటే ప్రభుత్వము వైఫల్యము చెందుతూ వుంటే. అందుకు తావుఎందుకు ఇస్తారని నేను అడుగుతున్నాను. ఈ కార్యక్రమాలకు అలవాటుపడిన వారిపట్ల తటవటాయించవలసిన అవసరము ఎందుకు? ఎవరయితేనేమి కఠినంగా శిక్షించాలి. దుష్టకార్యాలకు అలవాటుపడిన వారెవరయినా కాని వారిని కాల రాయడంలో ప్రభుత్వములో వెనకాడరాదు. ధారుణమైన ఈ సంఘటనవల్ల హంతకులను అరెస్టు చేయడంలో ప్రభుత్వము వైఫల్యం చెందింది. దీనిని అరికట్టలేకపోతే ప్రజల ధనమాన ప్రాణాలకు పరిరక్షించలేరని మనవిచేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی - جناب اسپیکر صاحب سٹی میں جو دو آدمیوں کا قتل ہوا یقیناً میں اور میری پارٹی اسکی مذمت کرتی ہے کوئی انسان کا قتل ہو بہر حال قتل ہے میں اسکی مذمت کرتا ہوں میں چاہتا ہوں ایسی چیزیں شہر حیدرآباد کے اندر نہیں ہونا چاہئے - اسکے ساتھ ہر کسی قتل اور مارپیٹ کو فرقہ وارانہ رنگ دینا یہ غلط بات ہے - اسمیں بعض لوگوں کی پالیسی سمجھ میں آسکتی ہے - سوشلیزم اور سیکولرزم کے جو دعویدار ہیں انکی تقاریر سن کر بڑا تعجب ہوتا ہے وقت ضرورت بدلتے رہتے ہیں - چیف منسٹر صاحب اس تعلق سے غور کریں - جب درخواستیں عابد پولیس اسٹیشن ، نامپلی پولیس اسٹیشن اور صنعتنگر پولیس اسٹیشن تینوں جگہ دی گئی تینوں نے انکی درخواستگذار سے اپنے حلقہ کی نشاندہی کی - ٹھیک ہے تینوں پولیس اسٹیشن کے عہدیداروں کو معطل کرنا چاہئے تھا یہ بلا - رس عابد پولیس اسٹیشن پر ہی کیوں پڑتی ہے - اس پر آپ کو غور کرنا پڑا ہے جب ایک شخص قتل کیا یقیناً جرم ہے آپ سزا دیجئیے مجھے اس پر کہنا نہیں ہے جب ایک شخص جرم کرتا ہے تو اسکے بھائی کو معطل کیا جاتا ہے جبکہ وہ جوئینٹ فیملی میں نہیں رہتا - اگر میرا بھائی ظاہر ہے کوئی شخص اپنے بھائی سے روزآنہ نہیں ملتا - میرا بھائی کوئی جرم کرتا ہے سزا مجھے نہیں ملتی - یہ عجیب و غریب قسم کی چیزیں ہورہی ہے میرا مقصد یہ ہے جس نے جرم کیا ہے یقیناً اسے سزا دیجئے - ایسا معلوم ہوتا ہے شاہی دور ہے خاندان کا کوئی ایک فرد جرم کیا تو پورے خاندان والوں کی گردن کاٹ دیا جاتا ہے - یہ غلط بات ہے جبکہ اس کا بھائی ہیڈ کانسٹیبل ہے لحاظ اسے معطل کیا جائے - ظاہر ہے ایک باپ کی اچھی اولاد بھی ہوتی ہے اور بری اولاد بھی - اگر برائی کو اچھائی پر اور اچھائی کو برائی پر لایا جائے یہ نہیں ہوسکتا - جو شخص جرم کیا ہے یقیناً اس کو سزا دیجئیے - آپ اسکو پھانسی

پرچھا دیجئے میں خود اسکی مذمت کرتا ہوں یہ چیز نہیں ہونا
چاہیے تھا - عجیب و غریب قسم کی باتیں ہورہی ہے - پھر یہ نہیں
دیکھنا چاہئے کہ میں اس قتل کی مذمت کر رہا ہوں - ہر شریف
انسان اس کی مذمت کریگا - صنعتنگر میں جو جلوس نکالا گیا اسمیں جو بھی
نعرے لگائے گئے - وہاں کی معزز بچ رکھیں اس کی گواہی دینگی
آپ سمجھتے ہیں کیا وہ نعرے اچھے تھے؟ جو وہاں لگائے گئے، نہ ے
اس کو فرقہ وارانہ رنگ دیا جارہا ہے - نعرے جو لگائے گئے میں سمجھتا
ہوں اسمیں آپ کا بہت ہی اچھا رول رہا ہے - اگر آپ نہیں ہوتے
تو اور کچھ رنگ اختیار کرتا - ایسے مجرموں کو بھی پکڑا جائے - یہ
اسکے خلاف بھی کارروائی کی جائے - یہ ایسا معلوم ہوتا ہے کہ کرکٹ
کا اسکور ہورہا ہے اسکے بعد دو آدمیوں کا قتل ہوتا ہے - میں
چاہتا ہوں ہمارے چیف منسٹر این ٹی آر صاحب اس تعلق سے سختی
برتیں - آخر یہ سلسلہ کب تک چلتے رہے گا - اسکے پیچھے کون لوگ
ہیں انکو سخت ترین سزا دیجائے -

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— అధ్యక్షా, ఏవిధంగానైతే ఈ దేశములో నల్ల డబ్బు ఒక సమాంతర ఆర్థిక వ్యవస్థగా వ్యవహరిస్తున్నదో, అదేవిధంగా హైదరాబాదు నగరములో గూండాలు కూడా ఒక సమాంతర పోలీసు వ్యవస్థగా వ్యవహరిస్తున్నారు. ప్రతి ప్రాంతములో ఏ గూండా అయితే నాయకుడుగా వుంటాడో ప్రజలు అతన్ని గుర్తిస్తున్నారు. మీ ఎస్. ఐ. లకు, సర్కిల్ ఇన్స్పెక్టర్లకు బదిలీలు అవుతున్నాయి, గాని, ఈ గూండాలకు బదిలీలు లేవు. ఇలాంటి విపరీతమైన, విచిత్రమైన పరిస్థితి ఈనాడు హైదరాబాదు నగరములో నెలకొని వుంది. నిజంగా ఇది హిందూ ముస్లిం సమస్య కానేకాదు. ఆవిధంగా చిత్రీకరించడం ఆశ్చర్యకరంగా వుంది. ఇది గూండాల సమస్య. ఈ గూండాలను అణచే ప్రయత్నము తీవ్రంగా రాష్ట్ర స్థాయిలో జరగవలసి వుంది. ఈ కంప్లయింటు విషయంలో ఒకటి గమనించవలసి వుంది. ఒక గ్రేవ్ క్రైయిం విషయంలో కంప్లయింట్ వచ్చినప్పుడు, ఎవరి జూరిస్డిక్షన్ సమస్య అనేది రానేరాకూడదు. క్రైయిం ఇంకా జరగలేదు. కిడ్నాప్ జరగబడింది.

Kidnapping was done with the intent of murder

అది కంప్లయింట్. కాబట్టి కిడ్నాపింగ్ జరిగిన తరువాత మర్డర్ కాకుండా, వారించే ప్రయత్నము, ఎవరి జూరిస్‌డిక్షన్ అనే సమస్యలేకుండా, చేయవలసిన బాధ్యత పోలీసు మీద వుండింది. ఈ విషయంలో

what are the standing instructions to the Police department.

ఏదయినా గ్రేవ్ క్రియింపై రిపోర్టు వచ్చినపుడు, ఇంకా అంతకంటే గ్రేవ్ క్రయిం వచ్చినపుడు నివారించేందుకు పోలీసు అధికారులు తీసుకొనే ప్రయత్నాల విషయంలో, చర్యల విషయంలో స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఏమి ? వాటిని ఏవిధంగా అబ్‌జర్వు చేశారు ? అవి ఏ విధంగా ఉల్లంఘించబడినవి ? మీరు వైర్‌లెస్‌ద్వారా ఇలాంటి క్రియిమ్స్‌ని నివారించడానికి అవకాశముందా ? ఈ వైర్‌లెస్‌ను ఎపుడు వినియోగించారు ? మేము వైర్‌లెస్‌కు 50 లక్షలు ఖర్చు చేస్తున్నాము, కోటి ఖర్చు చేస్తున్నాము అనేది సమస్య కాదు. దానిని ఏవిధంగా వాడుకొంటున్నారు ? ఈ పర్టికులర్ విషయంలో ఎపుడు వాడుకొన్నారు ? 21న రిపోర్టు ఇస్తే, వైర్‌లెస్‌ను మీరు ఎపుడు వాడుకొన్నారు ? వీటికి ప్రభుత్వము సమాధానము చెప్పవలసిన అవసరముంది. ఈ జబ్బార్ అనే వ్యక్తిని అరెస్టు చేయలేకపోతే ఈ ప్రభుత్వానికి ఒక సవాలుగా పరిణమిస్తుంది.

You treat this as challenge to the State Government, and not merely to the City Police.

శ్రీ కె. పి. రెడ్డయ్య :- అధ్యక్షా, మనమిక్కడ ఏమి చర్చించుకొన్నా, ఆ పసికందుల ప్రాణాలను తిరిగి తీసుకొనిరాలేము. ముఖ్యంగా ఈ సమస్య హిందూ ముస్లిం సమస్య కానేకాదు. 294 లెజిస్లేటర్ల మీద ఈనాడు గురుతరమైన బాధ్యత వుంది. ఇపుడు పోలీసు ఎక్కడయినా గాని,స్మగిలింగ్ లారీ పోతూ వుంటే సనత్‌నగరు పోలీసు, చార్మినారు జూరిస్‌డిక్షన్ అయినా కూడా నాగార్జునసాగర్ దాకా పరుగెత్తుతాడు. ఇద్దరు పసికందులు కిడ్నాప్ చేయబడ్డారు. రిపోర్టు చేసేటప్పుడు జబ్బార్ అనే రౌడీ పేరు కూడా చెప్పారు. అలాంటప్పుడు సనత్‌నగరు సర్కిల్ ఇన్స్‌పెక్టరు గాని, ఎస్. ఐ. గాని వెంటనే ఆయన తన జూరిస్‌డిక్షన్ కాకపోయినా. వేరే స్టేషన్‌కు పాసాన్ చేయవలసిన నైతిక బాధ్యత పోలీసు మీద వుందా లేదా ? మొత్తము రాష్ట్రము మీద చూస్తే ప్రతి ఎస్. ఐ. కి ఎంత మంది రౌడీ కానిస్టేబుల్స్ వున్నారు ఎంత మంది రౌడీ గూండాలు స్నేహితులు ఆయనకున్నారు ? వుంటే, అది వాళ్ళు మెయిన్‌టెయిన్ చేస్తున్నారా లేదా అనేది ఇక్కడ చూడాలి. నాకు తెలిసినంత వరకు ఈట్విన్ సిటీస్‌లో ప్రతి ఎస్. ఐ. కి రౌడీ గ్యాంగ్ వుంది. ఏనాడయితే కేసులు లేవని అనుకుంటారో, వారే ఇన్వెస్టిగేట్ చేసి, ఆ రౌడీ పోలీసులే దారిపపోయే పంపా

రులను కూడా తీసుకొని వచ్చి కేసు బుక్‌చేసి, డబ్బులు వసూలుచేసిన సత్యాన్ని
మరచిపోతే, ఈ కేసులో ధర్మం చేయలేము. ఉదంతాలు చాలా వున్నాయి. మన
మంతా ఏకమై, ఎంత మగవాడైనాసరే, ఏ పార్టీకైనా వారు ఉపయోగమో, నిరుప
యోగమో వదిలివేయండి. అటువంటి రౌడీలను ఏరివేసి, లిస్టుతీసి, కనీసం ఏ చట్ట
మయినా ఒప్పుకోకపోతే, కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టి, కనీసము రెండు చేతులు,
కాళ్ళు నరికివేయాలి. అటువంటి చట్టాన్ని ప్రవేశపెట్టాలి. ఆడపడుచులను, పసికందు
లను రక్షించుకోలేని సమాజాన్ని స్థాపించుకుంటే ఈ ప్రజాస్వామ్యానికి అర్థమేముం
దని ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో నిజరగా బాధ్యతను తప్పించు
కోలేరు. అయినప్పటికీ ఇకముందు మనమంతా ఏకమై, వారి హ్యాండును స్ట్రైగ్తెన్‌చేసి,
ఇటువంటి అరాచకాన్ని క్రియేట్‌చేసే రౌడీలను . . it is the Law makers who create them and the politicians who create them and support them and brought them up and feed them.

పసికందుల తల్లిదండ్రులు వెళ్ళి చెబితే అప్లికేషన్ కావాలట.

He should have passed on the information to the Commissioner of Police.

ఇది హిందూ ముస్లిం సమస్య ఏమాత్రం కాదు. హిందూ ముస్లింలు ఎంత అన్యో
న్యంగా అన్నదమ్ములవలె వున్నారోరండి నేను చూపిస్తాను. ఇది రౌడీల సమస్య.
రౌడీల లిస్టు వుంది. దీన్ని అణిచేదానికి ఒక పరిష్కారమార్గాన్ని కనిపెట్టండి.
ఇదివరకు పెద్ద సీనియర్ ఆఫీసర్లున్నారు. సివిల్‌సైడ్ ఆఫీసర్లున్నారు. వారితో ఒక
సమావేశము ఏర్పాటుచేసి పరిష్కార మార్గము కనిపెట్టాలని, అదేవిధంగా ప్రతిపక్ష
పార్టీల నాయకులకు అందరికి కూడా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. కిషన్‌రావు :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు వాస్తవాలను తెలియ
జేశారు. ఈ దుస్సంఘటన ఈ నాగరిక సమాజంలో విచారించడమేకాకుండా సిగ్గుపడి,
తలవంచుకోవలసిన విషయమని మనవి చేస్తున్నాను. దీనిలో నగర శాసనసభ్యుడిగా
కొన్ని సూచనలు చేస్తున్నాను. పూర్తిగా నగరములో వుండే పోలీసు వ్యవస్థ ఏద
యితే వుందో అది ఎన్నో సంవత్సరాల నుండి అక్కడే వుంటూ వచ్చిన ఒక జాగీ
రుగా ఏర్పడి, విచ్చలవిడిగా చేసేవ్యవస్థగా ఈనాడు నగరములో వుంది. దీనిని మన
ప్రభుత్వము వచ్చిన తరువాత మార్పు చేయవలసిన అవసరముందని మేము పదే పదే
సూచిస్తూ రావడం జరిగింది. మనకుండే సిక్స్ పాయింట్ ఫార్ములా కాని, జోనల్
సిస్టంగాని ఇక ఏదివున్నా లా ఎండ్ ఆర్డరు సరియైన దశలో మెయిన్‌టెయిన్ చేయ
టానికి బదులుగా, జాగీరుదార్లగా ఏర్పాటుచేసుకొని వ్యవహారిస్తున్న ఈ పోలీసు
వ్యవస్థను మార్పు చేయవలసిన అవసరముంది. రెగులేషన్‌కు అతీతంగా ఏదయినా

సరియైన లోను ఏర్పాటుచేసి, ఈ పోలీసు వ్యవస్థను ఒక చక్కనైన వ్యవస్థగా ఏర్పాటు చేయాలి. తిరిగి గూండాయిజం గాని, అవినీతిగాని, బ్యాంక్ రాబరీస్‌గాని, ఇలాంటి అగాయిత్యాలు ఏవయితే జరుగుచున్నాయో, అవి రాకుండా చేయాలంటే, ఈ పోలీసు వ్యవస్థలో పరిపూర్ణమైన మార్పు రావలసిన అవసరముంది. దానిని దృష్టిలో పెట్టు కొని వెంటనే, చర్య తీసుకొని, పోలీసు వ్యవస్థలో మార్పు చేయటానికి చట్టములో తగిన మార్పు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— ఇక్కడ సుదీర్ఘంగా నేను చెప్పదలచుకోలేదు. కాని కొన్ని ముఖ్య అంశాలు ముఖ్యమంత్రి గారికి చెబుతున్నాను. వ్యక్తిగత కక్ష, ప్రతీకార కక్షలతో పసిపిల్లలను కిడ్‌నాప్ చేయడం జరిగింది. ఈ సంఘటన జరిగి మరుక్షణమే దానికి సంబంధించిన పోలీసు స్టేషనులలో పోలీసు అధికారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కాని పోలీసు డిపార్టుమెంటు వారు బాధ్యతలేనట్లు నిర్లిప్త తతో ఉండిపోయారు. ఈ విషయంలో ఒక ధర్మసందేహం సూత్రప్రాయంగా ప్రభు త్వం తీసుకోవలసిన నిర్ణయం ఒకటి ఉంది. ఆ ధర్మ సందేశం ఏమిటంటే ప్రతి నియరెస్ట్ పోలీసు స్టేషను ఏరియాలో ఉన్న గ్రామాలతో యిటువంటి దుస్సంఘటన జరిగినపుడు ఆ గ్రామం ఆ పోలీసు స్టేషన్ పరిధిలో లేదని ఆ కంప్లెయింటును రిజి ష్టరు చేసుకోవలసిన అవసరం లేదని అంటే దాని పర్యవసానం ఏమి అవుతుంది? అందువల్ల యిది చాలా ప్రమాదభరితమైన అంశంగా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. రెండవ విషయం, పోలీసు డిపార్టుమెంటును వెన్నుతట్టి కది లించి ప్రతిసారి అసెంబ్లీ సమావేశములో ఉండగా ఏ దుస్సంఘటన జరిగినపుడు అయినా విషాదకరమైన, విషయమైన దుస్థితి కలిగినపుడు శాసనసభ్యులు అసెంబ్లీలో, కౌన్సిలో పదే పదే పోలీసులను మందలిస్తూ వస్తున్నారు. అయినా పోలీసు డిపార్టు మెంటువారు జాగ్రత్తగా వ్యవహరించె దృష్టాంతం ఎక్కడా కనపడడంలేదు. ఇక్కడ జరిగిన బ్యాంకు డబ్బు దొంగిలించిన వ్యవహారంలో స్థానికంగా ఉండే అధికారులను ముఖ్యమంత్రిగారు శభాష్ అంటూ మెప్పులు యిచ్చారు. పోలీసు అధి కారులు ముఖ్యమంత్రిగారి మెప్పులు పొందారు. కాని ప్రజల మెప్పులు పొందలేదు. బ్యాంకు నోట్లు రాబరీ జరిగినపుడు దొంగిలించినవారు ఒక హోటల్‌లో తమ స్నేహితులో కలిసి త్రాగినపుడు మిగతా అతని స్నేహితులు కూడా త్రాగుడులోభాగం పంచుకొని అతిగా త్రాగిన పరిస్థితులలో అందులోని ఒక స్నేహితుడు 500 రూపా యలు యిమ్మంటే దొంగిలించినవాడు మైకంలోనేను యిచ్చేదిలేదు. అన్న తరువాత ఆ స్నేహితులే ఇన్‌ఫర్‌మేటరీలుగా మారి పోలీసువారికి చెప్పిన తరువాత గూఢచారి వ్యవస్థవారు కదిలారు కాని లేకపోతే గూఢచారి సంస్థవారు కనుగొన్నది ఏమీలేదు.

ఈనాడు జరిగిన సంఘటనలో పహాడ్‌పరిలో చిత్రహింస చేసిన తరువాత ఆ పసిపిల్లల తలలు, శరీరంతో అతి దారుణంగా వేరుచేసిన దురదృష్టకరమైన హత్యలను ఆ గొర్రెల కాపరి రిపోర్టు యిచ్చిన దాకా యీ గూఢచారి శాఖవారు ఏమి చేస్తున్నారు? ఇది పోలీసు శాఖ సామర్థ్యముకు నిదర్శనమా? మా పోలీసుశాఖ యిట్లాగు పని చేస్తున్నదని ప్రజలకు శాంతిభద్రతలు కలుగజేయడంలో, ప్రాణరక్షణ కల్పించడంలో ఎంతో చురుకుగా పనిచేస్తుందనుకుంటున్న విశ్వాసం యీ సంఘటనతో భ్రమగానే మిగిలిపోయిందని ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా వివరాలు అన్నీ గౌరవనీయులైన సభ్యులు అందజేసిన తరువాత దీనిమీద డిపార్టుమెంటువారు తయారుచేసిన రిపోర్టు చదవడం భావ్యంకాదు, వారు అడిగిన వివరాలు నేను చెబుతున్నాను. జరిగిన సంఘటన మాత్రం విషాదకరం, దారుణం, అతి హేయం అని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా చాలా సున్నితంగా ఏ విషయం అయినా మత ప్రమేయము క్రింద తీసుకువచ్చే యీ వాతావరణంలో యిటువంటి దురదృష్టకరమైన సంఘటన జరగడం ప్రభుత్వం విచారిస్తున్నది. ఇక పోతే పోలీసు డిపార్టుమెంటు విషయం సభ్యులు చెప్పారు. చేసిన దానికి వారిని హర్షించడములో తప్పులేదు. అదే విధంగా అసమర్థంగా పనిచేస్తున్నపుడు మీరు చేతకానితనంగా పనిచేస్తున్నారని క్రమశిక్షణ కొరకు వార్నింగు యివ్వడం జరుగుతుంది. ప్రతి విషయంలోనూ పోలీసు డిపార్టుమెంటును హర్షించమని మనవి చేస్తున్నాను. ఈ జబ్బార్ అనే వ్యక్తి సంగతి వారు చెప్పారు. అందులో అభూత కల్పన ఏమీ లేదు. అతను సామాజిక శాంతికి భంగం కలిగిస్తున్నాడు. ఈ బిడ్డలు యిద్దరూ అతనికి ఎదురు తిరిగిన సమయంలో, ఆ యిద్దరిలో ఒకతను ఎదురు తిరిగాడు మరొకతను అతనికి స్నేహితుడు కాబట్టి వీరిద్దరూ యీ దుస్సంఘటనకు బలి అయిపోయారు. ఆ బిడ్డలు ఇద్దరినీ కారులో తీసుకువెడుతున్నపుడు వారిని అబ్రహాంలింకన్ అనే విద్యార్థి ఆ సంఘటనను చూసినా కాని వారు యిద్దరూ యీ జబ్బార్‌తో సర్దుబాటు చేసుకొనినందువల్ల తీసుకొనిపోతున్నారనుకున్నాడు. అయినా అతని తల్లిదండ్రులకు అతను చెప్పగా వారి తల్లదండ్రులు పోలీసు స్టేషనుకు పోయి రిపోర్టు చేయడం జరిగింది. దీని విషయంలో ఒకటి గర్హిస్తున్నాను. ఏదయినా సరే శాంతిభద్రతల కాపాడవలసిన రక్షక భటులు యిటువంటి అవాంతరం జరిగినపుడు పోలీసు స్టేషను జూరిస్‌డిక్షన్ మాదా, మీదా అనేది ఆలోచించకుండా మిగతా స్టేషన్సుకు ఆ సమాచారం తెలియపరచాలి. అది లేకుండా ప్రాణాలు కాపాడవలసిన ధర్మం వారు ఉల్లంఘించారు, గౌరవసభ్యులు సలావుద్దీన్ ఓవాసీగారు చెప్పారు. సనత్‌నగర్ పోలీసు స్టేషన్‌కు ముందు రిపోర్టు యివ్వడానికి వెళ్ళారని అయినా వారు రిపోర్టు తీసుకోలేదని అన్నారు.

అందువల్ల నే సనత్‌నగర్ సబ్ ఇన్‌స్పెక్టరును సస్పెండు చేస్తున్నాను. నిజంగా యీ సంఘటనే ఆబిడ్స్ జూరిస్‌డిక్షన్‌లో జరిగింది. అక్కడ ఉద్యోగి కూడా దీనిని నిర్లక్ష్యం చేసినాడు. జూరిస్‌డిక్షన్‌లో అతనిది కాదని రిపోర్టు తీసుకోలేదు కాబట్టి అతనిని కూడా సస్పెండు చేయడంజరిగింది.పోతేనిందితులయిన జబ్బార్ అతనిసోదరుడుకబీర్ హెడ్ కానిస్టేబులుగా ఉంటున్నవాడు యిద్దరూ ఒకే యింటిలో ఉంటున్నారు కాబట్టి అతను కూడా నిర్లక్ష్యం చేసాడని పబ్లిక్ ఇంటరెస్టు మీద అతనిని కూడా సస్పెండు చేయడం జరిగింది. అతని విషయంలో ఏమి చర్య తీసుకోవాలి అనేది విచారణ జరిగిన తరువాత తెలియజేస్తాను. ఎవరికైనా అనుమానం రావచ్చు. ఒక హెడ్ కానిస్టేబుల్ తమ్ముడు, ఆ హెడ్‌కానిస్టేబుల్‌తోనే ఏక కుటుంబంగా నిందితుడు వున్నప్పుడు అందుకని ఆయనకు కూడ దీనిలో కొంత పాలు వుంటుందేమోననే అనుమానముతో అతనిని కూడ వెంటనే సస్పెండ్ చేయడం జరిగింది. యిన్వెస్టిగేషను నిర్ధారణ అయిన తరువాత తుది చర్య తీసుకోబడుతుందని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని సోదర సభ్యులు చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అనేది మాత్రము ఎప్పుడు జరుగదని హామీ యిస్తున్నాను. అందువల్ల శాసనసభ్యులు అడగకముందే చెప్పాను ప్రభుత్వం పరంగా విచారణ జరుగుతున్నది. శ్రద్ధ తీసుకుంటున్నామని. నాకు నమ్మకం కలిగించే విధంగా విచారణ జరుగుతున్నది? తప్పకుండా నిందితుడు బయటపడుతాడు, పట్టుబడుతాడు అని హామీ యిస్తున్నాను. ఈ నేరం చేసినటువంటి జబ్బార్ హైదరాబాదు పట్టణములో లేకుండా ప్రక్క ప్రాంతాలలో వుంటున్నాడని వార్త తెలియవచ్చింది. పోలీసు డిపార్టుమెంటు అప్రమత్తతతో వ్యవహరిస్తున్నది. ఏమైనా నిందితులను పట్టుకుంటాము, వారి మీద తగు చర్య తీసుకోబడుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. కొంతమంది సభ్యులు చెప్పారు. వారివి పేద కుటుంబాలు, వారి తల్లి దండ్రులు కూడ ఏ విధమైనటువంటి ఆధారం లేనివారని, ఆ మృతుల కుటుంబాలవారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండు నుండి రెండు కుటుంబాల వారికి చెరి 5 వేల రూపాయలు తక్షణమే తాత్కాలిక సహాయముగా ప్రకటిస్తున్నానని మనవి చేస్తున్నాను. ఈ విషయములో ఏ మాత్రము సందేహించవలసిన అవసరం లేదు. దారుణం జరిగిందనే దానిలో భిన్నాభిప్రాయం లేదు. తగినటువంటి చర్య తీసుకోబడుతుందని ఏ మాత్రం ఉపేక్షించడం జరుగదని మనవి చేస్తూ యిన్వెస్టిగేషను వివరాలు ఎప్పటికప్పుడు సభవారికి అందజేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ముఖ్యమంత్రిగారు అయిదు వేల రూపాయలు యిస్తామన్నారు. కనీసం పది వేల రూపాయలు అయినా యివ్వాలి, మృతుల కుటుం

బాలు బీదవారు అని అంగీకరించారు. అందులో వారు దుర్మార్గాన్ని ఎదుర్కోవడములో బలి అయినవారి క్రింద లెక్క. దీనిని ప్రత్యేకంగా చూడవలసిన అవసరం వుంటుంది. అందుకని వారికి 5 వేల రూపాయలు చాలవు, పది వేల రూపాయల చొప్పున ప్రకటించండి. రెండవది, దుర్మార్గం చేసినవారిని వీలైనంత తర్వలో పట్టుకోకపోతే పోలీసు యంత్రాంగం మీద తీసుకునే చర్య గురించి చెప్పండి.

شری محمد امان اللہ خان - جناب اسپیکر صاحب - چیف منسٹر نے کہا کہ صنعت نگر کے سب انسپکٹر کو معطل کرچکے ہیں ٹھیک ہے لیکن سب سے پہلے وہاں کے بڑے سپرنٹنڈنٹ یا ایسے عہدیداروں نے بھی لاپروائی کئے ہیں - لحاظ انکے خلاف بھی ایکشن لینا چاہیے - دوسری بات یہ ہے قدیر جو بھائی جبار ہے

No doubt that he is the brother of Mr. Jabbar But the Joint family is not correct He is liviing in a separate House.

قدیر ، جبار کا بھائی ہونے کی وجہہ سے قدیر کو معطل کرنا یہ بہت بڑی بات ہے آج پانچ روز ہوئے قدیر کو پولیس گرفتار کر کے وہ ایک ہیڈکانسٹبل ہے اسی پولیس ڈپارٹمنٹ کا - 5 روز ہوگئے ہیں کہاں ہے کدھر ہے کیا وہ زندہ ہے یا مرگیا اس پتہ ہی نہیں چل رہا ہے اسکی بیوی بچے بہت پریشان ہیں - دوسری بات یہ ہے واقعی جو قتل ہوا ہے جو بھی لوگ اسمیں شامل ہیں - آپ ان لوگوں کو پھانسی دیجئیے ہمیں ان سے کوئی تعلق نہیں ہے - اور اسمیں دو کلام نہیں ہوسکتے - لیکن اسکے بعد دو آدمیوں کا قتل ہوا اس کے تعلق سے پولیس کیا کارروائی کی ہے - ایک آدمی کو پرانےپل پر گولی مار کے ڈال دیا گیا - اسی دن صنعت نگر میں ایک آدمی کا قتل ہوا - اس کے تعلق سے کوئی تحقیقات نہیں ہورہی ہے - ہر محلہ میں اچھے لوگ بھی رہتے ہیں اور برے لوگ بھی - صنعت نگر میں بھی اچھے اور برے لوگ رہتے ہیں اسی طریقہ سے بیلکوپ بارکس میں بھی اچھے اور شریف لوگ بھی رہتے ہیں پولیس والے بارکس کو گھیر لی ہے - پانچ دن کے اندر 40 لوگوں کو گرفتار کرلیا گیا اور پولیس ان لوگوں کو مار مار کر سر پھوڑ رہی ہے ؟

30 to 40 people were arrested in Baracas.
The police constables are beating them.

ایک لڑکا ہے حسن بن احمد جن کو گرفتار کیا گیا ہے ٹھیک ہے آپکی پولیس کا قانون کیا ہے - آئی۔پی۔سی - ایکٹ کیا ہے - لیکن حسن بن احمد کو لے جا کر 5 دن ہوا ہے اس کی گرفتاری عمل میں کیسے کر نہیں بتارہے ہیں - چیف منسٹر صاحب آپ ذرا اس کو بچہ کو دیکھیں - سب انسپکٹر رتناکیری اور ۔ بھنکار جو ٹاسک فورس کے ہیں اس بچہ کو اتنا مارے ہیں کہ وہ مرنے کے قریب ہوگیا ہے - یہ جو 30 اور 40 لوگوں کو گرفتار کیا گیا اس سے کیا فائدہ جو جرم کیا ہے آپ ان لوگوں کو گرفتار کریں -

شری این ٹی راما راؤ - تحقیقات ہورہی ہے ابھی کسی کی گرفتاری عمل میں نہیں ہے - اس وقت صنعت نگر میں جو آفیسر تھا اسکو معطل کررہے ہیں - اس کو ایسا نہیں کرنا چاہئیے تھا - اس لئیے میں بول رہا ہوں کہ کسی کو بھی نہیں چھوڑینگے - میں آپ کو یقین دے رہا ہوں ہم اس کو ضرور گرفتار کرینگے -

శ్రీ ఎన్. టి. రామారావు :- గౌరవసభ్యులు చెప్పినట్లు కబీర్‌దాసు అనే వ్యక్తి సాంఘిక దురాచారానికి వ్యతిరేకంగా, ఆడవారి మీద అత్యాచారం చేయడం మంచిది కాదని దుర్మార్గాన్ని ఎదుర్కొన్న వ్యక్తి, అతని స్నేహితుడిగా వున్న రెండవ అతను రవికుమార్ కూడ దెబ్బ తిన్నాడు పాపం. గౌరవ సభ్యులు సూచించిన మేరకు పదివేల రూపాయలు వారికి యిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనరెడ్డి :- అధ్యక్షా, మామూలుగా ఎక్కడ ఏ యిన్సిడెంటు జరిగినా ఎవరైనా పోలీసు స్టేషనుకు వెళ్ళి కంప్లేంటు చేసినప్పుడు సెక్షను 154 క్రింద కేసును రిజిష్టరు చేసుకోవాలి, వెంటనే దానికి సంబంధించిన పోలీసు స్టేషనుకు, యిది మా ఏరియాకు సంబంధించింది కాదు మీ ఏరియాలో తీసుకోవాలి అని చెప్పాలి. పోలీసు స్టేషనుకుపోయి చెప్పినప్పుడు ఏ అధికారి వుంటాడో అతను దానికి రెస్పాన్సిబుల్ అవుతాడు. ఒక గుమాస్తా తప్ప డి. ఎస్. పి., గాని, ఎస్. ఐ గాని సి ఐ. గాని ఎవరున్నా రెస్పాన్సిబుల్ అవుతారు, ఆ క్రైములో వున్నవారందరు రెస్పాన్సిబులే. అబిడ్స్‌లో కంప్లేంటు యిచ్చినప్పుడు సి. ఐ. ఎస్. ఐ యిద్దరు వున్నారు.

యిది మాది కాదు నాంపల్లికి వెళ్ళండి అని పంపారు, నాంపల్లికి వెడితే ఆబ్బిడ్‌కు పంపించారు. అందుచేత ఆబిడ్స్ సి ఐ, ఎస్., నాంపల్లి ఎస్. ఐ యీ నలుగురుసనత్ ఎస్. ఐ.గర్ బాధ్యత వహించాలి, 154 క్రింద బుక్ చేసుకోలేదు గాబట్టి వారింద సస్పెండు చేయవలసి అవసరం వుంది. వారి మీద యాక్షను తీసుకుంటే ముందు ముందు యిలాంటిది జరుగకుండా వుంటుంది. ముందుగానే వారు యాక్షను తీసుకొని వుండినట్లయితే రెండు నిండు ప్రాణాలు మిగిలేవి.

శ్రీ ఎన్. టి. రామారావు :- బిడ్స్ సి. ఐ. అబాబర్‌మీర్జా ఆ సందర్భములో అక్కడ లేరు, అధికారుల సమావేశములో డి సి పి. తో వున్నారు.అందుకని సి. ఐ. ఏమీ సంబంధం లేదు, వారిని సస్పెండు చేయవలసిన అవసరం లేదు. ముందుగా సనత్‌నగర్ వెళ్ళారు, వారు వెంటనే చర్య తీసుకొని వుండినట్లయితే ఫలితం దక్కడానికి అస్కారం వుండేదని ఆ సనత్‌నగర్ అధికారిని సస్పెండు చేయడం జరిగిందని యిదివరకే మనవి చేశాను. ఇక అబిడ్స్ సర్కిల్, యాక్చుపల్‌గా ఆ జ్యూరిస్‌డిక్షనులో వున్నా వారు నిర్లక్ష్యం చేసి వ్యవహరించినందున ఆయనను సస్పెండు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. నాంపల్లివారు వెంటనే పంపించారు యిది అబిడ్స్ వారి జ్యూరిస్‌డిక్షను, మేము చెప్పామని చెప్పిఅధికారులకు తెలుపాలని కొంతమంది పోలీసులను పంపించి సహాయం చేశారు, గాబట్టి వారి విషయములో చర్య తీసుకోవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి : ఈ కంప్లయింటు నమోదు చేసుకోవడంలో విఫలం జరిగిందని ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. దానితో బాటు వేరే ప్రశ్న వేశాము. ఈ సమాచారం వైర్‌లెస్ మీద ఎప్పుడు మిగతా పోలీసు స్టేషనులకు అందించారు? రికార్డు ప్రకారంగా మీ దగ్గర ఉన్న సమాచారం ఏమిటి? వైర్‌లెస్‌ను సకాలంలో వాడుకోకపోతే వైర్‌లెస్ యంత్రాంగం ప్రయోజనమేమిటి?

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, ఈ విషయంలో నాకు సంతోషంగా ఉంది వైర్‌లెస్ గురించి అడినందుకు. అయితే ఈ రిపోర్టు అందిన వెంటనే ఏవిధమైనటువంటి వైర్‌లెస్ వాడబడలేదు. అదే కనుక వారు అప్రమత్తతగా ఉండి వెంటనే కేసును నమోదు చేసుకోవడానికి వైర్‌లెస్‌ను ఉపయోగించి అంటే బాగుండేది. కాని అలా జరగలేదు. ఆ విషయంలో అశ్రద్ధ జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటులో చెబుతూ నాంపల్లి దగ్గర వాళ్ళనిద్దరిని తీసుకుపోయేటప్పుడు అనుమానం రాని పరిస్థితిలో ఎత్తుకుపోవడం వల్ల వాళ్ళ వెంబడి ఉన్న ఇంకొక వ్యక్తి, బయట ఉన్నవాడు ఏదో కంప్లై

మైజా మూడ్‌లో ఎక్కడికో పోతున్నాడని భావించాడు కాబట్టి, ఎత్తుకు పోతున్నారు అనుకోలేదు అని. ఇది సభ్యులను వాస్తవాలు మరిపించడానికి చెబుతున్నటువంటిది, తప్పుదోవ పట్టించడానికి చెబుతున్నదీ అని క్లియర్‌గా నేను భావిస్తున్నాను. ఆ హోటలు ముందు కత్తులు చూపించి ఆటోలో ఎక్కమనడం జరిగింది, ఆ ఇద్దర్ని ఏక్కకు పిలిచి కత్తులు చూపెట్టడం జరిగింది. అరచినట్లయితే ఆసిడ్ పోసి కాలుస్తామని చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని చూసి ఆ కుర్రవాడు అక్కడి బస్తీలోకి పారిపోయి చెప్పడం జరిగింది. కిడ్‌నాప్ అయ్యాడని ఎప్పుడు తెలిసింది ? అనుమానం రాకపోతే ఎత్తుకుపోయాడని కంప్లయింటు ఇవ్వవలసిన అవసరం, పోలీసు స్టేషనుల చుట్టూ తిరగవలసిన అవసరం ఆ తండ్రికి లేదు. పేరుతోసహా అరచినట్లుగా స్పష్టం అవుతోంది. మరలా స్టేటుమెంటులో నిందుతులు బయటపడతారన్నారు. బయటపెడతాము. బయటపెడతాము. బయటపడే ఉన్నది. పేరు. పట్టుకోవడం కోసం ఆరు రోజులయినా ఏమీ ఏర్పాట్లు చేయకుండా, ఉన్నారు. మీరు దానికి బాధ్యత వహించవలసిన అవసరం ఉన్నది. పోలీసులు అలర్ట్‌గా, అప్రమత్తంగా ఉండాలి. ఎస్. ఐ.ని సస్పెండు చేసినంత మాత్రాన ప్రక్షాళనం అవుతుంది డిపార్టుమెంటు అనుకుంటే అది పొరపాటు. కాబట్టి ఈ ప్రక్షాళనం చేయడం అనేటటువంటిది అవసరమని భావించి, దానికి ముఖ్యులుగా ఉన్నవాళ్ళు హెడ్ ఆఫ్ డిపార్టుమెంటు ఏమి చేస్తున్నారు ? కమీషనరు ఆఫ్ పోలీసుకు ఏమి చేస్తున్నారు అనేది కావాలి. పోలీసుకు ఏ విధమైన ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారు ? స్టేటులో అన్ని పోలీసు స్టేషనులలో ఇదే పరిస్థితులు ఉన్నాయి. ఎక్కడ కంప్లయింటు ఇచ్చినా ఇది నా పరిధిలోనికి రాదు అని చెప్పడం ద్వారా ఎన్నో సమస్యలకు గురువుతున్నారు.ఎస్. ఐ ని సస్పెండు చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. హెడ్ ఆఫ్ డిపార్టుమెంటు మీద తీసుకున్న చర్య ఏమిటి ?

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట) : అధ్యక్షా, ఇప్పుడీ విషయం, ఈ సంఘటన 21 వ తారీఖునుంచి 24 వరకు జరిగింది. 23 నాడు భారతీయ జనతా పార్టీ సిటీ సెక్రటరీ బాలిరెడ్డి గారిని పేపరు స్టేటుమెంటు ఇచ్చారని అరెస్టు చేసారు. రాత్రి రెండు గంటలకు అరెస్టు చేయవలసిన అవసరం ఏమున్నది ? కిరాతక చర్యలు తెలుసు కాబట్టి, 8 హత్య కేసులలో ఇన్‌వాల్స్ అయ్యాడు కాబట్టి ఎత్తుకు పోయినట్లు సాక్ష్యం ఉంది కాబట్టి, జబ్బార్ అనే అతను ఎత్తుకుపోయాడు దీని వెనుక కథ ఉంది. కాబట్టి అతను చంపుతాడు, కిరాతకుడు, రాక్షసుడు అని పేపర్ స్టేటుమెంటు ఇచ్చి పోలీసు స్టేషనుకు ఫోన్ చేస్తే శిక్ష ఏమిటి అంటే మాకు ఇన్ఫర్మేషను ఇస్తావా? పేపరుకు ఎక్కిస్తావా అని చెప్పి వారు సెక్రటరీని తీసుకుపోయి రాత్రి రెండు గంటలకు

పోలీసు స్టేషనులో ఉంచి, తర్జనభర్జనలు చేసి వదిలిపెట్టడం జరిగింది. పోలీసులు చేసిన తప్పులను కప్పిపుచ్చడానికి అవి స్పష్టంగా కనపడుతోంది. పది మంది కల బడి గొర్రెపిల్లను కోసినట్లు కోసి మెడను ఒక ప్రక్కకు, మొండెం ఒక ప్రక్కకు వేయడం అనేది ఎంత దారుణం. ఇలాంటి సంఘటనలు హైదరాబాదు నగరంలో చాలా విపరీతంగా జరుగుతున్నాయి. ఒక పోలీసు భారతీయ జనతా పార్టీ సెక్రటరీని అరెస్టు చేయడానికి కారణం ఏమిటి? వాటీజ్ ది రీజన్ ?

شری سلطان صلاح الدین اویسی- میرا صرف ایک سوال ہے جو لوگ مرڈر کئے ہیں ان لوگوں کو گرفتار کئے ہیں - لیکن جو لوگ کمیونل نعرہ لگائے انکے خلاف کیا کاروائی کی - جب جنازہ کے جلوس جا رہا تھا خود ایک ایم ایل اے کماری کے ہوتے اسکی گواہی دینگی - تو پھر آپ نے ان لوگوں کے خلاف کیا کاروائی کی -

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, ఇప్పుడు ఇద్దరు బిడ్డలను పోగొట్టుకున్న వాళ్ళు నిండు ప్రాణాలను బలికొన్న వాళ్ళు, కొంత ఆవేశంతో ఉంటారు, అది నిశ్చయం. ఈ నాడు మనం యోధులనో, దేశభక్తులనో వారిని గౌరవిస్తున్నాము. ఎందుకంటే వారి ప్రాణాలు బలిచేసారు కాబట్టి. హింసా విధానానికి లోనయ్యారు కాబట్టి, అదే విధంగా ఆనాడు వాళ్ళ శరీరాలను, వాళ్ళ శవాలను - బలైపోయారనే సానుభూతితో కొంతమంది గౌరవభావంతో తీసుకువెళుతున్నప్పుడు, ఏదైనా దురుసుగా ప్రభుత్వంగానీ డిపార్టుమెంటుగానీ ప్రవర్తించితే, ఆనాడు ఉన్నటువంటి జ్వాలలు రెచ్చగొట్టినట్లు అవుతుంది. రాజకీయంతో ఉంటుంది కాబట్టి దాని విషయంలో శాంతి భద్రతలు సమకూడేటటువంటి విధానాలను, ప్రొసెషన్సుకు సంబంధించి శాంతి యుతంగా జరపుకోవాలని కట్టుదిట్టం చేయడం జరిగింది. ఇకపోతే గౌరవసభ్యులు చెప్పారు. ఇది నాంపల్లి వద్ద జరిగింది. అదేమో రహస్యమయిన స్థలంకాదు. నిర్మానుష్యమయిన స్థలంకాదు. జరిగినదేమో రెండు మూడు గంటల మధ్యన, వీళ్ళు ఇది వరకే ఒకసారి జబ్బార్ అనే అతను ఆడపిల్లల మీద దురుసుగా ప్రవర్తిస్తున్నటు కబీరుదాసుతో ఘర్షణ పడడం జరిగింది. తరువాత కొంతమంది పెద్దమనుషులు రాజీ చేస్తామన్నారు. తరువాత సినిమా చూసి వస్తుంటే మేము రాజీచేస్తాము రండి అనిచెప్పి తీసుకుపోయి బలవంతంగా, కత్తులు ఆసిడ్ చూపించినట్లు కనీసం కేకలు చేస్తే 10 మంది అడ్డుకునే వాళ్ళు. అలాంటిదేమీ జరగలేదు. ఏదో రాయబారం నడుపు తుంటున్నారు అనుకున్నారు. వాళ్ళ ఇద్దరికీ తెలిసిన అబ్రిహాంలింకన్ అనే అతను సిటి బస్సులో వెళ్ళుతూ చూసాడు. వాళ్ళు కూడా ఏమీ మాట్లాడకుండా వెళ్ళుతున్నారంటే

జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని అనుమానం వచ్చింది. నలుగురుకలిసి ఇద్దర్ని తీసుకుపోతున్నారూఅంటే అపాయంజరుగుతుందేమో అనేభావంతో ఆకుర్రాదువెళ్ళిఅక్కడ చెప్పడం జరిగింది. కాని అతను కూడా వెంటనే కారు దిగి వెళ్ళలేదు. ఈ విషయాలన్నీ కూడా ఇన్వెస్టిగేషనులో ఉన్నాయని, ఇందులో ఏమాత్రం అబద్ధం లేక, మీ యొక్క అనుమానాలకు సమాధానం ఇస్తున్నాను. దీనిలో ఏమాత్ర అక్రమం జరగదని, సరైన న్యాయం జరుగుతుందని చెప్పి ప్రభుత్వ పరంగా హామీ ఇస్తున్నాను.

ఫోతే బాలిరెడ్డి విషయంలో అరెస్టు అనేది జరగలేదు. మాట్లాడుకుందామనే భావంతో పోలీసు స్టేషనుకు పిలిపించడం జరిగింది.

శ్రీ సి. జంగారెడ్డి : రాత్రి రెండు గంటలకు ఎందుకు ?

శ్రీ ఎన్. టి. రామారావు : నన్ను చెప్పనివ్వండి. తరువాత ఏమన్నా అనుమానాలు ఉంటే అడగవచ్చు.

అక్కడ అతని మీద దురుసుగా ఏమీ ప్రవర్తించలేదు. కేవలం మాట్లాడడానికే పిలిపించారు. ఆ సమయానికి అధికారి వచ్చేవరకు ఉండి, ఆ తరువాత వెళ్ళిపోయాడని, అరెస్టు చేయడం జరగలేదని నాకు తెలిసిన వివరాలను బట్టి, అధ్యక్షా మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి : అధ్యక్షా, తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఇప్పుడు పట్టణాలలో ఒక వాతావరణం ఉంది. అనేక సంవత్సరాలనుంచి, సర్కిల్ ఇన్స్పెక్టరునుంచి జవాను వరకు అక్కడే ఉండడంవల్ల స్థానికులతో కొంత సంబంధం ఉండడం వల్ల క్రైము పెరుగుతున్నది. ఏమీ చెప్పినా పోలీసు స్టేషనులో చూడనట్లు అంటున్నారు. పోలీసు మద్దతుతోనే అవన్నీ జరుగుతున్నాయనే ప్రజాభిప్రాయం కూడా ఉన్నది. అందువల్ల సర్కిల్ ఇన్స్పెక్టరునుంచి, క్రింది స్థాయి వరకు ఉన్నవారిని ఇతర జిల్లాలకు తరలించి, వేరే అధికారులను వేసే విషయంలో సరైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతూ, దీనిలో ప్రతిపక్షనాయకులు కూడా సహకరిస్తారని చెప్పి మనవి చేస్తున్నాను. ఆ విధంగా వారు చేస్తారని చెప్పి భావిస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇది ఇక్కడే కాదు. ప్రతి జిల్లాలో కూడా ఒక్కొక్క అధికారి, స్థానికంగా అక్కడే 15, 20 సంవత్సరాలనుంచి ఉంటున్నారు. అక్కడి ప్రజలతో ఒక విధమైనటువంటి సంబంధాలు పెట్టుకోవడం బట్టి కొన్ని ఇటువంటి అన్యాయాలు జరుగుతున్నాయనే విషయం ప్రభుత్వ దృష్టికి కూడా వచ్చింది. ఈ విషయంలో ఒక్క పట్టణంలోనే కాకుండా, మొత్తం ఎవరు ఎక్కడఉన్నారు, ఎన్ని సంవత్సరాల నుంచిఉన్నారు, ఏవిధంగాఉంటున్నారుఅనేవిషయాలుపరిశీలనలోఉన్నాయి.

శ్రీ ఎన్. టి. రామారావు :- దీనికి ఏమి భిన్నం కలుగకుండా మొత్తం డిపార్ట్‌మెంట్‌ను ఒకసారి ఇన్‌స్పెక్షన్ చేయాలని అనుకుంటున్నానని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. జి. కృష్ణ :- అబ్రహాంలింకన్ ఇంటిదగ్గర సెక్యూరిటీ గురించి ముఖ్యమంత్రిగారికి మనవిచేసినా దానిని గురించి ఇంతవరకు చెప్పలేదు. జబ్బార్ అనే అతను హంతకుడని, హత్య చేశాడని పోలీసుల ద్వారా అందరం అనుకుంటున్నాం. అతనిని పట్టించిన వాళ్ళకు ఏదయినా బహుమతి ప్రకటిస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు :- గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అబ్రహాం లింకన్ విషయంలో తగు రక్షణ యివ్వవలసిందిగా సలహా తీసుకోవడం జరుగుతుంది. కొన్ని డిపార్టుమెంట్స్‌కు తెలియజేయడం జరుగుతుంది. మిగిలినవి చాలా సున్నితమైన విషయాలు, తర్జన, భర్జనలు చేస్తే అనవసరంగా ఏదోరకంగా పరిణమించవచ్చు. కాబట్టి శాంతియుతంగా వుండవలసిందిగా గౌరవసభ్యులను కోరుచున్నాను.

శ్రీ ఎ. జి. కృష్ణ :- పేరుమోపిన రౌడీ అని తెలిసిన తరువాత కూడ,అతనిని ఎవ్వరైనా పట్టియిస్తే వారికి బహుమతి ప్రకటిస్తారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :- గౌరవ సభ్యులు సూచించినట్లుగా ఎవ్వరైనా పట్టియిస్తే తప్పకుండా బహుమతి యిస్తామని చెప్పి మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం :- అధ్యక్షా, ఈ సంఘటనను గురించి విచారణ జరపడం ముఖ్యమంత్రిగారు తీసుకున్న తాత్కాలిక చర్యలని నేను భావిస్తున్నాను. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగిందని, చర్యతీసుకోవడం వరకే పరిమితం అని ఆలోచిస్తున్నారు. కానీ ఇక్కడ గూండాల రాజ్యం చాలా కాలంగా నడుస్తున్నది. ఇదే అసెంబ్లీలో గత ప్రభుత్వం వుండగా అనేకసార్లు చాలా తీవ్రంగా చర్చలు జరిగాయి. కానీ వాళ్ళమీద చర్యలు తీసుకోలేదు. చివరకు ఒకసారి గత ప్రభుత్వం స్థానికంగా సిటీలోవున్న పోలీసులపైన చర్యలు తీసుకోవడానికి పూనుకున్న సమయంలో మంత్రిగారికి వ్యతిరేకంగా అనేక కుట్రలు చేసి, ఆ పోలీసులు, ఈ గుండాలు మిలాఖత్ అయిన సంఘటనలు కూడా వున్నాయి. ఇదే సంఘటన గురించి ధరఖాస్తు యిస్తే తీసుకోలేదు. ఇది మామూలుగా పోలీసులు నిర్లక్ష్యం వహించడం వల్ల జరిగిందని నేను అనుకోవడం లేదు. వాళ్ళకు, ఈ జబ్బార్‌కు సంబంధం వుండబట్టే కావాలని ఈ ధరఖాస్తును ఒమిట్ చేసి, ఏ పోలీసు స్టేషన్‌లో కూడా తీసుకోకుండా చేసి, ఆ పిల్లలు చనిపోవడానికి కారణం, ఈ పోలీసు వ్యవస్థ అని నా అనుమానం. దీనిని పరిశీలించండి. ఏదో సస్పెండ్ చేస్తారు, ఆ తరువాత మరల వుండిపోతామనేది వాళ్ళకు అలవాటు అయిపోయింది ఈ విషయంలో న్యాయమైన విచారణ జరగాలి. అసలు జుడీషి

యల్ ఎన్‌క్వయరీ జరగాలి. పోలీసులు మీకు సేవకులు అనే బోర్డు హైద్రాబాద్ నగరంలో తీసిపారవేయండి. పోలీసులు అందరిని ఇక్కడనుంచి గ్రామాలలోకి తరిమెయ్యండి. గ్రామాలలోకి తరమడంలో కూడా సి. బి. ఐ. వాళ్ళను ఒక్కో పోలీస్ స్టేషనుకు ఒక్కొక్క సి. బి. ఐ. ని విచారకునిగా వెంటబెట్టి రక్షించండి. లేకపోతే మాత్రం ఈ పోలీసుల క్రింద ప్రజలు పనికిరాకుండా పోయి, అనేకమంది ఆడపడుచులు, పసిపిల్లలు బలైపోయే పరిస్థితి వున్నది. దీనిని సీరియస్‌గా పరిశీలించమని ముఖ్యమంత్రిగారికి ఆవేదనతో విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ జబ్బార్‌కు, పోలీసులకు సంబంధంవున్నది. మొత్తం గూండాలందరిని బైటకు లాగాలని మనవిచేస్తున్నాము.

شری محمد امان اللہ خان - جناب اسپیکر صاحب - سب کا بھی خیال ہے کہ پولیس کے ساتھ غنڈے ملے ہوئے ہیں - مجھے بھی اس تعلق سے صد فیصد اتفاق ہے اس لئے حیدرآباد نامی ایک روڈی شیٹر ہے

Police officials of the twin cities go to his house.

اسکے بعد اس کے صف تعلق سے دیکھنا چاہئے ۔ اسکے گھر میں وہو روزانہ پولیس آفیسرس ڈی ایس پی - اڈیشنل ڈی ایس پی - اے ایس پی - اڈیشنل اے ایس پی آتے ہیں - اسکے گھر میں بکرے کٹتے ہیں شراب اور بیر بہتے ہیں - اسکے ساتھ جو بھی پرسنل دشمنی ہے وہ سب کو گرفتار کروا رہا ہے اور شریف لوگوں کو بھی پکڑوا رہا ہے ۔ جو اس سے سیاسی دشمنی تھی - 8 روز ہوگیا ہے پولیس یہاں کے بچوں کو پکڑ رہی ہے -

50 సంవత్సరాల వాళ్ళను కూడా అరెస్టు చేసినారు. పోలీసులు కొడుతున్నారు.

శ్రీ టి. సీతారామ్ (ఆముదాలవలస) :- హైద్రాబాద్ నగరంలో ఎక్కువగా లాఅండ్ ఆర్డర్ సిచుయేషన్ సనత్‌నగర్ ఏరియాలో చెడుగావున్నట్లు కనబడుతున్నది. ఇది ఇండస్ట్రియల్ సెంటర్. ఆ తరువాత జనరల్ అడ్మిని స్ట్రేషన్ వున్న సనత్‌నగర్, సిటీ సర్కిల్‌లోకి మెర్జి చేశారు. మరి పోలీసు జూరీడిక్షన్ సనత్‌నగర్‌కు తీసుకువచ్చి ఈ సిటీ సర్కిల్‌లో పెట్టితే ఇలాంటి ఇన్సిడెంట్స్ జరగకుండా వాటిని అరికట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి వుందా? అలాంటి ఆలోచనలు ఏమైనా వుంటే మనవిచేస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు :- గౌరవ సభ్యుల సూచనలు ఎంతో శ్రద్ధగా పరిశీలిస్తామని ఘనవి చేస్తున్నాను.

RE : Beating of Mohd. Shafeequer Reham, Staff Reporter, Munsif Daily near Police Contral Roon, Hyd.

شری سلطان صلاح الدین اویسی - جناب اسپیکر صاحب - اس پہلو پولیس کے تعلق سے ہی بحث ہورہی تھی - بات یہاں تک بڑھ گئی ہے کہ پولیس کے لوگوں کو بھی مار پیٹ رہی ہے - ایک نوجوان لڑکا جو بہت ہی کمزور ہے حد ہوگئی کہ پولیس کنٹرول روم کے سامنے وہ بس میں سوار ہورہا تھا دو لوگ ایک اسکوٹر پر آئے اس کو مارپیٹ کر چلے گئے - اسکے بعد اس کا کوئی پرسان حال نہیں ہے مجھے یہ ایسا معلوم ہوتا ہے وہ لڑکا پولیس کے ایسے کیسس کی رپورٹنگ کرتا ہے جہاں گڑبڑ اور غنڈاگردی اور پولیس کے تمام کمزوریوں کو وہ پیپر میں شائع کرتا تھا اس لئے عمداً اس طریقہ کی حرکت کروائی گئی - یعنی اسکو پٹوایا گیا ہے - وہ آج تک سیریس پڑا ہوا ہے - میں چاہتا ہوں ان لوگوں کو سزا دی جانی چاہئے اور اسکی انکوائری ہونی چاہئے - اسکی انکوائری باہر کے آفیسر کے توسط ذریعہ کروائی جائیگی - تو بہتر ہوگا - اگر یہاں کے آفیسر کے ذریعہ انکوائری کرائینگے تو وہی بات ہوگی جو اردو میں ایک مشہور مثل ہے "چچا چور بھتیجہ قاضی" والی بات ہوگی ایسا مت کیجئے باہر کے لوگوں کے ذریعہ انکوائری کروائی جائے -

شری سید باقر آغا - اس سلسلہ میں مجھے اتنا ہی کہنا ہے جو مجھے معلوم ہوتا ہے اس رپورٹر کو جن لوگوں نے مارا پیٹا ہے وہ عموماً ٹاسک فورس والوں کے ساتھ رہتے ہیں - جو مخبری کا کام کرتے ہیں - اچھی طریقہ سے اسکی انکوائری کروائی جائے - ٹاسک فورس کے ساتھ رہنا اس رپورٹر کو مارنا کیا معنی ہے اگر ٹاسک فورس کے جو پولیس والے بھی شریک ہیں تو انکے خلاف سخت ترین کارروائی کرنا چاہئے -

شری خواجہ ابو سعید - جناب اسپیکر صاحب - یہ انتہائی بدبختانہ واقعہ ہے جس کیلئے آپ اور ہم یہاں پر بیٹھ کر غور کررہے ہیں - شفیق الرحمن رپورٹر کو اگر خود چیف منسٹر صاحب ملاحظہ فرمائیں میں آپ کو توسط سے کہونگا - بلکہ آپ غور کریں - چار چھ مار اگر اسکو زبردست پڑ جاتے تو وہ مرجانے والا لڑکا - بلکل منحنی لاغر نحیف اور ناتوان بچہ - ایک بہت ہی قابل لڑکا جو صحافت

RE : Beating of Mohd. Shafeequer Reham, Staff Reporter, Munsif Daily near Police Contral Roon, Hyd.

کو اخباروں میں شائع نہ کرنے دیں - جن میں پولیس کی کمزوریاں ظاہر ہوتی ہے اس لئے اس شخص کو مارا اور پیٹا جارہا ہے تو یہ انتہائی بدبختانہ بات ہے - میں کہونگا کہ ہر مرنے والے کو دیں - لیکن یہ لڑکا پیسہ والا نہیں ہے اسکو مارا پیٹا گیا ہے - یہ ایک معمولی قسم کا آدمی ہے یہ انتہائی غریب لڑکا ہے - ملک کیلئے اچھی خدمات کررہا ہے خاص کر آپ کے آندھرا پردیش کیلئے وہ اچھی خدمات پیش کررہا ہے - میں چاہونگا کہ اس لڑکے کیلئے چیف منسٹر ریلیف فنڈ سے کچھ رقم منظور کی جائے تاکہ وہ اپنا اعلاج کرواسکے - اس قسم کے واقعات کا اعادہ نہیں ہونا چاہئے پریس کا بڑا مقام ہے ہندوستان کے اندر خاص آندھراپردیش کو چاہئے اور یہاں کے مقامی لوگ اس بات کو سمجھیں کہ پریس کا کیا مقام ہے پریس کے ساتھ ایسا سلوک ہورہا ہے یہ بڑی مشکل کی بات ہے -

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన ఆరోపణలు, సూచనలు విన్నాను. ఎవరైనాసరే ఏదైనా అన్యాయం చేసినపుడు వదిలిపెట్టదం ప్రభుత్వ పరముగా జరగదని హామీ యిస్తున్నాను. ఆయన పబ్లిక్ గార్డెన్ బస్ స్టాప్ దగ్గర బస్ కోసం నిలబడివుండగా ఎవరో వచ్చి కొట్టారు అన్నారు. వెంటనే కంట్రోల్ రూమ్‌కి వెళ్ళి రిపోర్ట్ చేయగా ఎవరినైనా గుర్తించగలరా అంటే ఒకరిని మాత్రం గుర్తించగలమని ఆయనకు వున్న ఆనమాలు చెప్పారు. వెంటనే సైఫాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొన్నారు. ఈ విషయంలో విచారణ పట్టుదలగా జరుగుతుంది. గౌరవ సభ్యులు ఏమాత్రం అపనమ్మకం పెట్టుకోనక్కర్లేదు. సరియైన న్యాయ విచారణ జరిపిస్తాను.

جناب محمد امان اللہ خان - جناب اسپیکر صاحب یہ بڑی شرم کی بات ہے اس حکومت میں کسی کو شیلٹر نہیں ہے اسکے ساتھ پریس کی آزادی کو بھی ختم کیا جارہا ہے اس کا اصل واقعہ یہ ہے جو بنک کی ڈکیتی ہوئی - آپ اخبارات کو اٹھا کر پڑھئے یہاں کے کبھی بھی اخبار میں نہیں آیا نہ ہی تلگو اخبار، نہ ہی انگلش اخبار میں اور نہ ہی اردو اخبار میں - ہاں البتہ اردو کے ایک اخبار "منصف" میں یہ واقعہ ایک روز پہلے آیا تھا کہ بنک میں جو ڈکیتی ہوئی تھی اسکو معلوم کلیم کرلیا گیا کہ چنچل بستی میں الکزنڈر کے گھر سے 22 لاکھ روپیہ کا ٹرسٹ آؤٹ کرلیا گیا کہہ کر - یہ نیوز منصف اخبار کے رپورٹر مسٹر شفیق الرحمن نے دیا تھا - پولیس کے اعلیٰ عہدیدار کمشنر پولیس اور ٹاسک فورس نے شفیق الرحمن کو ڈرایا دھمکایا تھا کہ اس نیوز کو شائع نہیں کرنا چاہئے - پولیس کے افسوس نے یہ کہا کہ ہم چیف منسٹر کمیشن سے

They/said that Mohd. Shafeequer Rehman leaked out the loopholes of Bank deceity-that the deceit was traced out at Banjara Hills in Alexander's house. That is why they have taken revange. . because he is Reporter of'Munsif and publishing about the loopholes of transactions of liquor andthe corruption of liquor shops and about police officers. That is why, while he was coming after speaking with some two A. C. Ps.

క్రైమ్ స్టేషన్‌నుంచి బస్ స్టాప్ 10 అడుగుల దూరం లేదు. పోలీసు వారు సివిల్ డ్రెస్‌లో వచ్చి కొట్టారు. స్పెషల్ టాస్క్ ఫోర్స్ వారు వచ్చి కొడితే పోలీసుల చేతనే ఎంక్వయిరీ చేయిస్తాను అంటే ఏమి అనుకోవాలి? ప్రెస్‌కి ఫ్రీడమ్ లేకపోతే ఎట్లా ?

శ్రీ ఎన్. టి. రామారావు :- పత్రికా విధానానికి కేవలం దానిలో పనిచేసే విలేఖరికి సంబంధం లేదు. పత్రికా సిద్ధాంతాన్ని పత్రిక వ్రాస్తూ వుంటుంది. పత్రికకు, మిగతా డిపార్టుమెంటుకు సంబంధించిన విషయం. కాని ఒక విలేఖరిని కొట్టడం జరగని విషయం.

శ్రీ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట) : జరిగింది. ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ ఎన్. టి. రామారావు :- ఏమైనప్పటికి న్యాయవిచారణ జరుగుతుంది. ఎవరినైనా గుర్తుపడతారా అంటే గుర్తుపట్టలేను. ఒకరిని మాత్రం గుర్తు పడతాను అని ఆనమాలు చెప్పారు. దానిమీద విచారణ జరుగుతోంది. న్యాయ విచారణ జరుగుతుంది. ప్రభుత్వ పరముగా న్యాయము చేస్తాం.

329. Re. Old rates for eatables in the Hotels including new and old M. L. As., Hostels-

శ్రీ ఎస్. వెంకటరత్నం (గుంటూరు-2) :- అధ్యక్షా, హోటల్స్‌లో సామాన్యులు వాడే కొన్ని తినుబండారాలపైన రేట్లు తెలుగుదేశం ప్రభుత్వం తగ్గించినది అని ప్రజలు ఎంతో సంతోషించారు. ప్రభుత్వాన్ని అభినందించారు కూడ. ఇదే పని ఇంతకుముందున్న ప్రభుత్వం ప్రయత్నంచేసి చేయలేకపోయింది. కాని ఈ ప్రభుత్వం చేసింది. హోటల్స్ వారంతా మొండిగా స్ట్రయిక్ చేసి ప్రభుత్వంపైన ఎదురు తిరిగినా కూడ ఈ ప్రభుత్వం గట్టిగా నిలబడినందున స్ట్రయిక్‌ని కాల్ ఆఫ్ చెవ్యా చేస్తామన్నారు అంతవరకు పాతరేట్ల ప్రకారమే అమ్ముతామని ప్రకటించారు. ప్రభుత్వం చేసిన మంచి పని ప్రజలకు అందకుండా పోతోంది. హోటల్స్‌వారికి కొన్ని

టైమింగ్స్ యివ్వడం జరిగింది. ప్రభుత్వ రేట్లు ఎప్పుడు వర్తిస్తాయనేదానికి టైమింగ్స్ యివ్వడం జరిగింది. ప్రభుత్వం యిచ్చిన టైమింగ్స్‌లో హోటల్స్ వారు కొన్ని ఎత్తుగడలు వేస్తున్నారు. 2, 3 ప్రభుత్వ ధరల బెంచీలు అని పెడుతున్నారు. ఆ బెంచీలలోకి వెళ్ళి కూర్చుంటే సర్వీస్ వుండదు. కూర్చోండి, సర్వ్ చేస్తాము అని కాలయాపన చేస్తున్నారు. వచ్చినవారు ఎక్కువసేపు కూర్చోలేరు కదా. ఈ విధంగా ప్రభుత్వ ఆర్డరును డిఫీట్ చేయడానికి హోటల్స్‌వారు ప్రయత్నం చేస్తున్నారు. 3 స్టార్ హోటల్స్‌ని దీనినుంచి ఎగ్జంప్ట్ చేశారు. ఆర్. టి. సి. కాంటీన్స్ సామాన్యులు వాడే కాంటీన్స్.

దీనికి కూడా ఎగ్జమ్షన్ యిచ్చారు. మొన్న బెజవాడ వెడుతూ సూర్యాపేటలో ఆర్. టి. సి. కాంటీన్‌లోకి వెళ్ళాను. అక్కడ మామూలు రేట్లకే అమ్ముతున్నారు. ఆర్. టి. సి. కాంటీన్ కాబట్టి వారిష్టమువచ్చినట్లు అమ్ముకోవచ్చును అన్నారు. ఇండియా కాఫీ హౌస్‌వారు వారికి వర్తించదు అంటున్నారు. ఇక ఎవరికి వర్తిసుందో అర్థము కావడంలేదు. కొద్దిమందికే వర్తిస్తుంది. వారు కూడ అమలుచేయడం లేదు. కొన్ని టైమింగ్స్ పెట్టుటవల్ల ఆ టైమింగ్స్‌లో సర్వీస్ జరగడం లేదు. కొన్ని హోటల్స్, వారు చాల చులకనగా హేళన చేస్తున్నారు ఎన్. టి. ఆర్ కాఫీ కావాలా, మా కాఫీ కావాలా అని అడుగుతున్నారు. ప్రభుత్వ విధానం మంచిది, సామాన్యులకు ఉపయోగపడుతుంది అనుకొన్నపుడు సరియైన అజమాయిషీ లేకపోతే ఈ సదుపాయాన్ని కాగితముపైనే అందించినట్లు అవుతుంది. సామాన్యుల ఉపయోగము కోసము చేసినట్లు కాదు.

శ్రీ బి. నమ్మయ్య :- అధ్యక్షా, ఈ మధ్య హోటల్ యజమానుల సమ్మె సందర్భంలో ముఖ్యమంత్రిగారు శాసనసభలో ఒక ప్రకటన చేస్తూ హోటల్ యజమానులు తమంతట తాము చర్చలకు వస్తే వారితో మాట్లాడుటానికి తమకు అభ్యంతరం లేదని తెలిపారు, ఇది ప్రజలందరకూ సంబంధించిన సమస్య కనుక వారిని పిలిచి మాట్లాడాలనే సాంప్రదాయాన్ని పాటించలేక పోయారు. వారి చేతుల్లో వున్నది వారు చేస్తే తన చేతుల్లో వున్నది తాను చేస్తానన్న ధోరణిలోని ప్రవర్తించి తమ ఇబ్బందులేమిటో చెప్పుకునే అవకాశం వారికి ఇవ్వలేదేమోననిపిస్తున్నది. నిత్యఅవసర వస్తువుల ధరలు పెరిగాయి కనుక ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు వప్లయి చేయలేము అన్నవాదం వారిలో వుంది. ఈనాడు హోటళ్ళలో మీకు స్పెషల్ ఇడ్లి కావాలా, లేక అన్నగారి ఇడ్లి కావాలా అని అడిగే పరిస్థితి వుంది. అన్నగారి ఇడ్లి తినేటట్లు వుండటం లేదు. అన్నగారి ఇడ్లీ అంటే ఇదా అని ప్రజలు అనుకుంటున్నారు. అందువల్ల ముఖ్యమంత్రిగారికి అపఖ్యాతి వస్తున్నది. హోటల్ యజమానుల ఇబ్బందులు తెలుసు

కోకుండా వారికి తెలుపుకునే అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించింది అనే అప్రతిష్ఠ ప్రభుత్వానికి వచ్చింది. ఈనాటికైనా హోటల్ యజమానులను పిలిచింది నిత్యవసర వస్తువులను వారికి సబ్సిడి ధరకు ఇప్పించి వారిలో ఒక అంగీకారానికి రావాలని మనవిచేస్తున్నాను. స్పెషల్ ఇడ్లీ, అన్నగారి ఇడ్లీ అనే విచక్షణలేకుండా వుండేటట్లు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం మంకు పట్టుదలతో వుండకుండా వారితో సంప్రదింపులు జరపటానికి ముందుకు వచ్చి ఈ సమస్యను పరిష్కరించి ప్రజలందరకూ ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యా నాయుడు :- అధ్యక్షా, ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు, చట్టాన్ని అమలు చేసేటప్పుడు దానిలోని సాధక బాధకాలను ఆలోచించాలి. గత పర్యాయం వారిని పిలిచి మాట్లాడండి అన్ని మేము చెబితే నేను మాట్లాడటానికి సిద్ధంగా వున్నానని ముఖ్యమంత్రిగారు చెప్పారు హోటల్‌వారు నా దగ్గరకు వచ్చారు. మీరు ప్రిస్టేజికి పోకుండా ముఖ్యమంత్రిగారితో మాట్లాడండి అని నేను వారికి చెప్పాను. వారు చివరకు సమ్మె విరమించారు. కాని జరుగుతున్న పరిస్థితులు చూస్తుంటే బాధాకరంగా వుంటున్నది. ప్రతి హోటల్‌లోనూ రెండు భాగాలు చేసి ఒక భాగంలో ప్రభుత్వ రేట్లు అని పెట్టి ప్రజలు తినలేని పదార్థాలు పెట్టడం దురదృష్టకరం. ఈనాడు రేట్ల విషయంలో ప్రభుత్వం పునః పరిశీలించవలసివుంది. ప్రభుత్వం చెప్పిన రేటుకు ఇడ్నీ, చట్నీ, సాంబారు ఇవన్నీ ఇవ్వడం సాధ్యంకాదు. ఇవన్నీ ఇవ్వకుండా వుండటం గ్రామాలలో సాధ్యం కాదు. ఇవన్నీ ఇవ్వకపోతే గ్రామాలలో సాధ్యం కాదు. ఇవన్నీ ఇవ్వకపోతే గ్రామాలలో వ్యాపారం సాగదు. లిమిటెడ్ అంటే గ్రామాలలో ఎవరూ హోటళ్ళకు వెళ్ళరు.. నగరాలలో స్టార్ హోటళ్ళలో దీనికి అదే ప్రత్యేక రేటు అని వసూలు చేస్తారు. చట్టం చేశాము, మాకు ఇష్టమైనట్లు అమలు చేస్తాము అని అనుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని మనవిచేస్తున్నాను. ఎమ్. ఎల్. ఎ. క్వార్టర్స్, ఆర్. టి. సి. క్యాంటీన్స్‌లలో ఎగ్జెమ్షన్ ఇచ్చామంటున్నారు. ఏ హోటల్‌లో అయినా రెండు వెరైటీలు ఇవ్వకూడదని ఆదేశాలు ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారు ఫిక్స్ చేయని సమయంలో వారికి ఇష్టమైన రేట్లకు అమ్ముకోమనండి కాని ఫిక్స్ చేసిన సమయంలో ఒకటే వెరైటి వుండేటట్లు చూడండి. వారిని పిలిపించి మాట్లాడండి. రెండు రేట్లు పెడితే చర్యలు తీసుకుంటామని చెప్పండి. అలాగే రేట్లు కూడా రివ్యూ చేయండి. 50 పైసలకు రెండు ఇడ్లి, చట్నీ, సాంబార్ ఇవ్వడం కష్టం. ప్రభుత్వం నిర్ణయించిన ఇడ్లీని తారకరామా ఇడ్లీ అని అంటున్నారు. తరకలు తరకలుగా వుంటున్నది. ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని అపహాస్యం చేసే పద్ధతిలో వుంది. తెలుగుదేశం పార్టీ ఇడ్లి

అని హేళన చేసే పరిస్థితి వుంది. అందువల్ల రేట్లు పునఃపరిశీలించి గంటల విషయం లోని సడలింపు ఇచ్చి ఇది సరిగా ఇంప్లిమెంట్ అయ్యేటట్లుగా ఏమి చర్యలు తీసుకుంటారో ముఖ్యమంత్రిగారు వివరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను అవగాహన చేసుకున్నాను. ఇది పేదవారికి సంబంధించిన సమస్య. అందుకని దైనందిన కొన్ని ఫలహారాల విషయములో - సామాన్య మానవుడికి యీనాడు హోటల్‌కు వెళ్ళి టిఫిన్ చేయడం అనే అలవాటు అయిపోయింది, ఆ అలవాటు అయినంతమాత్రానా భరించరానటువంటి ధరలు పెట్టడం బీదవారికి ఏ మాత్రం చేయక పోవడం మంచిది కాదనే వుద్దేశముతో-ధరలు నిర్ణయించి పేదవారి సంక్షేమం కొరకు నిర్ణయించిన కార్యక్రమం తప్ప ఎవరిని హరాస్ చేయాలని కాదు.అందుకని హోటళ్ళ వారిని పిలిపించి చెప్పడం జరిగింది. ఈనాడు ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అమలు చేస్తూ 145 కోట్లు సబ్సిడి యివ్వవలసి వస్తున్నది, పేద ప్రజలకు సహాయం చేయాలనే సిద్ధాంతముతో మా ప్రభుత్వం యిది చేస్తున్నదని వారికి మనవి చేశాను, కొన్ని నేతి ఫలాహారాలు మసాల దోసలు పెద్ద సంపన్నులు తినే ఆహారపదార్థాల గురించి మేము అడుగడం లేదు, వాటికి కావలసిన న్యాయమైన ధరలు నిర్ణయించుకోండి, కాని మా ప్రార్థన ఏమంటే, బీద ప్రజానీకమును గమనించడం మీ ధర్మం, కొంత నష్టపడవలసిన అవసరం వచ్చినప్పుడు మిగతా దాని విషయములో చూచుకోండి గాని బీద ప్రజల విషయములో నిజం తెలుసుకొని ప్రభుత్వముతో సహకరించుమని వారిని ప్రాధేయపడుతూ కోరడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పిందే నిజమైతే అన్న ఇడ్లి మామూలు యిడ్లీ అని అమ్మడం మొదలుపెడితే శోచనీయమైనటువంటి విషయం, యిది ప్రజాద్రోహం అవుతుందని మనవి చేస్తున్నాను. దాని విషయములో శ్రద్ధ తీసుకుంటున్నాము. వారికి చెప్పాను, కావాలంటే తరువాత యీ విషయములో ఒకసారి పునరాలోచన చేస్తామని వెంటనే యీ విషయాన్ని అంగీకరించి సమ్మెను విరమిస్తున్నందుకు మిమ్ములను అభినందిస్తున్నానని చెప్పాను. కాక పోతే పదిహోటళ్ళవారు ఎవరైతే నాయకులుగా వచ్చారో వారుయిప్పటికి కూడ తెరువకుండా వున్నారు, అది శోచనీయమైనటువంటి దురదృష్టకరమైనటువంటి విషయము. వారే నాయకులుగా వచ్చారు, మిగిలినవారు హోటళ్ళను తెరిస్తే వారు తెరవకపోతే ప్రజల అవసరాలకు యిబ్బంది కలుగజేస్తున్నారని ప్రభుత్వం భావిస్తున్నదని సభవారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. అటువంటి విధానం మంచిది కాదు. సమాజపరమైనటువంటి సంక్షేమానికి ప్రభుత్వం వుద్దేశించినప్పుడు కొంత అయినా సహకరించడం సహాయాన్ని అందించడం దానికి ఒక మార్గాన్ని ఆలోచించడం వారి ధర్మం తప్పు, వారి

ప్రతినిధులుగా వచ్చి వారి హోటళ్ళే మూసివేస్తే, మిగతావారు తెరుస్తూ వుంటే, ఇంకా దాని గురించి వారు ఆలోచిస్తామనడం కేవలం ప్రభుత్వ విధానానికి ఎదురు దెబ్బ తీయడముగా ప్రభుత్వం భావిస్తున్నదని మనవి చేస్తున్నాను. ఏమైనప్పటికీ యీ ప్రభుత్వం మాత్రము బీద ప్రజలకు కావలసిన మిగతా అవసరాల విషయములో ఏ విధంగా శ్రద్ధ తీసుకుంటున్నదో అదే విధంగా తక్కువ ధరలకు అందించవలసిన అవసరం ఎంతైనా వుంది, లేనివారికి తృప్తి కలిగించడం ప్రభుత్వ ధర్మంగా భావిస్తున్నదని మనవి చేస్తున్నాను. ఇండియా కాఫీ హౌస్‌లో యీ సిద్ధాంతం అమలు పరచడం లేదన్నారు. అది గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్యవస్థ. వారి అనుమతి కొరకు జాబు వ్రాయడం జరిగింది. వారి వుత్తర్వుల కొరకు ఎదిరి చూస్తున్నారు. ఆర్. టి. సి. క్యాంటీన్‌లో అమలుపరచడం జరుగుతుంది, వారు ఎగ్జంప్ట్ చేయబడలేదు. ఎప్పటికప్పుడు యీ విషయములో శ్రద్ధతో గమనిస్తున్నాము. ఏదైనా అవసరం వచ్చినప్పుడు పునరాలోచన చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంటుందని వారికి మనవి చేసి వున్నాను. ప్రజా సంక్షేమానికి సంబంధించిన విషయములో కొంత అయినా స్వంత లాభం మానుకొని ప్రభుత్వంతో సహకరించాలని మరొకసారిగా హోటల్ యజమానుల బృందం వారికి యీ సభ ద్వారా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- ఇష్యూను సెటిల్ చేయడానికి ప్రయత్నం చేయాలి. ముఖ్యమంత్రిగారు మనవి చేసినట్లుగా స్వంత లాభం కొంత మానుకొని దేశం కొరకు పాటుపడాలనేది వుంటే యీ సమస్య ఉత్పన్నం అయ్యేది కాదు. సమస్య ఏమంటే, ఇవాళ ఎవరైతే దీనిని అమలుపరచలేదో వారిని డిస్కషన్ టేబులు వద్దకు రప్పించి వున్న డిఫికల్టీస్‌ను వర్కవుట్ చేసి పరిష్కారమార్గం ఆలోచించి అమలు పరచడానికి చర్య తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు, కొంత మంది అమలు చేయడం లేదని పత్రికలు చెబుతున్నారు, నిజంగా శోచనీయం అన్నారు. మీకు యిన్ఫర్మేషను రాలేదా ? ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా ఒక హోటల్‌లో రెండు వెరైటీస్ పెట్టకుండా మీరు చెప్పినట్లుగా ఒకే వెరైటీ పెట్టి అమలు చేస్తున్నారా ? మీకు ఆ యిన్ఫర్మేషను ఎందుకు రాలేదు ?

Every hotel is running two varieties·

వారి ధైర్యం ఏమిటో ధీమా ఏమిటో అర్థం కావడం లేదు. ప్రతి హోటల్‌లో యిదే పరిస్థితి ఏర్పడింది. దానిని ఏ విధంగా పరిష్కరిస్తారు. ముఖ్యమంత్రిగారు నేను, మాట్లాడడానికి సిద్ధంగా వున్నానంటున్నారు.

I am informing, Sir, that some of the hotel owners closed their hotels.

ప్రభుత్వం వెంటనే వారిని పిలిచి రేట్సు విషయములో అమలుపరుస్తారా, పట్టుదలకు పోయివారు దెబ్బ తినడమా మనం దెబ్బ తినడమా అనే వుద్దేశం కాదు, యిద్దరికి ఆమోదయోగ్యంగా ప్రజలకు అనుకూలంగా వుండే వయా మీడియా పద్ధతిలో రేట్సు రివైజ్ చేసి వెంటనే వాటిని స్ట్రిక్ట్‌గా అమలు చేయడానికి ప్రయత్నిస్తారా? ఇడ్లిని సాంబారులో ముంచి చూస్తే తెల్ల యిడ్లి తెల్లగానే వుంటున్నది. రంగు కూడ మార డం లేదు, వాసన ఎలాగో వుండడం లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :- గౌరవసభ్యులు చేసిన ఆరోపణల వల్ల తెలుస్తు న్నది ఏ విధంగా మోసం జరుగుతున్నదో, ఎవరిని మోసం చేస్తున్నారంటే సామాన్య మానవులను మోసం చేస్తున్నారు. ఇటువంటి దగా విధానాన్ని మాత్రం ప్రభుత్వం సహించదని వారికి సవినయముగా తెలియజేస్తున్నాను. కంజ్యూమర్స్ సొసైటీస్ వున్నవి, వారు ఎప్పటికప్పుడు నాణ్యత చూస్తున్నారు, అలాగే వెయిట్స్ అండ్ మెజర్స్ వారు తూకం చూస్తున్నారు. ప్రభుత్వం సాధ్యమైనంతవరకు శక్తి వంచన లేకుండా యిటువంటి చర్యను నిరోధించడానికి ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తు న్నాను. వారు ప్రభుత్వానికి సహకారం అందించాలని యిందాక మనవి చేశాను. ఈ విషయాన్ని ప్రత్యేకంగా హోటల్‌వారు గమనిస్తారని ప్రభుత్వ వుద్దేశాన్ని వారు అవ గాహన చేసుకుంటారని మీ ద్వారా వారికి గుర్తు చేస్తున్నాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :- అధ్యక్షా, ఈ యిస్యూ వచ్చినప్పుడు చాలా మంది మిత్రులు మాట్లాడినా నేను మాట్లాడలేదు. నిజంగా ముఖ్యమంత్రిగారు ఒక సదుద్దేశ ముతో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రేట్సు తక్కువ చేయడం వారిని పిలి పించి చెప్పడం, అంతవరకు హర్షదాయకం, సంతోషం, కాదనలేము. కాని ఒక బాధాకరమైనటువంటి విషయం ఏమంటే ప్రభుత్వం వద్ద వుండే హంగులను దృష్టిలో పెట్టుకొని యీ కార్యక్రమం చేపట్టి పకడ్బందీగా అమలుపరచగలిగితే నిజంగా ప్రజ లకు లాభం కలిగేది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఆవేశపూరితంగా చెప్పినట్లుగా హోటలు యజమానుల వగాకోరుతనమును లొంగదీయడానికి ప్రభుత్వములో శక్తి వున్నప్పుడు చేస్తే సంతోషం, వారు సదుద్దేశముతో చేశారు నిత్య అవసరాలకు ప్రజలు బాధపడుతున్నారని. నేను ఉదయం 7 గంటలకు హోటల్‌కు పార్శల్ కొరకు పంపిస్తే -ఎవరోవస్తే-యిక్కడ యివ్వడం లేదు అన్నారట, నేను ఎప్పుడూ హోటల్‌కు వెళ్ళ లేదు, నేను తినలేదు. ఎంతో మంది గౌరవసభ్యులు వారి అనుభవాలు చెబుతున్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పకడ్బంధీగా యిన్‌ఫ్రాస్ట్రక్చర్ వున్నప్పుడు వారిని లొంగదీసి ప్రజలకు లాభం కలగజేయాలి, లేకపోతే ఏదైనా పే అవుట్ చూడాలి. ప్రిస్టేజ్‌క్వశ్చన్‌గా తొందరపడి పరిష్కారం చేయలేము. ఏ ప్రజాసంక్షే

మాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలను కుంటున్నారో ఆ సౌకర్యాలు కల్పించపోగా నిజంగా బాధ కలిగించినవారము అవు తాము, అందుకని ప్రభుత్వం మీద బాధ్యత వుంది. మనం చెప్పేది అమలుపరిచే శక్తిసామార్థ్యం పకడ్బంధీగావున్నప్పుడు యిటువంటి రిఫార్మ్సు చేపట్టడం సంతోషం. వారు నన్ను అపార్థం చేసుకోకూడదు, ఒక విషయం చెబుతున్నాను. బజార్లో వున్న మాట. సినిమా టిక్కెట్టు రేట్లు మాత్రం పెంచగలిగారు గాని హోటల్ రేట్లు దించగలిగారని, ఎవరో హోటల్ యజమానులు యీ స్లోగన్ లేవదీసి వుండవచ్చు. అందుకని మనం చేసే ప్రతీది సమగ్రదృష్టితో అందరిని ఒకే దృష్టితో చూద్దామనే క్రిడిబిలిటీస్ ఎస్టాబ్లిష్ చేసుకొని మనకున్న యిన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో పగడ్బంధీగా అమలు చేయగలిగితే సంతోషించవలసిన విషయం. వారు చిత్తశుద్ధితో చేశారు గాని అమలులోకి వచ్చేసరికి ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారని చెబుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :- గౌరవ అపోజిషను నాయకులు శ్రీ మదన్ మోహన్‌గారు చెప్పినదానితో ఏకభవిస్తున్నాను. ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైనటు వంటి విధానాలను తీసుకువస్తున్నప్పుడు వాటిని ఖచ్చితంగా అమలు పరచగలమనే నమ్మకముతో యీనాడు తీసుకువస్తున్నాము. అమలుపరచడములో ఏ మాత్రము వెను కాడదు యీ ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందని, దాని విషయములో కట్టు దిట్టంగా చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటరత్నం :- అధ్యక్షా, ఈ రిస్ట్రిక్షను పెట్టడం హోటల్స్‌వారికి యిష్టం లేదనేది అందరికి తెలిసిన సంగతే. దానిని అమలు చేసేప్పుడు చీమ దూరే సందు యిచ్చినా దానిని వారు దుర్వినియోగం చేసుకుంటారు. ఇప్పుడు అదే జరుగు తున్నది. మనం టైము రిస్ట్రిక్షన్సు పెట్టాము. ఎందుకు పెట్టాలి? ఆర్టికల్స్ మీద రిస్ట్రిక్షన్సు పెట్టాము, ఆర్టికల్స్ యీ రేటుకు అమ్మాలని కాని మార్నింగ్, యీవి నింగ్ అమ్మడం లేదు. మధ్యాహ్నం చేస్తున్నారు. వారి రేట్స్‌కే అమ్ముతున్నారు. అందుకని ఆ రిస్ట్రిక్షన్సు వుండకూడదు. ఆర్టికల్స్ మీద రిస్ట్రిక్షన్సు తప్ప టైము అనేది తీసివేయాలి. ప్రతి హోటల్‌లో వైట్ అండ్ బ్లాకు అని సెగ్రిగేషన్‌లాగా రెండు విధాలా, యిది ఎన్. టి. ఆర్ సెక్షను, యిది ఓపెన్ సెక్షను అని చెబు తున్నారు. ఎందుకు యింత బాధతో చెబుతున్నానంటే, బజార్లో అల్లరిపాలు అవుతు న్నాము, చులకన అయిపోతున్నాము. కాబట్టి ఆ రిస్ట్రిక్షను వుండకూడదు. మనం చెప్పిన ఆరు ఆర్టికల్స్‌ను సాయంత్రం గాని, మార్నింగ్ గాని ఎప్పుడు అమ్మినా యీ రేట్లుకే అమ్మితీరాలి, ఆ విధంగా అమలు చేయాలి.

వెయిట్స్ అండ్ మెజర్స్ వారు చూస్తున్నారు అన్నారు. వారు యే ప్రాంతానికి వెళ్ళడం లేదు. కాబట్టి వారికి స్ట్రిక్ట్‌గా యినస్ట్రక్షన్స్ యివ్వవలసిన అవసరం ఉంది. దీనిని వెంటనే అమలు చేస్తేనే మనకు బజారులో పరువు దక్కుతుంది. లేకపోతే అనవసరంగా హేళనకు పాలవుతామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :- గౌరవసభ్యులు వెంకటరత్నం గారు సూచన చేశారు. ఆ విషయాలు ఆలోచిస్తానని వారికి మనవిచేస్తున్నాను. ఏదయినప్పటికి యిది సామాన్య జనానికి సంబంధించింది. ప్రజాశక్తి చాలా బలమైనదని నా విశ్వాసం.

## ANNOUNCEMENTS

Sri K. Narasimha Reddy and Smt. S. Uma Devi, MLAs

re : Joining in the National Democratic Party.

MR. SPEAKER : I am to announce to the House that I have received the following letters from Sri K. Narasimha Reddy, M L.A. and Smt S. Uma Devi, M.L.A.

"Sir, I, K. Narasimha Reddy, have joined "National Democratc Party" under the Leadership of Dr. M. Channa Reddy on 26th February, 1984.

Hence, it is requested that I may be allotted a seat in the Legislative Assembly accordingly.

Yours sincerely,
Sd. K. Narasimha Reddy."

"Sir, I, S. Uma Venkat Ram Reddy have joined "National Democratic Party" under the Leadership of Dr. M. Channa Reddy on 26th February, 1984.

Hence, it is requested that I may be allotted a seat in the Legislative Assembly accordingly

Yours sincerely,
Sd. S. Uma Devi."

Separate seats will be allotted to them.

SRI A. MADAN MOHAN : When Mr. Omkar has requested that he should be alloted a separate seat in the name of his Party, you have not agreed. You have not agreed to recognize his party. Here, you are saying that they can sit separtely.

MR. SPEAKER : I only read out the letters. I did not recognize the party.

SRI A. MADAN MOHNA :- Are you treating them as Independents ?

MR. SPEAKER :- Yes. They only asked for allotment of separate seates.

శ్రీ ఎం. ఓంకార్ : పాయింట్ ఆఫ్ ఆర్డరు సార్. ఫ్రీడమ్ ఆఫ్ అసంబ్లీ అనేది ఒక నేచురల్ రైట్. ఈ నేచురల్ రైట్ డెమక్రసీ యేర్పడక ముందు నుంచి, కాన్‌స్టిట్యూషన్ అమలులో లేక ముందు నుంచి ప్రపంచమంతటా ఉంది. డెమక్రటిక్ వ్యవస్థలు యేర్పడిన తర్వాత, కాన్‌స్టిట్యూషను యేర్పడిన తర్వాత యీ కాన్‌స్టిట్యూషన్‌లో యీనేచురల్ రైట్‌నుకూడా యిన్‌కార్పొరేట్ చేయడం జరిగింది. అదీ విధంగా మన ఇండియన్ కాన్‌స్టిట్యూషన్‌లో ఫ్రీడమ్ ఆఫ్ అసంబ్లీ ....

మిస్టర్ స్పీకర్ ? ఆ ప్రిసిడెంట్స్, ఆ ప్రొసీజరు యేమిటో చూపించండి.

I will give ruling

అనిచెప్పినాను.

re : apprehension of two visitors on 20th and 28th February,

1984 in the A. P. Legislative Assembly.

. MR. SPEAKAR : "I am to announce to the House that two incidents of visitors (who are guests Hon. Members) carrying knives in their pockets have been brought to my notice on 20th &28th February, 1984 the requisitions of of which were signed by Sri K. Subba Rao, MLA , and Sri M. Omkar, MLA respectively. After verification of the anticidents the two persons who were apprehended were let off with a warning. If any person is found with such dangerous weapons or any other prohibited materials with him in future, he will be punished with imprisonment for not less than 15 days.

I therefore appeal to all members to sign the application forms only to the known persons with care and caution and that too, one pass per day as far as possible, in order to avoid recurrence of such incidents in future, I seek the whole hearted co-operation of the Hon'ble members in this regard keeping in view to the safety and security in this August House".

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- తమరు అట్లా స్ట్రిక్ట్ చేయడం బాగానే ఉంది. అట్లాగే సభ్యులను బాధ్యత కలిగి తెలిసిన వారికి సంతకం చేయమనడం బాగానే ఉంది. కాని యీ ఒకటికి రెస్ట్రిక్ట్ చేయడంలో అర్థం చేసుకోలేకుండా ఉన్నాము.

మిస్టర్ స్పీకర్ :- లిమిట్ చేద్దామని.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ఈ రెండేసి యివ్వడం అనేది పూర్వం నుంచి ఉంది. అప్పుడున్న గేలరీసే ఉన్నాయి. దీనిలో మార్పు లేదు. అప్పుడు రోజు అంతా ఎతా చేసే వారు. ఇప్పుడు గంటకు ఒకసారి అనేది మారుస్తున్నారు. ఆ రకంగా ఉండడం వల్ల యెక్కువ మందిని ఎలౌ చేయడానికి అవకాశం ఉంది. ఇప్పుడు తమరు ఆ ఒకటికి స్ట్రిక్ట్ చేయవద్దు. బాగా గుర్తించిన వారికే సంతకం చేయమనండి.

MR. SPEAKER : Members should own their responsibility. one or two visitors they can send.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- సభ్యులు ఎవరు సంతకం చేసినా, యెవరయితే ఆయుధాలతో కాని, యితరత్రా కాని వస్తారో వారే బాధ్యత వహించాలనేటటువంటిది నిర్ణయించండి.

మిస్టర్ స్పీకర్ :- ఓ. కె.

శ్రీ ఎం. ఓంకార్ :- మొన్న నేను సంతకం పెట్టిన వ్యక్తి దగ్గర ఒక చాకు ఉండడం జరిగింది. ఆ విషయంలో అన్ కండిషనల్ గా సభకు క్షమాపణ చెప్పుకుంటున్నాను. కాని యిది యాదృచ్ఛికంగా జరిగింది. ఆ వ్యక్తి గూండాల ప్రాంతం నుంచి హైదరాబాదు మెదక్ జిల్లా నుంచి అడుగడుగున అతనికి ఉన్నటువంటి ప్రమాదం వల్ల అతను ఆ చాకును తీసికొని వచ్చినాడు. నేను యెప్పుడయితే బస్సు ఎక్కుతున్నానో అతను అప్పుడే వచ్చినాడు. అతని దగ్గర యేమైనా ఉన్నాయా అని నేను అడుగలేదు. అతను చెప్పలేదు. యాదృచ్ఛికంగా జరిగింది. ఏమైనా బాధ్యత వహించి, నేను వానిని విచారించవలసి ఉండే. అది జరగలేదు. కనుక నేను క్షమాపణ చెప్పుకుంటున్నాను. ఈ ప్రేక్షకుల విషయంలో సభ్యులకు బాధ్యత అప్పగించండి. ఎవరయితే సంతకం చేస్తున్నారో వారి దగ్గర యేది ఉన్నప్పటికీ వారిదే బాధ్యత.

MR. SPEAKER : As I said earlier, the Mumbers should own their responsibility. But we must also restrict the number of visitors

శ్రీ ఎం. ఓంకార్ :- ఆ విధంగా తమరు రెస్ట్రిక్ట్ చేస్తే, ఉదాహరణకు నా నియోజకవర్గం నుంచి యిక్కడకు 200 మైళ్ళు దూరం నుంచి రాకరాక ఐదుగురు వచ్చారనుకుంటే వారికి మేము పెట్టేది యేమీ లేదు. కనీసం అసెంబ్లీని, మంత్రులను చూపించినామనే సంతృప్తి తప్ప అంతకన్నా వారికి పెట్టేది లేదు.

MR. SPEAKER : Members should restrict the visitors.

శ్రీ ఎం. ఓంకార్ : ఇది సాధ్యం కాని విషయం. ఇది చాలా యిబ్బంది అవుతుంది. నా కొరకు అయినా వినండి. బహుళ ఎక్కువమంది సభ్యులు ఉన్నపార్టీ వారి అయితే అది సరిపోతుంది. కాని నాబోటి ఒంటరిగా ఉన్న పార్టీ వారి నుంచి యెంతమంది సంతకాలు తీసుకోగల్గుతారో ఆలోచించాలి. తమరు ఒక్కొక్కరికి ఒక ఒక గంట టైము యిస్తున్నారు. ఆ రకంగా చేయడం వల్ల రెండు గంటలు దాటిన తర్వాత గేలరీ చాలవరకు ఖాళీ అవుతుంది. కనుక అట్లా కాకుండా కొంత ఫ్లెక్సిబుల్‌గా ఉండడం మంచిది కాదు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- ఒక సభ్యునికి ఇద్దరు విజిటర్స్‌ను ఎలౌ చేసే పద్ధతి యిదివరకు ఉన్న పద్ధతే కాని యిప్పుడు సమస్య యేమిటంటే బయటనుంచి వచ్చేవారిని చెక్ చేసి సభలోపలికి పంపించడంలో తప్పు లేదు. లోక్‌సభలో జరుగుతున్న పద్ధతి కూడా అదే. ఇక్కడ కూడా అదే యేర్పాటు చేసినాము. మొన్న హవుస్‌లో గొడవ చేయడం యెందుకు, మంచిది కాదని చెప్ప లేదు. నేను యిక్కడకు వస్తూ ఉంటే ఒకతను కనపడి నమస్కారం అని నన్ను కౌగిలించుకున్నాడు. ఎవరో తెలిసినవారు కదా అని అనుకుంటే, వెంటనే అతను జేబులో పెట్టుకున్న కత్తి పొడుగుగా ఉండి అది నా ప్రక్కకు తగిలింది. ఏమిటిని జేబులో పెట్టుకున్నానని అడిగితే ఊర్లో గొడవలు ఉన్నాయి, కత్తి తీసికొని వచ్చినానని అన్నాడు. మొదటి రోజున దీనిని అంత సీరియస్‌గా తీసికోలేదు. ఎందుచేతనంటే మన మీద యెవరు ప్రయత్నం చేస్తారు, ఒకవేళ చేసినా మనము చేయగల్గిందేమి ఉందని, బయట అయితే జాగ్రత్తగా ఉంటాము. శాసనసభలో కాబట్టి కాస్త ఆదమరచి తిరుగుతూ ఉంటాము. కనుక యీ శాసన సభా ప్రాంగణంలోకి యెవరు వచ్చినా ఆ ఎంట్రెన్స్‌లో యెక్కడయితే పాస్ యిస్తున్నామో అక్కడనే మెటల్ డిటెక్టర్‌తో చెక్ చేసి లోపలకు పంపిస్తే తప్పులేదు. ఆ విధానాని స్పీకరుగారు కొన్న సాగిస్తే బాగుంటుంది.

MR. SPEAKER ; It is being continued.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :- కంటిన్యూ అయితే ఆ రెండు చాకులు యెట్లా వచ్చినాయి ?

మిస్టర్ స్పీకర్ :- ఆ మెటల్ డిటెక్టర్స్ ఉండడం వల్లనే పట్టుకోగల్గినారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- ఇది శాసన సభప్రాంగణంలో జరిగింది. కనుక ఎంట్రెన్స్ దగ్గరయెక్కడయితే విజిటర్స్‌కు పాస్‌లు యిస్తున్నారో అక్కడన్నే యీ మెటల్ డిటెక్టర్స్‌తో చెక్ చేసి లోపలకూపంపండి. నామోషీ లేదు. ఇది గౌరవ సభ్యులందరి అభిప్రాయం. కాబట్టి అట్లా చేయండి.

MR. SPEAKER : We will see to it.

## BUSINESS OF THE HOUSE

శ్రీ సి. జంగారెడ్డి :— ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీల విషయం ఈవాళ తీసుకొంటామని అన్నారు. నేను వరంగల్ నుండి పనివున్నా, పరుగెత్తికొని వచ్చాను. తమరు ఎల్లుండి తీసుకొందామని అన్నారు. అడ్మిషన్స్ డిసెంబరులో జరిగాయి. ఇపుడు ఫిబ్రివరి - మార్చిలో వున్నాము. మీరు మున్నితంగా ఇది తీసుకోకుండా దాట వేస్తున్నారు.

మిష్టర్ స్పీకర్ :- ఆ రోజు ఫ్రియిడే అని అన్నాను కదా. నాకు జ్ఞాపకం.

శ్రీ సి. జంగారెడ్డి :— నేను రేపు వుండను. మీ యిష్టము వచ్చినపుడు తీసుకోండి.

MR. SPEAKER :: I told you it will be taken up on Friday or any day you like.

శ్రీ సి. జంగారెడ్డి :- ఈ ప్రభుత్వము హైకోర్టు వారు యిచ్చిన జడ్జిమెంట్ ప్రకారం అడ్మిట్ చేస్తామని అంటే సరిపోతుంది. హైకోర్టు తీర్మానం ప్రకారం అడ్మిట్ చేస్తామని ఒక్కమాట అంటే సరిపోతుంది. వేరే వేరే ఏమీ అక్కరలేదు.

MR. SPEAKER :- (turning to Sri Janga Reddy) You teel me any day you like.

## CALLING ATTENTION MATTERS

re :- Reduction in the allotment of Palmoline oil.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) అధ్యక్షా,

రాష్ట్రంలో తీవ్రమయిన అనావృష్టి కారణంగా వేరుశెనగ పంట తగ్గిపోయింది. 1981-82లో 14-37 లక్షల టన్నులు దిగుబడి కాగా 1982-83లో 11—33 లక్షల టన్నుల దిగుబడి అయ్యింది. అందువల్ల 1983 మే - సెప్టెంబరు మధ్య కాలంలో వేరుసెనగనూనె ధర పెరిగింది. ఈ పరిస్థితిని తట్టుకొని, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా మరింత అధికంగా నూనె సరఫరా చేయడానికి వీలుగా, 1983 జనవరి - మే మధ్యకాలానికి పామోలిను నూనె కేటాయింపును మరింత పెంచాలని అంటే 3,450 మెట్రికు టన్నుల నుండి 4 వేల మెట్రికు టన్నులకు పెంచాలని రాష్ట్రప్రభుత్వం అభ్యర్ధన మేరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి 1983 జూన్ - డిసెంబరు మధ్యకాలంలో పామోలిను నూనె సరఫరాను ఈ క్రింది విధంగా పెంచింది.

| | | |
|---|---|---|
| 1983 జూన్ | — | 4,500 మె. టన్నులు |
| 1983 జూలై | — | 6,500 మె. టన్నులు |

| | | |
|---|---|---|
| 1983 ఆగస్టు | — | 6,500 మె. టన్నులు |
| 1983 సెప్టెంబరు | — | 7,000 మె. టన్నులు |
| 1983 అక్టోబరు | — | 7,000 మె. టన్నులు |
| 1983 నవంబరు | — | 9,000 మె. టన్నులు |
| 1983 డిసెంబరు | — | 8,000 మె. టన్నులు |

1984 జనవరిలో రాష్ట్రానికి 6 వేల మెట్రిక్ టన్నుల పామోలిను నూనెను కేటాయించడం జరిగింది.

కేంద్ర ప్రభుత్వం, మద్రాసులోని మెస్సర్స్ గణేష్ ఫ్లోర్ మిల్సు ద్వారా వంట నూనెలను టిన్నులలో కేటాయిస్తున్నది. కేంద్రప్రభుత్వం సరఫరా చేసే నగరాలలో హైదరాబాదును, కూడా చేర్పించడానికి ప్రత్యేక కృషి సలిపి, ఆ నగరాల జాబితాలో హైదరాబాదును చేర్పించటం జరిగింది. జంట నగరాలలో చౌకధరల డిపోల ద్వారా సరఫరా చేసేందుకుగాను మద్రాసు గణేష్ ఫ్లోర్ మిల్సు నుండి రెండు కిలోల నాలుగు కిలోల టిన్నులలో 900 టన్నుల పామోలిను నూనెను మన రాష్ట్రానికి 1983 అక్టోబరు - డిసెంబరు మధ్యకాలంలో కేటాయించారు.

రాష్ట్రంలో వంట నూనెల సరఫరాను మరింత మెరుగు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇతర చర్యలను కూడా తీసుకుంది. హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడు ద్వారా ఆనంద్‌లోని జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధిమండలిని అభ్యర్థించి, 1,460 మె. టన్నుల సోయా బీను నూనెను సేకరించటం జరిగింది. ఆ నూనెను జంట నగరాలలో 1983 జూలై - డిసెంబరు మధ్యకాలంలో పంపిణీ చేశారు.

పామోలిను, సోయా బీను నూనెలకు తోడుగా కొద్దిపాటి "రేప్‌సీడు" నూనెను కూడా 1983 నవంబరు మాసంలో పంపిణీ చేశారు.

ఇప్పుడు మన రాష్ట్రంలో సుమారు 1 కోటి 32 లక్షల రేషను కార్డులు చెలామణీలో వున్నాయి. ఒక కార్డుకు నెలకు 1 కిలో పామోలిను నూనె ఇవ్వాలంటే, 13,200 మె. టన్నుల నూనె అవసరమవుతుంది. పామోలిను నూనె సరఫరాలు చాలినంతగా లేనందువల్ల గ్రామీణ ప్రాంతాలలో ఆ నూనెను వంతులవారీ పద్ధతి పై సరఫరా చేస్తున్నారు. పట్టణప్రాంతాలలో అయితే, కార్డులమీద నెలనెలా ఇస్తున్నారు. అయితే ఇలా సరఫరా చేసేటప్పుడు మధ్యాహ్న భోజన పథకానికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది.

కేంద్ర ప్రభుత్వం, మన రాష్ట్రానికి 1983 నవంబరు నుండి 1984 జనవరి మధ్యకాలంలో రాష్ట్రానికి 23 వేల మెట్రికు టన్నుల పామోలిను నూనె కేటాయిస్తున్నట్లు వర్తమానం పంపినప్పటికీ, మలేషియా నుండి విశాఖపట్నం రేవుకు 22–2–1984 వరకు 9,263 మెట్రికు టన్నుల నూనె మాత్రమే అందింది. కేంద్రం ఈ నూనెను మలేషియా నుండి దిగుమతి చేసుకుంటుంది. ఇటీవల కాలంలో ప్రభుత్వ పంపిణీ వ్యవస్తలో పామోలిను నూనె తక్కువ పరిమాణంలో అందడమే, అంతే కాకుండా ముందు ముందు పామోలినునూనెసరఫరా తగ్గిపోవచ్చునని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఇక మీదట సోయాబీను నూనెను ఎక్కువగా విడుదల చేయవచ్చునని కేంద్ర ప్రభుత్వం నుండి తెలుస్తుంది. 1984 ఫిబ్రవరి మాసానికి 8 వేల మెట్రికుటన్నుల వంటనూనె కేటాయించవలసి వుండగా, కేవలం 4 వేల మెట్రికు టన్నుల పామోలిను నూనెను మాత్రమే కేటాయించారు. మిగిలిన దానికి సోయాబీను నూనెను కేటాయించారు. ఈ రెండు నూనెల చిల్లర ధర కిలోకు రూ. 9,60లు మాత్రమేఉంటుంది. బలవర్ధకమైన వంటనూనెలలో సోయాబీను ఒకటి దీని వాడకాన్ని బహుళ ప్రచారం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరటంజరిగింది. ప్రభుత్వం వేరుశెనగనుపండించే రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, శెనగలు, వేరు వేరుశెనగ నూనెను రవాణా పై విధించిన ఆంక్షలను 6-12-1983 నుండి తొలగించినప్పటికీ, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా అమ్మేందుకు, ముఖ్యంగా మొదట పట్టణ ప్రాంతాలలో అమ్మేందుకుగాను కొంత వేరుశెనగ నూనెను మిల్లుల నుండి కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కలెక్టర్లకూ, హైదరాబాదులోని ప్రధాన రేషనింగు అధికారికి ఆదేశాలు జారీచేయటం జరిగింది. జంట నగరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఇదివరకే మిల్లర్ల నుండి టన్ను ఒక్కింటికి రూ. 13 వేల ధరతో వేరుశెనగ నూనెను కొనుగోలు చేసి చౌకధరల దుకాణాల ద్వారా రేషను కార్డుల మీద కిలో రూ. 14–25 రేటు సరఫరా చేస్తున్నది. జంటనగరాలలో ఇంతవరకు 459. మె. టన్నులు నూనెను సరఫరా చేయటం జరిగింది.

రాష్ట్రానికి అందవలసిన పామోలిను నూనె అందక పోవడం వల్లనే ఇటీవల ప్రభుత్వ పంపిణీ వ్యవస్థలో పామోలిను నూనె కొరత ఏర్పడినట్లు ఇందువల్ల తెలుస్తున్నది. నిజానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన దానిలో సుమారు 40 శాతం మాత్రమే అందింది. అయితే పైన వివరించిన విధంగా ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా వంటనూనెలను సరఫరా అధికం చేసేందుకు ప్రభుత్వం చేయవలసినదంతా చేస్తున్నది.

మనకు సోయాబీను నూనె ఎక్కువ మొత్తాల్లో అందడం ప్రారంభమై ప్రజలు దానిని ఆదరించినట్లయితే వంటనూనెల పరిస్థితి మన రాష్ట్రంలో అధికంగా మెరుగు అయ్యే అవకాశం ఉంది. ధరలు కూడా నిలకడగా ఉంటాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— పామోలిన్ ఆయిల్ గ్రామాలకు యివ్వడంలో చాలా అన్యాయం జరుగుచున్నది. ఎందుకంటే ముఖ్యమంత్రిగారే చెప్పారు, వాళ్ళకు రెండు వంతుల ప్రకారం ఇస్తున్నారని, వాళ్ళకు యిచ్చేది అర్థ కే. జి. మాత్రమే. అది కూడా రెండు నెలలది రాలేదు. రెండు నెలలకొకసారి ఇస్తున్నారు. ఇచ్చేదిఅర్థ కే. జి. అదికూడా తాలూకాలో ఒక భాగానికి ఒక మాసములో అనేది పెట్టారు.ఆఅర్థ కేజి కూడా రావడంలేదు. నవంబరు, డిసెంబరు, జనవరిది నూనె ఇంకా రాలేదు.బస్తీకి పామోలిన్ఆయిల్ ఒకకే.జి.ఇస్తామనిఅన్నారు.పల్లెటూరికిబస్తీకిభేదంఎందుకుపెడతారు? పల్లెటూరి వాళ్ళకు యిచ్చే అర్థ కే. జి. కూడా రావడంలేదు. బస్తీల వారికి వేరుశెనగ నూనె కూడా ఇస్తామని అన్నారు. పల్లెటూరి వాళ్ళకు ఎందుకు ఇవ్వరు? పల్లెటూరి వాళ్ళకు ఎక్కువ డబ్బులు వుంటాయనియా మీ ఉద్దేశము ? వ్యవసాయ కూలీలు నూనెను వాడరా ? వారికి అవసరము లేదా ? పేదరికం అంతా గ్రామాలలోనే వుంది. ఈ అర్థ కే. జి. కూడా యివ్వకుండా పోవడానికి కారణం ఏమిటి ? వాళ్ళకు ప్రతి నెలా కనీసము కే. జి. నూనె అయినా ఇచ్చే ఏర్పాటు చేసారా ? 32 వేల టన్నుల నూనె కావాలని అంటున్నారు. దానికి ఏదయినా ఏర్పాటు చేయండి. అయితే ఒక కే. జి. కూడా యివ్వకుండా, ప్రజా పంపిణీ ఏర్పాటు గురించి ప్రకటిస్తే దానివల్ల ఉపయోగం ఏమి ? కుటుంబ అవసరాలలో నెలకు కే. జి. కూడా సప్లయి చేయలేని పరిస్థితిలో వున్నప్పుడు వారి మిగతా అవసరాలను ఎట్లా తీర్చుతారు ?

శ్రీ ఎమ్. రామకృష్ణారావు :- అధ్యక్షా యీ పామాలిన్ ఆయిల్ గ్రామాలలో సప్లయికి వెళ్ళడంలేదు, అక్కడ పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నట్లు రాఘవరెడ్డిగారు చెప్పారు. కాని దీనితో మధ్యాహ్న భోజన పథకాని ప్రాధాన్యత యిస్తున్నామని మన ముఖ్యమంత్రిగారు అంటున్నారు మా ఖమ్మం జిల్లా పరిస్థితి చూస్తే 5 నెలనుంచి యీ పామాలిన్ రానందువల్ల మధ్యాహ్న భోజనపథకానికి యిబ్బంది కలుగుతోంది. ఈ విషయం జిల్లా పరిషత్తు మీటింగ్‌లో మా కలెక్టరుగారిని అడిగితే యీ పామాలిన్ ఆయిల్ స్టాకు రాలేదు, మేము ప్రజలకు, మధ్యాహ్నభోజన పథకానికి యిచ్చే పరిస్థితి లేదు అంటున్నారు. అంతేకాకుండా యీ పంచదార, బియ్యం, పామాలిన్ ఆయిలు ఒకే రోజు యివ్వకుండా వేరు వేరు రోజులలో యిస్తున్నందువల్ల యీ యిచ్చే 1/2 కిలో నూనె గురించి మూడుసార్లు షాపులు చుట్టూ యీ బీద ప్రజలు తిరగవలసి వస్తున్నది. అందువల్ల పామాలిన్ ఆయిల్ తీసుకోవడానికి ప్రజలకు యిబ్బంది కలుగుతోంది. ఆ ఆయిల్ బ్లాకుమార్కెటు లోనికి పోతున్నది. కాబట్టి యీఅన్ని విషయాలు ముఖ్యమంత్రిగారు దృష్టిలో పెట్టుకొని తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇంతకుముందే నా రిపోర్టులో మనవిచేశాను. సెంట్రల్ గవర్నమెంటువారు ,మనకు కావలసిన కోటాలో 45 శాతం పామాలిన్

నూనె కోటా తగ్గించారని చెప్పాను. ఇకముందు నూనె దిగుమతులు పరిస్థితి చూస్తే యీ నూనె ధర పెరిగే అవకాశం కూడా ఉంది. సోయాబిన్ ఆయిల్ కూడా పుష్టికరమైన ఆహారమే కాబట్టి ఆ ఆయిల్‌ను గ్రామాలలో అందించాలని నిర్ణయించడం జరిగింది. అంతమాత్రాన పామాలిన్ ఆయిల్ యివ్వకూడదనే సిద్ధాంతంలేదు. అయినా గౌరవసభ్యులు యిచ్చిన సూచనలు ఆలోంచించవచ్చునేమో ఆలోచిస్తానని మనవి చేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE

re : Amendments to A. P. Motor Vehicles Rules, 1964.

SRI S. SATYANARAYANA : Sir, I beg to lay on the Table a copy each of the following G. Os. containing amendments to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964 as required under sub-section (3) of section 133 of the Motor Vehicles Act, 1939.

1) G. O. Ms. No. 498, T. R. & B (Tr. VII) Department, dt. 14-11-1983.
2) G. O. Ms. No. 15, T. R. & B. (Tr. VII) Department, dt. 11-1-1984.
3) G. O. Ms. No. 47, T. R. & B. (Tr. VII) Department, dt. 28-1-1984.

SRI K. RAMACHNDRA RAO : Sir, I beg to lay on the Table copies of the following notifications with which certain rules have been made, as required under sub-section (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.

| S. No. | G. O. No. and Date. | Date of publication in the Andhra Pradesh Gazette. |
|---|---|---|
| 1. | G. O. Ms. No. 579, P. R (S. I) Dept., dt. 22-11-1982. | 11-8-1983 |
| 2. | G. O. Ms. No. 160, P. R. (S. I) Dept., dt. 3-3-1983. | 22-9-1983 |
| 3. | G. O. Ms. No. 435, P. R. (S. I) Dept., dt. 26-8-1983. | 27-10-1983 |
| 4. | G. O. Ms. No. 484, P. R. (S. I) Dept., dt. 24-10-1983. | 29-10-1983 |

re : Notifications issued in G. O. Ms. No. 180 dt. 14-3-83 and G. O. Ms. No. 199 dt. 18-3-83

Sir, I beg to lay on the Table copies of the notifications issued in G. O. Ms. No. 180, P. R. (Sam. I) Dept., dt. 14-3-1983 and G O Ms. No. 199, P. R. (Sam. I) Dept., dt. 18-3-1983 and published in Part-VII of the Andhra Pradesh Gazette dated 26-5-1983, as required under sub-section (5) of section 217 of the Andhra Pradesh Gram Panchyats Act, 1964.

re : Amendment to A. P. Excise (Lease of Right to sell Liquor in Retail) Rules, 1969

SRI T. JEEVAN REDDY ; Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Excise (Lease of Right to sell Liquor in Retail) Rules, 1969 issued in G. O. Ms. No. 1190, Revenue (T) Department dt. 27-8-1983 and published at page 1 in Rules Supplement to Part-II Extraordinary of the Andhra PradeshGazette dt. 29-8-1983, as required under sub-section (4) of section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

MR. SPEAKER ; Papers laid.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- నిన్న తమరు పంచాయతీ సమితి జిల్లా పరిషత్తు బిల్లు విషయంలో కరణం రామచంద్రరావుగారు పేపరు లైడ్ చేస్తున్నపుడు దానికి సంబంధించిన రూల్సు నోటిఫికేషన్‌ను టైములో పెట్టాలని యీ సభలోనే చెప్పారు.

As soon as the House meets such of the notification the Government had issued from time to time must be laid on the Table of the House. లేకపోతే మనము ఒక పని చేయవచ్చును. ప్రతిసారి యీ విధంగా డిస్కషన్‌కు వస్తూ, ఫార్మాలిటీకోసము యీ హవుస్‌లో పెడితే దీనికి సంబంధించిన ప్రింటింగు, స్టేషనరీ అవసరం. అందువల్ల Let this House also seriously discuss it. లేకపోతే ఏమీ ఉపయోగం ఉండదు. నిన్న సభలో యీ మంత్రిగారు లేరు, యిక ముందు యిటువంటివి జరగకుండా ఏ. జి. ఓ. అయినా యిష్యూ చేస్తే వెంటనే దానిని సభలో పెట్టాలని, లేకపోతే సభను నెగ్లెక్ట్ చేసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను.

When we are not going to discuss in the House no purpose is served. The Minister should lay on the Table as soon as the House meets. Perhaps they may think that they could dispense with it and so there is no need to place it on the table of the House.

ఇపుడు మంత్రిగారికి యీ విషయాలు చెబుతూ ఉంటే బాధగా ఉంటుంది, కాని మనము పెట్టుకున్న రూల్సు మనమే అతిక్రమిస్తే ఎట్లాగు? ఎందుకు యీ పరిస్థితి వస్తున్నది. They are taking the House for granted. Officers at the lower level are not caring the House.

MR. SPEAKER : You please know it.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :, ఇందులో మంత్రిగారి బాధ్యత ఉన్నదన్నపుడు ఆఫీసర్లు కూడా మంత్రిగారికి సహకరించాలి.
But it is the duty of the officer to see that the matter is placed before the House. అట్లాగ జరగడంలేదు కాబట్టి ప్రతిసారి పేయి యీ విషయాన్ని యీ సభ ముందు చెప్పవలసివస్తున్నది.

Why this is happening again and So, let the Ministerpull up the officials concerned.

MR. SPEAKER : See that this thing should not be repeated infuture.

శ్రీ ఎమ్. ఓంకార్ :- ఎంత మంది మంత్రుల దగ్గర యిట్లా యింకా సభ ముందు పెట్టకుండా ఉన్నవి ఉన్నాయో చూసి వాటిని వారం రోజులలో యీ సభ ముందు పెట్టించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఇన్ ది చైర్ :

శ్రీ కె. రామచంద్రరావు :- ఈ సభ సమావేశములు ముగిసేలోపల అన్ని సభ ముందు పెట్టించే ప్రయత్నం చేస్తాను.

GOVERNMENT BILLS :

## THE ANDHRA PRADESH PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS (AMENDMENT) BILL, 1984.

SRI K. RAMACHANDRA RAO :- Sir, I beg to move for leve to introduce the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1984

CHAIRMAN : Motion moved. The question is :
That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Panchayat Samithis and Zilla Parishads (Amedment) Bill, 1984.

(Pause)

The motion was adopted and the Bill was introduced

## THE ANDHRA PRADESH EYCISE (AMENDMENT) BILL, 1984

SRI T. JEEVAN REDDY ;- Sir I beg to move for leave to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 1984.

CHAIRMAN : Motion moved. The question is :

That leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 1984.

(Pause)

The motion was adopted and the Bill was introiuced.

Chairman :- Now we shall take up Andhra Pradesh irrigation, Vtilization and command Area Devalopment Bill, 1983.

Sri M. Venkaiah Naidu : The conserned Minister is not available in the House·

Chairman : We shall now take up the next Bill.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- హౌస్‌లో ఎప్పుడు ఎవరి బిజినెస్ వస్తుందో
30 p.m. మన చేతులలో వుందా ? వారికి సంబంధించిన బిజినెస్ వచ్చినపుడు సిద్ధముగా వుండాలి కాని హౌస్‌ని వెయిట్ చేయంచడం ఎక్స్‌ట్రార్డినరీ విషయం.

చైర్మన్ :- తరువాత బిల్లు తీసుకొందాము. మంత్రిగారు మీటింగ్‌లోవున్నారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :– శాసనసభలో బిల్ చర్చకు వచ్చినపుడు మంత్రిగారు మీటింగ్‌కి వెళ్ళారు అంటే సభను అగౌరవపరచడమే. మీరు మంత్రి గారిని సమన్ చేయాలి.

చైర్మన్ :- తరువాత బిల్లు తీసుకొందాము.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :- తీసుకోండి.

## STATUTORY RESOLUTION :-

Re : Disopproval of the A. P. Educational Institutions (Regulations of Admissions & Prohibition of Capitation Fee) Third Amendment Ordinance, 1983. A. P. Ordinance No ; 21 of 1983.

SRI M. Omkar ;- Sir, I beg to move the following Statutory Reselution.

"This House disapproves the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Third Amendment Ordinance, 1983 (Andhra Pradesh Ordinance No. 21 of 1983) promulgated by the Governor on 20 th Sept., 1983."

CHAIRMAN ;- Motion moved. Now the Eduçation Minister will move the Bill for taking into consideration.

GOVERNMENT BILL.

Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Amendment Bill, 1983.
(L. A. Bill No. 27 of 1983)

SRI P. ANANDA GAJAPATHI RAJU :- Sir, I beg to move
"That the Andhra Pradesh Educational Institution (Regulation of Admission and Prohibition of Capitation Fee) Amendment Bill, 1983 be taken in to consideration."

CHAIRMAN :- Motion moved. Now Sri M. Omkar will begin the discussion.

SRI M. OMKAR :- Sir, here I am unable to understand as to what were the conditions compelled this Government to promulgate the Ordinance for bringing about this amendment to the present act. Among this, the main thing is "Netwithstanding anything in Sub-clause I and II to admit students belonging to other states on reciprocal basis and the nominees of the Government of India into Medical and Engineering Colleges in accordance with such rules as may be prescribed "

Sir, at the same time, i. e. at the time of issue of this Ordinance, I do not think there was time for admission. In fact the admissions were not so important at that time, but the Government resorted to promulgate this Ordinance with ulterior motives. We know previously how this provision was misused by the previous Congress-I Government. Instead of giving opportunity to the needy and eligible and meritorious candidates in these collges, that quota was misused purely for their political and financial ends. Several criticisms were made on the floor of this House. Then, the Government promised that they would rectify their lapses and that they would see that in future such things would not occur. But again I do not know-whether this Government have changed their policy in this matter or have given any assurance to the House, or-what are the rules they made under this provise or under the section, they do not intimate to the House. But anyhow it is open to all that political pressures and political considerations, besides financial considerations are main factors in giving admission to the candidates of other States. The

reciprocal admissions are thoroughly being misused. Therefore, on the first point I would like to know-what were the compelling conditions on which the Government had to resort topromulgate this Ordin ance. Secondly, what are the rules made thereunder. please produce a copy of it to the House. Thirdly, how many candidates have been sent to Medical Colleges and Engineering Colleges in other States. with the details of the nominees of the candidates and their merits. in which state they were sent. all these details must be submitted to the House. Otherwise we are unable to understand. At the same time I would like to reiterate my earlier stand . that this method of resorting to promulgate the Ordinance is undemocratic and it is by .passing the Legislature. The Executive is trying to usher in the powers of the Legislature. At least in future, the Government should give an assurance that they would not resort to such harted : such nefarious or notorious measure of antildemocratic and antil parliamentary step.

శ్రీ కె. పి. రెడ్డయ్య :— అధ్యక్షా, ఈ రెసిప్రోకల్ సీట్లు అనేది పోయిన ప్రభుత్వం పరస్పర విధానం మీద అక్కడి వాళ్ళను ఇక్కడ వాళ్ళను అక్కడికి, మారిడి విధానం మీద అని పెటారు. అవీ కాకుండా, మరి వేరే ఇంటిగ్రేషను ఉద్దేశంతో ఈ సిస్టాన్ని, అమలు చేసి ఇతర రాష్ట్రాలనుంచి మనకు నాలుగు, సీట్లు ఇవ్వడం ఈ విదంగా జరుగుతూ వచ్చింది. ఇప్పుడు దీనికి వాళ్ళ మీద ఆధారపడడం దీనికి ఏమన్నా ఒక పద్దతి అంటూ, ఒక రెగ్యులేషనంటూ, ఈ ప్రభుత్వం ఏమయినా నియమ నిబంధనలు పెట్టిందా? లేకపోతే ఊరికే అడ్-హాక్‌గా ఇష్టం వచ్చినట్లు తీసుకువెళ్ళడమా? ఈ సంవత్సరం ఎంత మందికి సీట్లు ఎలాట్ చేసారు? మనకు ఎంత ఇచ్చారు? ఇతర రాష్ట్రాలకు రెసిప్రోకల్‌గా ఎంత మందికి దక్కినాయి? ఈ సీట్లకు రిజర్వేషను అనేది పాటించారా? లేదా? ఎడ్యుకేషను మినిస్టరుగారు తమరి ద్వారా తెలియజేస్తారని కోరుతూ, ఎటువంటి అన్‌డెమాక్రటిక్ పద్దతుల ద్వారా ఆర్డినెన్సులు అనాలోచితంగా సభను బైపాస్ చేసి తీసుకురావడం అనేది ఇకనుంచి తగ్గించి సత్ సాంప్రదాయాన్ని ప్రజాస్వామ్య పద్ధతులలో అన్నీ చేస్తారని మీ ద్వారా మనవిచేస్తూ. I charge the Government with responsibility for by-passing the House.

SRI P. ANANDA GAJAPATHI RAJU :- Sir, this Ordinance has mainly been issued with the intention to provide reservation for N. C. C., Sports-men, physically handi-capped, children of Exlservice men and Armed Service personnel etc., The second part of

it relates to provide reciprocal seats to other States in Engineering Colleges, Medical Colleges and Regional Engineering Colleges. New it was mentioned by the Hon'ble Members that the Ordinance was not required. Sir, it was required at that time because admissions were going on and because the House was not in Session., and that is why the Government and the Executive had the right to issue an Ordinance in the interest of the people. There is nothing abnoxious about this this Bill. It is a very simple Bill and it is just trying to rectify the anomalies that were there in the Act and the provisions which the Act did not provide, are being provided in this Bill which is being placed beford this House.

Secondly, there is no political and financial. considerations relating to this Bill. It is just a question of integration-national integration. when other States provide us with seats, it is just a reciprocal arrangement which is arrived at. Regarding the rules being framed for recirprocal seats, some rules have been framed, They will be further framed in the light of the Supreme Court decision regarding reciprocal seats in Andhra Pradesh and Jammu & Kashmir. Supreme Court has given a decision and these decisions are being studied We will again probably frame the rules about the reciprocal seats. This also has come earlier in the House.. .. and is coming up again in the House in the form of L. C. Q., and I will answer it separately. Therefore if the Hon'ble Members want the details of the candidates as to who were admitted in reciprocal seats and all those things, I have no objection in passing on this information, including any other information that the Hon'ble Members would like in this regard. I only state that it is a very simple Bill and it is just trying to rectify certain anomalies and making certain provisions for those handicapped people.

SRI M. OMKAR :- Sir, I am unable to understand the explanation offered by the Hon'ble Miniser. on one thing, our Hon'ble Minister has stated that it was the time for admission and inview of the urgency of time, he had to resort to this promulgation of this Ordinance. On the other hand he has stated that the rules are yet to be framed in the light of the Judgement of the Supreme Court in respect of Jammu & Kashmir and Andhra Pradesh States. Without framing rules how can they accord admission ? It is very clearly indicated "Notwithstanding anything in sub-section I and II ... to admit students belonging to

other States on reciprocal basis and the nominees of the Government ofIndia, into Medical Colleges and Engineering Colleges ... in accordance with such rules as may be prescribed. . .'' So, without framing the rules admissions cannot be given. So, here, according to the explanation given by the Hon'ble Minister, "without framing the rules or by following the previous rules" - either he might have not framed the rules as required under the section or he might not have followed the rules made by the earlier Government. Whether the rules framed by the earlier Government were very defective and under the cover of those rules they did all sorts of mischief and they faced all sorts of criticism. But I am unable to understand - how these two go together and how these two controdictory things could be reconciled.

SRI P. ANANDA GAJAPATHI RAJU :- Sir, the rules were framed about the reciprocal seats. I do not have the details now because the Bill is being passed.

Sri M. Omkar :- Sir, when did they frame? After the Ordinance was issued or prior to issue of this Ordinance?

Sri P. Ananda Gajapathi Raju ;- Sir, the rules were framed prior to issue of the Ordinance and I only revealed the fact to the notice of the Hon'ble Member that subsequent to the rules being framed and admissions were being made, there has been a Judgement in Andhra Pradesh and Jammu & Kashmir. The Supreme Court has given the Judgement. We are studying the Judgement and in the light of the Judgement, we will frame further rules. That is all what I am trying to bring to the notice of the Hon'ble Members.

చైర్మన్ :- వారు అడిగింది. ప్రీవియస్ రూల్స్ ప్రకారం చేసారా అని

SRI P. Ananda Gajapathi Raju :- Sir, we have formed the Rule and 60 శాతం మినిమమ్ మార్క్సు ఉండాలని ఈ టైప్ ఆఫ్ రూల్స్ ఫ్రేమ్ చేసాము. సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఇచ్చిన తరువాత స్టడీ చేసి కొత్తరూల్సు ఫ్రేమ్ చేయడానికి మేము సిద్ధపడుతున్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :- ఈ ఆర్డినెన్సు తీసుకువచ్చిన తరువాత రూల్స్ ఫ్రేమ్ చేసారా ? లేకపోతే పూర్వం కాంగ్రెసు-ఐ గవర్నమెంటు వారు ఫ్రేమ్ చేసిన రూల్సు ప్రకారం ఫాలో అయ్యారా ?

శ్రీ పి. ఆనంద గజపతిరాజు :- మేము కొత్తగా రూల్సు ఫ్రేమ్ చేసాము. మళ్ళీ రూల్సు రెమ్యూ చేస్తాము. ఎందుకంటే సుప్రీంకోర్టు జడ్జిమెంటు వచ్చాక ఫ్రేమ్ చేస్తాము.

Sri M. Omkar : Sir, that is why I would like to know as to when they framed the rules.

చైర్మన్ :- ఆర్డినెన్సు ముందా ? తరువాతా ?

శ్రీ పి. ఆనంద గజపతిరాజు :- ఆర్డినెన్సు ముందు.

Sri M. Omkar : Sir, this Ordinance was promulgated on 20th September 1983. I would like to know-when did they frame the Rules ?

Sri P. Ananda Gajapathi Raju ; Sir. I would like to bring to your kind notice that this matter came in the Cabinet meeting and it was resolved in the Cabinet meeting to authorise the Hon'ble Cheif Minister to frame the rules for the reciprocal seats. It was framed before this Ordinance was issued. Now again in the light of the Judgement of Supreme Court about Jammu & Kashmir and Andhra Pradesh States, we are going to review the whole thing to see that further rules must be made and amended accordingly.

Sri M. Omkar :- Sir, here the fundamental question is that the previous rules that were in existence, only meant for Government Colleges, whereas this Ordinance is meant for the private Medical and Engineering Colleges. The rules that were applicable to the Government institutions whereas that Ordinance is meant for Private Medical and Engineering Colleges. Without framing separate rules, taking into separate characteristics of these institutions, how can those rules be applicable? Let the Minister kindly enlighten about this.

SRI P. Ananda Gajapathi Raju :- Sir, I would like to bring to your kind notice that now laws are amended and whenever the Bill is placed in the House, the law is amended with the concurrence of the House. Now these laws sometimes do get amended but that does not mean that the rules can be changing. The rules also change once the law is amended. So, before the law is amended certain rules can continue. After the law is amended, then new rules can come. So, what I am saying is - rules have framed at that particular time is

nothing wrong in it - and nothing unconstitutional and there is nothing repognance. The thing is - rules will always be there and the laws will keep changing and whenever changed, the rules again change. That is what I would like to bring to your kind notice.

SRI A MADAN MOHAN ;- At the time of enacting the Bill itself, we have raised several points including this aspect. But the Government did not take our views into consideration and rushed through. Atleast they have not paid any heed to our suggestions. They have not considered the legal and constitutional defects. This Ordinance was promulgated on 20th September, 1983 and tne admissions were started right from July or after starting the admissions, 3 months were lapsed. Why the Government was not vigilent. This is not the Original Bill, atleast at the time of bringing this Ordinance, they sould have thought of all these things. The legitimate right of the Legislature has been taken away by issuing this Ordinance.

SRI P. ANANDA GAJAPATHI RAJU :- I beg to defer with the Hon'ble Member. Law are made in this country and Laws are amended sometimes. It is not possible to fore-see the future and taking into consideration all the social aspects and other important factors, amendments would be made. The Executive is having powers to pass an Ordinance when the Assembly is not in Session. But that should not be mis-understood. Nevertheless, the Government is giving its utmost importance to all the suggestions made by the Hon'ble Members and taking them into consideration. If anybody has got to express any opinion, he can do so. But, here there is nothing illegal and uneonstitutional.

Chairman :- The question is :

" This House disapproves the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Third Amendment Ordinance, 1983 (Andhra Pradesh Ordinance No. 21 of 1983) promulgated by the Governor on 20th September, 1983."

The Statutory Resolution was negatived.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Educational institutions (Regulation of admission and prohibition of capitaion fee) amendment bill, 1983 be taken into consideration."

(Pause)

The Motion was was adopted.

CLAUSE-2

CHAIRMAN: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 2 was added to the Bill

CLAUSE-3

SRI P. ANANDA GAJAPATHI RAJU; Sir, I beg to move:

"For Clause 3, substitute the following:-

"3. The Andhra Pradesh Educational institutions (Regulation of Admission and Prohibition of Capitation Fees) Third Amendment Ordinance, 1983 is hereby repealed."

CHAIRMAN: Amendment moved.

The question is:

"For Clause 3 substitute the

Following:

"3. The Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fees) Third Amendment ordinance, 1983 is hereby repealed."

The Amendment was carried.

CHAIRMAN: The question is;

That Clause 3 as amended do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 3 as amended was added to the Bill.

CLAUSE-1

SRI P. ANANDA GAJAPATHI RAJU: Sir, I beg to move;

"In sub-clause (I) of clause I for "1983", substitute "1984."

CHAIRMAN: The amendment moved.

The question is:

"In sub-clause (I) of Clause I for "1983" substitute "1984."

The Amendment was carried.

CHAIRMAN: The question is:

"That Clause I as amended do stand patr of the Bill."

(Pause)

The Motion was adopted andClause I as amended was added to the Bill.

ENACTING FORMULA

SRI P ANANDA GAJAPATHI RAJU: Sir I beg to move;

"In the enacting Formula for "thirty fourth year", substitute "Thirty Fourth year."

CHAIRMAN: Amendment moved.

The question is:

"In the enacting formula for "thirty fourth year" substitute "thirty fifth year."

(Pause)

The Amendment was carried.

The question is;

"That Enacting Formula as amended do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Enacting Formula as amended was added to the Bill.

LONG TITLE

CHAIRMAN: The question is:

"That Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Long Title was added to the Bill.

SRI P. ANANDA GAJAPATHI RAJU: Sir, I beg to move:

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Amendment Bill, 1983 be passed."

CHAIRMAN: Motion moved.

The question is:

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitaion Fee) Amendment Bill 1983 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

STATUTORY RESOLUTION :

re : Disapproving the A. P. Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Fifth Amendment Ordinance, 1983.

SRI M. OMKAR : Sir, I beg to move :

"This House disapproves the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Fifth Amendment Ordinance, 1983 (Andhra Pradesh Ordinance No. 30 of 1983) promulgated by the Governor on 24th December, 1983."

Chairman : Statutory Resolution moved.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH EDUCATIONAL INSTITUTIONS (REGULATION OF ADMISSION AND PROHIBITION OF CAPITATION FEE) AMENDMENT BILL, 1984 (L. A. Bill No. 4 of 1984)

---

SRI P. ANANDA GAJAPATHI RAJU : Sir, I beg to move :

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Amendement Bill, 1984 be taken into consideration."

Chairman : Motion moved.

SRI M. OMKAR ; My main intention is to lodge our strong protest against the mal-practice of promulgmation of Ordinance by-passing the legitimate right of the Legislative Assembly.

Another point is that I would like to know as to how many regional and other training Centres finananced by Government of India are exsiting in our State. So far as Food craft Institution, Hyderabad is concerned, is it the only one or we are having similar other institution ?

When we discussed about the previous Ordinance our Hon'ble Members were telling that the Ordinance was promulgamated after the admissions were over. Anv change brought must be in time and at the time of admissions. I do not understand the reason in promulgamation of the Ordinance after the admissions are over. As far as this Ordinance is also concerned, it is issued in the month of December, 1983. All these things should be looked after properly.

SRI P. ANANDA GAJAPATHI RAJU : Regarding the Institute of Hotel Management and Food Craft Institute, there is only one Institute in Andhra Pradesh. There is a plan to open a Branch in Visakhapatnam and the matter is still under process and examination.

The Government has got a right to pass an Ordinance as stated earlier. It is not a question of by-passing the Legislature. When the Assembly is not in Session, generally, the Ordinances would be promulgamated. These institutions are funded by the Central Government and hence we have exempted them from the purview of the capitation fee. The admissions took place here only after the Ordinance was issued.

SRI M. OMKAR : Whether this Institution is collecting capitation fee from the students ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : No. The Food Ceaft Instirution is not collecting the capitation. fee fromthe students It is financed by the Central Government. There is only one such Institute in Andhra Pradesh.

CHAIRMAN : The question is :

"This House disapproves the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Fifth Amendment Ordinance, 1983) Andhra Pradesh Ordinance No. 30 of 1983) promulgated by the Governor, on 24th December, 1983,"

(Pause)

the statutory Resolution was negatived.

MR CHAIRMAN : The question is :

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Amendment Bill, 1984 be taken into consideration."

(Pause)

The motion was adopted.

CLAUSE 2 and 3

CHAIRMAN : Tha question is :

"That Clause 2 and 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 and 3 were added to the Bill.

CLAUSE 1

SRI P. ANANDA GAJAPATHI RAJU : Sir, I beg to move

"In clause 1, insert 'second' before amendement Act."

CHAIRMAN : Amendment moved.

The question is :

"In clause 1, insert 'second' before amendment Act."

(Pause)

The amendment was carried

CHAIRMAN : The question is :

"That Clause 1 as amended do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clause 1 as amended was added to the Bill.

ENACTING FORMULA

CHAIRMAN : The question is :

"That the Enacting Formula do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Enacting Fo mula was added to the Bill.

SRI P. ANANDA GAJAPATHI RAJU : Sir, I beg to move:

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Amendment Bill, 1984 be passed."

CHAIRMAN : Motion moved.

The question is :

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Amendement Bill, 1984 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

STATUTORY RESOLUTION :

re : disapproving the A. P. Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Fourth Amendment Ordinance, 1983

SRI M. OMKAR : This House disapproves the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Fourth Amendment Ordinance, 1983 (Andhra Pradesh Ordinance) No. 22 of 1983 promulgated by the Governor on 20 th September, 1983."

CHAIRMAN : Statutory Resolution moved.

GOVERNMENT BILL :

THE ANDHRA PRADESH EDUCATIONAL INSTITUTIONS (REGULATION OF ADMISSION AND PROHIBITION OF CAPITATION FEF) SECOND AMENDMENT BILL, 1983.

SRI S. RAMANUNI REDDY : Sir, I beg to move :

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Second Amendment Bill, 1983 be taken into consideration."

CHAIRMAN ; Motion moved.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఈ ఆర్డినెన్స్ పూర్తిగా దురుద్దేశ్యంతో, ఉప రాజకీయ వర్గ స్వార్థదృష్టితో తీసుకువచ్చిన ఆర్డినెన్స్. ఈ ఆర్డినెన్స్ తీసుకువచ్చే పద్ధతి ప్రజాస్వామిక వ్యతిరేకమని తిరిగి మరొకసారి మనవిచేస్తున్నాను. ఇందులో

The collection of any capitation fee by educational institutions or by person who is incharge or is responsible for the management of the institution is hereby prohibited.

అని వుంది. కాపిటేషన్ ఫీజు రద్దు చేస్తే మాకు నడపడం సాధ్యం కాదు అని ప్రైవేటు మేనేజిమెంటు వారు చెబితే అటువంటి వాటిని మీరు టేకొవర్ చేయటానికి సిద్ధంగా వుండాలని, అలా సిద్ధంగా వున్నప్పుడే దీనిని అమలు చేయండి, లేకపోతే అనేక ఇబ్బందులు వస్తాయని మేము చెప్పాము. కాపిటేషన్ ఫీజ్ తీసుకోకుండా వారిని నడపమంటారు. మీరు టేకోవర్ చేయరు. ఇప్పుడున్న విద్యార్థులు ఇకముందు చేరే వారు చాలా ఇబ్బందులకు గురి కావలసివస్తుంది కనుక చాలా జాగ్రత్తగా ఆలోచించి చేయండి. ఉద్దేశ్యం మంచిదే. మేము బలపరుస్తాము కాని ఆచరణలో వచ్చే ఇబ్బందు లను దృష్టిలో పెట్టుకొని చేయండి. ఆనాడు మేము సూచించిన సూచనలను గవర్న మెంటు ధిక్కరించింది. దానివల్ల ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్ కాపిటేషన్ ఫీజు రద్దు చేయలేదు. కాని దాని బదులు బిల్డింగ్ ఫండ్ అనో, డొనేషన్ అనో, మరోపేరుతో వసూలు చేస్తున్నారు. కొండ నాలుకకు మందు వేస్తే వున్న నాలుక వూడినట్లు గవర్న మెంటు ఇన్‌స్టిట్యూషన్‌లో ఫీజు పెంచారు. సిద్ధార్థ మెడికల్ కాలేజి ఒక్కదానికే కన్సెషన్ ఎందుకు ఇవ్వవలసివచ్చింది? ఫారిన్ స్టూడెంట్స్, నాన్ రెసిడెంట్ ఇండి యన్స్ అని ఒక్కొక్కరి నుండి 4 లక్షలు తీసుకుని సీట్ ఇవ్వటానికి మీరు అవ కాశం కల్పించారు. ప్రైవేటు కాలేజి అంటే ఒక్క సిద్దార్థ మెడికల్ కాలేజియేనా? ఇతర మెడికల్ కాలేజీలు, ఇతర ఇంజనీరింగ్ కాలేజీలకు ఎందుకు ఇవ్వలేదు? ఇంజ నీరింగ్ కాలేజి నాకు సంబంధించింది కాదని మంత్రిగారు అనవచ్చు. ఇది ఎడ్యుకేష నల్ బిల్లు, దానిని సమిష్టిగా మంత్రివర్గం ఆలోచించాలి. ఫారిన్ స్టూడెంట్స్, నాన్ రెసిడెంట్ ఇండియన్స్ అనుకున్న సంఖ్యలో రాలేదు. అందువల్ల ఇక్కడి భారతీయు లకు సీట్స్ అమ్ముకుని ఇవ్వవచ్చు అనే కన్సెషన్ ఇచ్చారు. అందువల్ల సిద్ధార్థ మెడికల్ కాలేజి వారు లాభపడ్డారు. వారు ఈ చట్టం చాటున, మంత్రివర్గ ఆశీర్వా దంవల్ల తమ బిజినెస్సు మూడు పువ్వులూ, ఆరు కాయలుగా సాగించుకుంటున్నారు. సిద్ధార్థ కాలేజిలోని విద్యార్థులు దానిని టేకోవర్ చేయాలని చాలా తీవ్రంగా ఆందోళన చేశారు. కాని దానిని ప్రభుత్వం చెవిని పెట్టలేదు. దానికి ప్రత్యేకంగా కన్సెషన్

ఇవ్వడం మంచిది కాదని, కాపిటేషన్ ఫీజు లేకుండా ఇవ్వాలని కోరారు. కొన్నిటికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ వున్నప్పుడు సిద్ధార్థ కాలేజికి కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వవచ్చు కదా. కాని అలా ఇవ్వలేదు. ఫారిన్ స్టూడెంట్స్, నాన్ రెసిడెంట్ ఇండియన్స్ అనుకున్న సంఖ్యలో రాలేదు కనుక ఇండియన్స్‌తో భర్తీ చేసుకుంటా మంటే సరే అన్నారు. మొత్తం 17 కాలేజీల వరకూ వున్నప్పుడు వాటి అన్నిటికీ సిద్ధార్థ కాలేజికి కలుగచేసిన సదుపాయాలు కలుగచేయవచ్చు కదా. తెలుగుదేశం పార్టీ మహాసభలు సిద్ధార్థ కాలేజీ ఆవరణలో జరుపుకున్నారు. అప్పుడు ఎన్నో ఆరోపణలు వచ్చాయి. డబ్బు విషయం అట్లా వుంచండి, ప్రజలలో కలిగిన అపోహలను తొలగించటానికి చర్యలు తీసుకోలేదు. సిద్ధార్థ మెడికల్ కాలేజి మేనేజిమెంటుకు మంత్రులు కీలుబొమ్మలయినారు అనేది అక్షరాలా రుజువు అయినది. ఇప్పటికైనా మీరు ఆలోచించి, మీపై వచ్చిన అపోహలను తొలగించుకోండి. అన్ని కాలేజీలకు ఒకటే రూలు వర్తింపచేయండి, దానిని మీరు టేకోవర్ చేయగలిగిన స్థితిలో వుంటే చేయండి. రిలాక్సేషన్ ఇవ్వదలచుకుంటే అన్ని కాలేజీలకూ ఒకేరకంగా ఇవ్వండి, ఈ ఆర్డినెన్సును వెంటనే వాపసు తీసుకోండి అని మనవి చేస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, సిద్ధార్థ మెడికల్ కాలేజి నాన్ రెసిడెంట్ ఇండియన్స్‌కు వైద్య విద్య నేర్చుకోటానికి ప్రైవేటు మేనేజిమెంటు కంట్రోలులో వున్న పరిస్థితులలో దానికి ప్రత్యేకమైన సదుపాయం కలుగజేస్తూ ఇదివరలో ప్రవేశపెట్టిన ప్రొహిబిషన్ ఆఫ్ క్యాపిటేషన్ ఫీ చట్టానికి అతీతంగా వుండే పద్ధతిలో ఈ ఆర్డినెన్స్‌ను ప్రవేశపెట్టటం జరిగింది, దీనిపై అంతకుముందున్న ప్రభుత్వం తీసుకున్న చర్యలపై, ఆ ప్రభుత్వ పాక్షిక వైఖరి మీద తీవ్రమైన చర్చ జరిగింది. అన్నాడు అన్ని పక్షాలవారూ ప్రభుత్వ సహృదయతను శంకిస్తూ మాట్లాడారు. ఈ సిద్ధార్థ మెడికల్ కాలేజి వ్యవహారం కాంట్రివర్షియల్ ఇష్యూగా మారినప్పుడు ప్రభుత్వం బాధ్యతతో దీనిని టేకోవర్ చేసి, తన కంట్రోల్‌లో పెట్టుకొని నాన్ రెసిడెంటు ఇండియన్స్ కోసం రిజర్వ్ చేసి వుంటే సంతోషించేవారం, కాని ఆ పద్ధతి ప్రవేశపెట్టలేదు.

ఆ పద్ధతిని అవలంభించలేదు. ప్రజాభిప్రాయాన్ని మీరు కాలరాచినట్లయింది. పైపెచ్చు నిరంకుశంగా ప్రవర్తించి మీకున్న మెజారిటీని, రాక్షస అధిక్యతను ఆసరాగా తీసుకొని రాజ్యాంగములో నిర్దేశించబడి ప్రత్యేక పరిస్థితులలో వినియోగించుకోవలసిన ఆర్డినెన్సు

వసరును మీరు దుర్వినియోగం చేశారు. చేసి, ఆర్డినెన్సు ద్వారా సిద్ధార్థ మెడికల్ కాలేజీని ఎగ్జంప్ట్ చేశారు. కేపిటేషను ఫీజు విషయములో. ఆ కాలేజీకి ప్రత్యేకమైనటువంటి వసతులను కల్పించారు. నాన్ రెసిడెంటు విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించడానికి ఏ మేరకు రెస్పాన్స్ వచ్చింది, అడ్మిషన్సు జరిగిన తరువాత పరిశీలించలేదు. రెస్పాన్స్ సరిగా రాలేదు. అయినప్పటికీ సిద్ధార్థ మెడికల్ కాలేజీకి మీరు యిచ్చిన సదుపాయాలను వారు దుర్వినియోగం చేయడం జరిగింది. కాలేజీ యాజమాన్యం లక్షోపలక్షలు గడించి మూట కట్టుకొని దానిని ఒక వ్యాపార సంస్థగా రూపొందించుకున్నారు. పై పెచ్చు యితర సంస్థలపట్ల మీరు వివక్షతను ప్రదర్శించిన అపకీర్తికి గురి కావలసివచ్చింది. నాన్ రెసిడెంట్సు కొరకు ఏర్పాటు చేసిన సదుపాయం కూడ ప్రయోజనం లేకుండా పోయింది గాబట్టి ఆర్డినెన్సును బిల్లు రూపములో తీసుకువచ్చి దానికి చట్టరూపములో ముద్ర వేయడం సమంజసం కాదు. యధార్థంగా మీరు ఆశించిన ప్రయోజనము సాధించలేనందున యీ బిల్లుకు వున్న ప్రాధాన్యత నీరు కారిపోయింది. అందుకని పునరాలోచన చేసి మీరు ప్రవేశపెడుతున్నటువంటి బిల్లును వుపసంహరించుకోవలసిందిగా నేను మీ ద్వారా కోరుకున్నాను. సిద్ధార్థ మెడికల్ కాలేజీకి మీరు కల్పించిన సదుపాయాలను దుర్వినియోగం చేసుకొని కే.జి. స్కూల్‌లో అయిదువేల రూపాయల కేపిటేషన్ ఫీజును బాహాటంగా కలక్ట్‌చేస్తున్న విషయం మీ దృష్టికి వచ్చింది, ప్రభుత్వ దృష్టికి కూడ వచ్చిందను కుంటాను. దాని గురించి సీరియస్‌గా ఆలోచించి యీ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ యం. రామకృష్ణారావు :— అధ్యక్షా, ఆర్డినెన్సుకు యీనాడు బిల్లును తెచ్చారు. విద్యను బజార్లో అమ్మడానికి వీలు లేదు, అమ్ముకోకుండా చేస్తామని చెప్పిన తెలుగు దేశం ప్రభుత్వం యివాళ విద్యను అమ్ముకోడానికి వీలు కల్పిస్తూ లైసెన్సు యిచ్చే పద్ధతిలోకి వెళ్ళిపోయింది. అట్లా విద్యను అమ్ముకోడానికి అవకాశం ఎందుకు యిస్తున్నారో అర్థం కావడం లేదు. వాస్తవంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో యిదివరలో వున్న ఫీజును ఎక్కువ చేసినప్పటికీ సంవత్సరానికి వేయి రూపాయలు చేసి, సిద్ధార్థ మెడికల్ కాలేజీలో సంవత్సరానికి 7500 రూపాయలు వసూలు చేయడానికి అవకాశం యిచ్చారు. ప్రత్యేకంగా ఒకరికి ఆ అవకాశం యిచ్చి యిట్లా పక్షపాత వైఖరిని అవలంభిస్తూ యీ విద్యను సాధారణ ప్రజానీకానికి అందుబాటులో లేకుండా చేశారు. ఈ వైద్య విద్యను సాధారణ ప్రజానీకం చదువుకోకుండా ఆటంకపరచడానికి యీ విధంగా చేశారని అనుకోవలసి వస్తున్నది. దానికి ప్రభుత్వ ఏడ్

యిస్తూ మీకు వచ్చేడబ్బును మీ యిష్టం వచ్చినట్లు గడించుకోండి అని అంటున్నారు. వారు తమ యిష్టం వచ్చినట్లు ఫీజు వసూలుచేసుకొని ప్రభుత్వం యిచ్చిన సహాయాన్ని తీసుకొని ఆ విధంగా చేయడం సరైనది కాదు. వాస్తవంగా విద్యను అమ్మకోడానికి వీలు లేదంటే ప్రభుత్వం దానిని టేకోవరు చేస్తే అభ్యంతరం లేదు. గౌరవసభ్యులు చెప్పినట్లు యిదివరలో ఆందోళన జరిగింది. వాస్తవంగా కేపిటేషను ఫీజు రద్దు చేయాలనుకుంటే ప్రభుత్వం టేకోవరు చేయాలి. ప్రభుత్వమే నడుపాలి. మేముయిచ్చే ఏడ్ తీసుకోండి, మీ యిష్టం వచ్చినట్లు నడుపుకోండి అంటే ప్రభుత్వ డబ్బును యీ విధంగా చేయడం సరైనదికాదు. కేపిటేషను ఫీజు అనే పేరుతో గాకుండా డొనేషను పేరుతో వసూలు చేయడం సరైనదికాదు. ఆ కాలేజీని ప్రభుత్వము స్వాధీనపర్చుకొని ప్రభుత్వమే నడపడం సరైనటువంటి విధానం. ఆ విధంగా వైద్య విద్యను ప్రజల అందుబాటులోకి తీసుకురావడానికి ఆ విధంగా చేయాలి. వాస్తవంగా సిద్ధార్థ మెడికల్ కాలేజీకి టీచింగ్ హాస్పిటల్ లేక విజయవాడ గుంటూరు హాస్పిటల్స్‌ను వుపయోగించుకోవడం జరుగుతున్నది. అట్లా వాటిని వుపయోగించుకుంటూ యిట్లా కేపిటేషను ఫీజ్‌ను వసూలు చేయడం అన్యాయం. ఈ కాలేజీని ప్రభుత్వం టేకోవరు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వి. రెడ్డయ్య :— అధ్యక్షా, తెలుగు దేశం ప్రభుత్వంవారి మ్యానిఫెస్టో ప్రకారనడుచుకోవడములో విఫలమై విద్యార్థి లోకాన్ని అరాచకపాలు చేసి నానా హింసల పాలు చేస్తున్న యీ ప్రభుత్వాన్ని ఏమని సమర్థించాలి ? ముఖ్యంగా కేపిటేషను ఫీజును తీసివేస్తామని ఎలక్షను మేనిఫెస్టోలో పెట్టుకున్నారు. అప్పుడు ఏదో ఓట్లు సంపాదించడానికి అయి వుండవచ్చు. తరువాత యిబ్బంది వచ్చింది. యిబ్బంది వచ్చినప్పుడు పది మందితో సంప్రదించి ఏ విధంగా అధిగమించాలనేది ఆలోచించకుండా యిష్టం వచ్చినట్లు చేయడం జరిగింది. ఇప్పుడు ప్రైవేటు మేనేజ్‌మెంట్లు అన్ని ఒక్క రూపాయ కాంపెన్సేషను లేకుండా ఆ యినిస్టిట్యూషన్స్‌ను యాజిటీజ్‌గా ప్రభుత్వానికి ఫ్రీగా యిస్తామన్నాయి. అది యదార్థం. వాటిని తీసుకోకపోగా మళ్ళీ ప్రజాధనము నుండి గ్రాంటు యిన్ ఏడ్ క్రింద కొంత ధనాన్ని కేటాయించడం జరుగుతున్నది. దానితోపాటు ఆ ప్రైవేటు మేనేజిమెంట్లు అండర్ హ్యాండ్ డీలింగ్స్ పెట్టుకొని లక్షలాది రూపాయలు వసూలుచేసి దేని క్రింద జమచేసుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. బ్యాన్ ఆర్డరు వుంది. ఇది వరలో అయితే కేపిటేషను ఫీజు తీసుకుంటే బిల్డింగు. ఎక్విప్‌మెంటు ఎకౌంటులో వ్రాసి వారు వినియోగపరిచేవారు. కాని యివాళ మీ యొక్క అనాలోచిత చర్యల వల్ల వారు అండర్

